మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters
తెలుగు రాష్ట్రాల్లో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
(కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత)
Ph:9440032006

| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 30.06.2026 | సంపుటి : 01 | సంచిక : 175 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 30.06.2026 | Volume : 01 | Issue :175 | Pages : 12 | Cost : 2/- |

## గ్రామీణాభివృద్ధి పథకాల్లో
# తెలంగాణ వెనకబాటు
### కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు




## ముంబై చేరుకున్న పవన్ కళ్యాణ్

**అమరావతి,జూన్ 29 :** జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ముంబయి చేరుకున్నారు. గత కొంతకాలంగా భుజాలకి సంబంధించిన రొటేటర్ కఫ్ గాయం, రెండు భుజాలకి చెందిన కండరాలు పూర్తిగా చిట్లడంతో ఆయన ఇబ్బందిపడుతున్నారు. మిగతా2లో...





## అయోధ్య రామాలయ నిధుల దుర్వినియోగం

**అత్యవసర విచారణకు సుప్రీం తిరస్కరణ**

**అంత తొందరెందుకని పిటిషన్‌కు ధర్మాసనం ప్రశ్న**

**న్యూఢిల్లీ,జూన్ 29 :** అయోధ్య రామాలయంలో విరాళాల దుర్వినియోగం వ్యవహారం సుప్రీం కోర్టుకు చేరింది. నిష్పాక్షిక విచారణ జరిపించాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని మిగతా2లో...

# రైతు ఆశీర్వాద సభ వాయిదా

**● రైతు భరోసా పంపిణీ తరువాత రైతు ఆశీర్వాద సభ ● వరుణుడు కూడా కరుణించడం ఆనందదాయకం ● డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క**



**ఖమ్మం,జూన్ 29 :** ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ, ప్రజా కార్యక్రమాలను మెచ్చి వరణ దేవుడు కూడా కరుణించడాని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భారీ వర్షాల కారణంగా ఈ నెల 30న తలపెట్టిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సభా ప్రాంగణం అంతా బురదమయంగా మారిందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ కారణం వల్ల రైతులకి ప్రజలకి కాంగ్రెస్ కార్యకర్తలకి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు రాకూడదన్న ఉద్దేశంతోనే సభ నిర్వహణలో మార్పులు చేసినట్లు ఆయన చెప్పుకుచ్చారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో తలపెట్టిన రైతు ఆశీర్వాద సభ ప్రాంతాన్ని సోమవారం మధ్యాహ్నం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి మిగతా2లో...



## ఘనంగా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం

**ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ**

**విక్టోరియా,జూన్ 29 :** భారత్-సీషెల్స్ మధ్య ఉన్న చిరకాల స్నేహబంధానికి అద్దం పట్టేలా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుగుతోంది. మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా సీషెల్స్‌కు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ జాతీయ దినోత్సవ కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. మిగతా2లో...

## కేంద్రం సహకరిస్తేనే
# రాష్ట్రాలు అభివృద్ధి సాధ్యం

- పాత విధానంలోనే 75 శాతం కాంపోనెంటట్ కొనసాగించాలి
- 60:40 నిధుల విధానంపై తెలంగాణకు తీవ్ర అభ్యంతరాలు
- గ్రామీణాభివృద్ధిశాఖ సమావేశంలో సీతక్క స్పష్టీకరణ



**న్యూఢిల్లీ,జూన్ 29 :** కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి పథకాలకు సంబంధించి తీసుకు వస్తున్న సరికొత్త నిధుల విధానాలపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. వీబీ జీ రామ్ జీ పథకంపై అభ్యంతరాలను కేంద్రానికి మంత్రి సీతక్క తెలియజేశారు. సోమవారం ఢిల్లీలో జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సుకు సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణాభివృద్ధి పథకాల అమలును జాతీయ సదస్సులో కేంద్రానికి వివరించారు. జులై 2న వీబీ జీ రామ్ జీపై తెలంగాణ కేబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. వీబీ జీ రామ్ జీ పథకం కొనసాగించాలా లేక ఆ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం మిగతా2లో...

# కొడంగల్‌లో 33వేల డూప్లికేట్ ఓట్లు

- రేవంత్ గెలిచింది ఆ ఓట్లతోనే
- టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు



**హైదరాబాద్,జూన్ 29:** దేశంలో ఇప్పటి వరకు ఎనిమిది సార్లు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ జరిగిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానిం చారు. బోధన్ నియోజకవర్గంలో ఏడాదిలో 7 వేల ఓట్లు తీసేశారని.. ఈ విషయంపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం మిగతా2లో...



## 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

**- ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,జూన్ 29 :** తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు సంబంధించి ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను ప్రకటించారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్‌కు, భారత స్వాతంత్ర్య శతవార్షికోత్సవం జరిగే 2047 నాటికి 3 ట్రిలియన్‌కు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల ఒక జాతీయ ఆంగ్ల పత్రిక వీడియో ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తెలంగాణ ప్రస్తుతం దేశ జీడీపీలో దాదాపు మిగతా2లో...

## హరీష్ రావుకు మెంటల్
# బ్యాలెన్స్ తప్పింది

**● ప్రజలు ఐదేళ్లకు తీర్పునిచ్చారు- ఎందుకు అసెంబ్లీని రద్దు చేయాలి ● ప్రతి ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు శిక్ష వేస్తూనే ఉన్నారు ● బిజేపీది ఆశకాదు.. అత్యాశ ● రైతు భరోసా నిధులు వారంరోజుల్లో జమచేస్తాం: మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్,జూన్ 29 :** బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతున్న తీరుచూస్తుంటే ఆయనకు మెంటల్ బ్యాలెన్స్ తప్పిందనే అనుమానం కలుగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేయాలన్న హరీష్ రావు వ్యాఖ్య లపై పై విధంగా స్పందించారు. తెలంగాణ ప్రజానీకం మాకు ఐదేళ్లకు అధికార మిచ్చారు. రెండున్నరేళ్లకే ఎందుకు అసెంబ్లీని రద్దు చేస్తాం. ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. మిగతా2లో...

## జీవితం అంటే వందమీటర్ల
# పరుగుపందెం కాదు

### ఓపిక, నిలకడ శక్తితో చేపట్టిన పనులు పూర్తి చేయాలి

- వీబీఐటీలో వికసిత్ భారత్ స్టూడెంట్స్ కాంక్లేవ్‌లో నితిన్ నబీ
- వర్చువల్‌గా పలు జిల్లాల కార్యాలయాలు ప్రారంభం
- తెలంగాణలో బిజెపి అధికారానికి ఎంతో దూరం లేదని వ్యాఖ్య



**హైదరాబాద్,జూన్ 29:** జీవితం వంద మీటర్ల పరుగుపందెం కాదని.. మన ఓపికకు పరీక్ష అని భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ వీబీఐటీ క్యాంపస్‌లో వికసిత్ భారత్ స్టూడెంట్స్ కాంక్లేవ్‌లో ఆయన పాల్గొన్నారు. భాజపా యువ మోర్చా ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు. రాజకీయాల్లో ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారని ఓ విద్యార్థి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. చిన్న వయసులోనే అనుకోకుండా రాజకీయాల్లోకి మిగతా2లో...

## ఉత్తర, దక్షిణ భారత్ అనుసంధాన నగరంగా వరంగల్: కిషన్ రెడ్డి

**హైదరాబాద్,జూన్ 29** ఇప్పటివరకు రాష్ట్రాన్ని పాలించింది కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలే కదా! అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు వరంగల్ అభివృద్ధి కోసం ఏం చేశాయో చెప్పాలి అన్నారు. హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో బిజెపి బూత్ అధ్యక్షుల సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనానికి కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ ఏదైనా హామీ ఇస్తే..అమలు చేసే గ్యారెంటీ ఉందని, కాంగ్రెస్ లాగా ఆరు గ్యారెంటీలు ఇచ్చి మోసం చేసేది కాదు అని విమర్శించారు. మిగతా2లో...



# ఘనంగా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం భారత ఆర్మీ, నౌకాదళ దళాలు కవాతు నిర్వహించగా.. వారికి గౌరవ సూచకంగా ప్రధాని మోదీ లేచి నిలబడటం కార్యక్రమానికి విశేషంగా నిలిచింది. రాజధాని విక్టోరియాలో నిర్వహించిన గో÷-డలెన్ జూబ్లీ పరేడ్‌లో భారత ఆర్మీకి చెందిన అస్సాం రెజిమెంట్ సైనికులు, భారత నౌకాదళానికి చెందిన సిబ్బంది కవాతు నిర్వహించి ఆకట్టుకున్నారు. ముఖ్యంగా అస్సాం రెజిమెంట్ జవాన్లు తమ ప్రసిద్ధ రెజిమెంటల్ గీతం 'బద్లు రామ్ కా బదన్' ఆలపిస్తూ మార్చ్ చేయడం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భారత నౌకాదళానికి చెందిన అత్యాధునిక స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కష్, స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఐఎన్ఎస్ ఇక్షాక్ సర్వే నౌకలూ పాల్గొన్నాయి. దీంతో ఇరు దేశాల మధ్య రక్షణ సహకారం మరింత బలపడుతున్న సంకేతాలు స్పష్టం అయ్యాయి. ఈ సందర్భంగా భారత నౌకాదళం స్పందించింది. సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవాల్లో ఐఎన్ఎస్ తార్కష్, ఐఎన్ఎస్ ఇక్షాక్ నౌకలు, భారత నౌకాదళ బ్యాండ్, మార్చింగ్ కంటిం జెంట్ పాల్గొన్నాయని తెలిపింది. ఇది భారత్-సీషెల్స్ సముద్ర సహకారానికి ప్రతీకని పేర్కొంది. మరోవైపు, ఈ వేడుకల అనంతరం ప్రధాని మోదీ కూడా ఎక్స్‌లో స్పందించారు. ఈ సందర్భంగా సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ ఆతిథ్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'అస్సాం రెజిమెంట్, భారత నౌకాదళ దళాలు సీషెల్స్ జాతీయ దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం ఇరు దేశాల మధ్య ఉన్న చిరస్థాయి స్నేహానికి మరో నిదర్శనం' అని ప్రధాని పేర్కొన్నారు. కాగా, ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరిజన్' లభించింది. దీనిని ఆ దేశ ప్రధాని ప్యాట్రిక్ హెర్మినీ.. భారత ప్రధానికి అందజేశారు.

# రైతు ఆశీర్వాద సభ వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్షలాది మంది రైతుల సమక్షంలో ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులందరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించాలని భావించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల్లో ఇక్కడ సభ నిర్వహించడం అందరికీ ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. తొలిరోజు ప్రారంభ సభగా అనుకున్న ఈ కార్యక్రమాన్ని, ఇప్పుడు రైతు భరోసా పంపిణీ పూర్తి అయిన తర్వాత మరింత ఉత్సాహంగా 'రైతు ఆశీర్వాద సభ' పేరుతో ముగింపు వేడుకగా నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వర్షాలు తగ్గిన తరువాత వాతావరణ శాఖ నివేదికలను అనుసరించి ముఖ్య మంత్రి, కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. సభ నిర్వహణ తేదీలపై ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ... జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే వాతావరణ శాఖ నుంచి వారం రోజుల ముందస్తు అంచనాలను తీసుకుంటుందని ఆయన అన్నారు. జులై నెల 3, 4 తేదీల వరకు వర్షాలు ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసేందుకు మరో వారం రోజుల వాతావరణ సమాచారాన్ని సేకరించాలని ఆదేశించాం. వాతావరణ పరిస్థితిని బట్టి ఈ సభను వచ్చే 6, 7 లేదా 8వ తేదీల్లో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సత్తెపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయిలతో పాటు జిల్లాలోని శాసనసభ్యులంతా సమన్వయంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నా రు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న మిగతా ఎమ్మెల్యేలు, ప్రజలు, రైతాంగ సోదరులు ఈ సభకు తరలి రావడానికి భారీ ఉత్సాహాన్ని చూపిస్తున్నా రని, ప్రజలు ఊహించని రీతిలో ఈ సభ అత్యంత విజ యవంతం కాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కేంద్రం సహకరిస్తేనే రాష్ట్రాలు అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

కొత్త పథకం ప్రవేశపెట్టాలా అనే దానిపై ఆలోచన చేస్తామన్నారు. వీబీ జీ రామ్ జీ పథకం 60:40 నిధుల విధానంపై తెలంగాణకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకం పెడితే కేంద్రం నిధులు ఇవ్వదని..100శాతం ఆర్థిక భారం రాష్ట్రంపై పడుతోందని వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు పలు కీలక సమస్యలు, నిధుల విడుదల అంశాలపై వినతిపత్రం సమర్పించారు. 'వికసిత్ గ్రామాలు-2047' అనే గొప్ప ఆశయం నెరవేరాలన్నా, గ్రామీణ ప్రాంతాలు స్వయంసమృద్ధి సాధించాలన్నా రాష్ట్రాలపై కేంద్రం అదనపు ఆర్థిక భారం మోపకూడదని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన విబిజి రామ్ పథకంలో ప్రవేశపెడుతున్న కొత్త 60:40 నిధుల విధానంపై తెలంగాణ ప్రభుత్వం తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ నూతన ఆర్థిక సమీకరణ వల్ల రాష్ట్రాలపై ఊహించని రీతిలో భారీ ఆర్థిక భారం పడుతుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ నిబంధనలపై జూలై 2న జరగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ఒక తుది నిర్ణయం తీసుకోనుందని వెల్లడించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గతంలో ఉన్నట్లుగానే 100 శాతం వేతనాల విధానాన్ని యథాతథంగా కొనసాగించాలని కేంద్రానికి డిమాండ్ చేశారు. అలాగే మెటీరియల్ కాంపోనెంట్‌కు సంబంధించి కూడా గతంలో ఉన్న 75 శాతం కేంద్ర వాటాను అలాగే ఉంచాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కేంద్ర నిధులు కోల్పోకుండానే, రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిస్థాయిలో కాపాడేలా తమ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని స్పష్టం చేశారు.ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన కింద రాష్ట్రంలో చేపట్టే గ్రామీణ రోడ్ల నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు ప్రధాన అడ్డంకిగా మారాయని మంత్రి సీతక్క కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్లమల అటవీ ప్రాంతాల్లో అనేక రోడ్డు పనులు పూర్తిగా నిలిచి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రోడ్లే కాకుండా, అటవీ అనుమతులు సకాలంలో రాకపోవడం వల్ల ఏజెన్సీ ప్రాంతాల్లోని పేదలకు ఇళ్లు, బోర్‌వెల్లు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు కూడా అర్ధాంతరంగా ఆగిపోయాయని వివరించారు. ఈ క్లియరెన్స్ పక్రియను వేగవంతం చేయడంతో పాటు, రాష్ట్రానికి రావాల్సిన పీఎం ఆవాస్ యోజన గృహాల కేటాయింపులను కేంద్రం వెంటనే విడుదల చేయాలని కోరారు. కేంద్రం నుండి నిధుల విడుదలలో జరుగుతున్న జాప్యం వల్ల పనులు మందగిస్తున్నాయని, రాష్ట్రంలో అధికారుల తరచూ బదిలీల వల్ల కూడా కేంద్రానికి నివేదికలు సమర్పించడంలో కొంత ఆలస్యం జరిగిందని ఆమె అంగీకరించారు. ఇన్ని సవాళ్లు ఉన్నప్పటికీ గ్రామీణాభివృద్ధిలో తెలంగాణ అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తోందని మంత్రి సీతక్క గర్వంగా ప్రకటించారు. జల్ సంచార్ విభాగంలో తెలంగాణ రాష్ట్రానికి ఏకంగా 13 జాతీయ అవార్డులు రావడం తమ ప్రభుత్వ సమర్థవంతమైన పనితీరుకు నిదర్శనమన్నారు. అలాగే, దేశవ్యాప్తంగా 100 రోజుల ఉపాధి కల్పనను అమలు చేయడంలో తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలిచిందని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్రాలపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తేనే గ్రామాల అభివృద్ధి మరింత వేగంగా సాధ్యమవుతుందని కేంద్రమంత్రికి వివరించారు. 100 రోజుల ఉపాధి కల్పనలో తెలంగాణ.. దేశంలో రెండో స్థానంలో ఉందని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వద్దనడంతో పీఎం ఆవాస్ గృహాల కేటాయింపులు లేవని.. ఇప్పుడు వెంటనే ఇవ్వాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరుతోందన్నారు. తెలంగాణ నుంచి పన్నుల వాటా తీసుకుంటున్నప్పుడు కేంద్ర పథకాలు రాష్ట్రంలో అమలు చేయాలని తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు అటవీ క్లియరెన్స్‌పై వినతిపత్రం అందజేసినట్లు మంత్రి తెలిపారు.

# అయోధ్య రామాలయ నిధుల దుర్వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేయాలని పిటిషనర్ కోరారు. కోర్టు పర్యవేక్షణలో, నిర్ణీత కాలవ్యవధిలో దర్యాప్తు జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని అభ్యర్థించారు. అయితే ఈ పిటిషన్ అత్యవసర విచారణకు సుప్రీం నిరాకరించింది. అయోధ్య రామమందిర విరాళాల నిధుల దుర్వినియోగం జరిగిందంటూ దాఖలైన పిటిషన్‌పై తక్షణ విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ వ్యవహారంపై సీబీఐతో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ కేసులో వెంటనే విచారణ చేపట్టాల్సిన అత్యవసర పరిస్థితులు లేవని జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ షీల్ నాగు ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే, పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తూ, రామమందిర విరాళాల నిధుల వినియోగంలో అవకతవకలు జరిగాయని, ఈ వ్యవహారంపై సీబీఐతో స్వతంత్ర విచారణ జరిపించాలని కోర్టును కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోందని, అందుకే స్వతంత్ర దర్యాప్తు అవసరమని ఆయన వాదించారు. ఇక, కేసు ఆలస్యమైతే ఎలక్ట్రానిక్ ఆధారాలు చెరిపివేసే అవకాశం ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కోర్టు, మెన్షన్ స్లిప్ సర్క్యులేట్ చేయాలని సూచించింది. అయితే ఈ కేసులో వెంటనే విచారణ చేపట్టాల్సిన అత్యవసర పరిస్థితులు లేవని జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ షీల్ నాగు ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తిరిగి ప్రారంభమైన వెంటనే ఈ కేసును లిస్ట్ చేసి విచారణ చేపడతామని జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. ప్రస్తుతం ఈ అంశంపై అత్యవసర విచారణ అవసరం లేదని స్పష్టం చేసింది. ఈలోపే మిన్ను విరిగి మీద పడదు.. అంత తొందరెందుక'ని పిటిషనర్‌ను ప్రశ్నించింది. మరోవైపు, ఈ కేసులో నిందితుల పక్షాన ఎవరూ వాదించొద్దని ÷జాబాద్ బార్ అసోసియేషన్ నిర్ణయించింది. 'ఈ కేసులో నిందితుల తరఫున ఎవరూ వాదించరు. ఒకవేళ ఎవరైనా అలా చేస్తే.. క్రమశిక్షణా చర్యలు ఎదుర్కోవలసి వస్తుంది. వారికి రూ.5లక్షలు జరిమానా విధిస్తాం' అని అసోసియేషన్ అధ్యక్షుడు కలికా ప్రసాద్ మిశ్రా మీడియాకు వెల్లడించారు. 2005లో కూడా అక్కడి న్యాయవాదులు ఇలాంటి నిర్ణయమే తీసుకున్నారు. ఆ ఏడాది రామ మందిరంపై దాడికి పాల్పడిన నిందితులను ఫైజజాబాద్ కోర్టు ముందు హాజరుపర్చగా.. వారి పక్షాన వాదించేందుకు ఎవరూ ముందుకురాలేదు.

# జీవితం అంటే వందమీటర్ల పరుగుపందెం కాదు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చాను. రాజకీయాల్లోకి వచ్చాక నా భవిష్యత్తుపై గందరగోళంలో పడ్డాను. ఏ పని చేసినా నాదైన ముద్ర ఉండాలని గట్టిగా అనుకున్నాను. అప్పగించిన పనిని నిబద్ధతతో పూర్తి చేయడమే నా బలం. వేగంగా లక్ష్యాలు చేరాలనే ఆరాటంలో నేటి యువత ఉంది. ఏ పనినైనా ఓపిక, నిలకడ, శక్తితో చేసినప్పుడే ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదిలావుంటే రంగారెడ్డి జిల్లా రూరల్ భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని నితిన్ నబీన్ ఘనంగా ప్రారంభించారు. ఇదే సందర్భంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు వర్చువల్ విధానం ద్వారా మరో 9 జిల్లాల పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నితిన్ నబీన్ మాట్లాడుతూ.. నాటి నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కల్పించిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్‌కు, అలాగే ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. పార్లమెంట్‌లో నాడే తెలంగాణ వాణిని బలంగా వినిపించిన దివంగత నేత సుష్మా స్వరాజ్ సేవలను కూడా ఆయన ఈ సందర్భంగా స్మరించుకున్నారు. గతంలో దేశవ్యాప్తంగా బీజేపీ కేవలం రెండు లోక్‌సభ స్థానాలు గెలిచినప్పుడు.. అందులో ఒకటి తెలంగాణ నుంచేనని నితిన్ నబీన్ గుర్తుచేశారు. ఈ స్థాయికి చేరడానికి ఎంతో మంది పార్టీ కార్యకర్తలు తమ ప్రాణాలను త్యాగం చేశారని కొనియాడారు. తెలంగాణకు లీడర్లు ఎంతో దూరం లేరని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ప్రతి మూలలోనూ కమలం వికసించి, భగవాధ్వజం ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై బీజేపీ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తారని, ప్రజావ్యతిరేక పద్ధతులను అవలంబిస్తున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుతారని హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నో ఆటంకాలు ఎదురైనా తీవ్రంగా సంఘర్షణ చేసి ఎలాగైతే విజయం సాధించామో, తెలంగాణలోనూ అదే పునరావృతం అవుతుందన్నారు. బెంగాల్‌లో పార్టీని గెలిపించిన సునీల్ బన్సల్ ఇక్కడే ఉన్నారని, తెలంగాణలో కూడా అంతకన్నా ఎక్కువ కష్టపడి పార్టీని గెలిపించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్షిస్తున్న 'వికసిత భారత్' లక్ష్యం సంపూర్ణంగా నెరవేరాలి అంటే తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నితిన్ నబీన్ స్పష్టం చేశారు.

# గ్రామీణాభివృద్ధి పథకాల్లో తెలంగాణ వెనకబాటు

**న్యూఢిల్లీ,జూన్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రామీణ పథకాల అమలులో తెలంగాణ వెనుకబడి ఉందని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయా పథకాల అమలును పరిశీలించినప్పుడు ఇది కనిపించిందన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంపై ఆయన వ్యాఖ్యలు చేశారు. సోమవారం న్యూఢిల్లీలో గ్రామీణాభివృద్ధి పథకాల అమలుపై మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 27 రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రులు హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం గురించి ఆయన మాట్లాడుతూ.. పీఎంజీఎస్‌వై రహదారుల పనులు వేగవంతం కావాలని చెప్పారు. పెండింగ్ రహదారి పనులు పూర్తి చేయాలని సూచించారు. పీఎం ఆవాస్ సర్వే త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రితోపాటు ఉన్నతాధికారులను ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి శాఖలో ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని వారికి ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ స్పష్టం చేశారు. అలాగే గ్రామాల అభివృద్ధే వికసిత్ భారత్‌కు పునాది కావాలని ఆకాంక్షించారు. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన సూచించారు. జులై 1వ తేదీ నుంచి వికసిత్ భారత్ గ్రామీణ యోజన అమలు చేస్తున్నట్లు చెప్పారు. నిధుల వాటా సమయానికి విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ కోరారు.గ్రామీణాభివృద్ధి పథకాల అమలులో ముందంజలో ఉందంటూ ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ ప్రశంసలు కురిపించారు. వీబీజీఆర్ఎంఏజీఐకి నోటిఫికేషన్ పూర్తి చేసిన రాష్ట్రాల జాబితాలో ఏపీ ఉందన్నారు. జులై 2వ తేదీన తిరుపతిలో వీబీజీఆర్ఎంఏజీఐ ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ జాతీయ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఆతిథ్య రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశామన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నాణ్యతలో దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రాల్లో ఏపీకి స్థానం దక్కిందని మంత్రి శివరాజ్‌సింగ్ పేర్కొన్నారు.

# కొడంగల్‌లో 33వేల డూప్లికేట్ ఓట్లు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడారు. సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌కు రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని.. వీటిని తొలగించేందుకు ఏడేళ్లు పట్టిందని ప్రస్తావించారు. సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గంలో కేవలం 800 ఓట్లు మాత్రమే తొలగించారని కవిత అన్నారు. కొండగల్‌లో తాము వెరిఫై చేస్తే 33వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో డూప్లికేట్ ఓట్లు చాలా ఉన్నాయని తెలిపారు. మొన్నటి ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి 32వేల మెజారిటీతో గెలిచారని అన్నారు. ఈ డూప్లికేట్ ఓట్లతోనే రేవంత్‌రెడ్డి గెలిచారని తమకు అనుమానం ఉందని చెప్పారు. కర్ణాటక నుంచి నోటు ట్రాన్స్‌ఫర్‌తో పాటు ఓటు ట్రాన్స్‌ఫర్ అయిందా అనే అనుమానం తమకు కలుగుతోందని కవిత పేర్కొన్నారు. ఈ విషయంపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. 'సర్' దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్రాల మధ్య ఉన్న డేటాను వెంటనే పరిశీలించాలని సూచించారు. హైదరాబాద్‌లో ఉన్న ఓటర్లకు ఏపీలో కూడా ఓటు ఉందని... ఎక్కడైనా ఒక చోటు మాత్రమే ఓటు ఉండేలా చూడాలని సూచించారు. ఇంటర్ స్టేట్ డూప్లికేట్ ఓట్లను తొలగించాలన్నారు. ఎన్నికల సంఘానికి ఈ విషయాలపై ఫిర్యాదు చేస్తామని కవిత పేర్కొన్నారు.

# హరీష్ రావుకు మెంటల్ బ్యాలెన్స్ తప్పింది

(మొదటి పేజీ తరువాయి)

గడచిన రెండున్నర సంవత్సరాలలో జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ ప్రజల తీర్పు ఏవిధంగా ఉందో హరీష్‌రావుకు తెలుసు. ఇప్పుడు కొత్తగా వచ్చే తీర్పు ఏముంది? రెండుకాళ్లు లేనివాడు చూసుకుందాం రా.. అని సవాలు విసిరినట్లే బిఆర్ఎస్ నాయకుల సవాళ్లు ఉంటున్నాయన్నారు. ఈ ప్రభుత్వం చేసే మంచిపనులను జీర్ణించుకోలేక భవిష్యత్తులో అధికారం దక్కదనే ఆవేశం, ఆక్రోశంతో కేటీఆర్ ఉక్రోషాన్ని వెళ్లగక్కుతున్నారు. నా నియోజకవర్గం పాలేరులో కేటీఆర్ విమర్శలు ఇదే కోవలోకి వస్తాయి. బిఆర్ఎస్ నాయకులు చేసే చిల్లర విమర్శలకు ప్రతిసారీ స్పందించను. ఎప్పుడో ఒకసారి కచ్చితంగా కర్ర కాల్చి వాత పెడతా. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తేనే బాంబులు పేలినట్టుకాదు. ప్రజలు ఛీ కొట్టినా బాంబులు పడ్డట్టే. ఏ వ్యక్తిమీదా వ్యక్తిగత కక్షపూరితమైన చర్యలు తీసుకోవాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. తప్పుచేసిన వాళ్ళను జైలులో వేస్తేనే శిక్షించినట్లు కాదు. ప్రతి ఎన్నికల్లో వాళ్లను ఓడించి ప్రజలు శిక్షిస్తూనే ఉన్నారు. తమిళనాడు లాంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో తీసుకురాం. అధికారంలోకి వస్తామని బిజేపీ పగటికలలు కంటోంది. ఆశ ఉండడంలో తప్పులేదు కానీ ఆ పార్టీ అత్యాశకు పోతోంది. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటివరకు 18 నియోజకవర్గాలలో 23 స్థలాలను గుర్తించడం జరిగిందన్నారు. కొత్త రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదు. భూముల ధరల సవరణలు ఎక్కడైనా పొరపాటుగా ఎక్కువ ధర నిర్ణయిస్తే సరిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. తాండూరులో ఇదే విధంగా జరిగితే సరిదిద్దడం జరిగింది. అని మంత్రి పొంగులేటి అన్నారు.

# 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

5శాతం వాటాను అందిస్తోందని, 2047 నాటికి ఈ వాటాను 10?కి రెట్టింపు చేయాలని భావిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ లక్ష్య సాధనకు పాలన, పరిశ్రమలు, అట్టడుగు స్థాయి ఆర్థిక కార్యకలాపాలలో నూతన సాంకేతికతలను ప్రవేశపెట్టడం కీలకమని ఆయన పేర్కొన్నారు ? ఇందులో రాష్ట్రంలోని 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలు కూడా భాగమని, వీరికి ఈ ఏడాదే రూ. 21,000 కోట్ల రుణాలు అందించామని, ఎన్‌పీఏలు దాదాపు సున్నా స్థాయిలో ఉన్నాయని తెలిపారు. పెట్టుబడిదారుల విశ్వాసానికి రెండు ప్రధాన అంశాలు కారణమని శ్రీధర్ బాబు అన్నారు. రాజకీయ పార్టీలు మారినా కొనసాగుతున్న విధాన స్థిరత్వం, సులభతర వాణిజ్య నిర్వాహణ పెట్టుబడిదారులకు భరోసానిస్తున్నాయని చెప్పారు.

సింగిల్ విండో వ్యవస్థ ద్వారా అనుమతులు 21 రోజుల్లోనే మంజూరవుతున్నాయని, ఇప్పుడు సాంకేతికత సహాయంతో మరింత పారదర్శకత, పెండింగ్ అనుమతుల రియల్-టైమ్ ట్రాకింగ్ అందుబాటులోకి వచ్చిందని వివరించారు. 1950-70వ దశకాలలో స్థాపించిన సంస్థల ఆధారంగా అభివృద్ధి చెందిన తెలంగాణ రక్షణ, ఏరోస్పేస్ రంగం ఇప్పుడు ఐటీ, ఫార్మా ఎగుమతులను మించిపోయిందని మంత్రి ప్రత్యేకంగా పేర్కొన్నారు.

# ఉత్తర, దక్షిణ భారత్ అనుసంధాన నగరంగా వరంగల్: కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

వరంగల్, కాజీపేట రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేసింది.. మోడీ సర్కార్ అని కాజీపేటకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీని ఇచ్చింది బిజెపి సర్కార్ అని తెలియజేశారు. కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీని వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభిస్తామని, ఉత్తర, దక్షిణ భారత్ అనుసంధాన నగరంగా వరంగల్ ఉంటుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.త్వరలోనే వరంగల్ విమానాశ్రయం పనులు ప్రారంభం అవుతాయని, రూ.19 కోట్లతో హైదరాబాద్ నుంచి వరంగల్ వరకు సిమెంట్ జాతీయ రహదారి వేశామని అన్నారు. వరంగల్ కు 50 ఎలక్ట్రిక్ బస్సులను కేంద్రం మంజూరు చేసిందని, వరంగల్ కు పిఎం మెగా టెక్స్ టైల్స్ పార్క్ మంజూరు చేసి ఇటీవలే ప్రారంభించారని చెప్పారు. సమ్మక్క-సారలమ్మ పేరుతో గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు చేసుకున్నామని, రూ. వెయ్యి కోట్లతో నిర్మించే గిరిజన వర్సిటీకి ప్రధాని త్వరలోనే శంకుస్థాపన చేస్తారని అన్నారు.

# ముంబై చేరుకున్న పవన్ కళ్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

దీంతో వైద్య పరీక్షల నిమిత్తం ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రికి పవన్ వెళ్లనున్నారు. పవన్‌కల్యాణ్ వెంట ఆయన సతీమణి అన్నా కొణిదెల ఉన్నారు.

మన సమగ్ర
ప్రజావాణి
తెలుగు డైలీ
మంగళవారం , జూన్ 30, 2026



# గుంజపడుగు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి.

- బిజెపి మంథని మండల అధ్యక్షులు. వీరబోయిన రాజేందర్.



**మన ప్రజావాణి.మంథని ప్రతినిధి.** మంథని మండలం గుంజపడుగు గ్రామపంచాయతీ లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ DMFT నిధుల ద్వారా కేటాయించిన పనులను ఇప్పటివరకు ప్రారంభించకపోవడం బాధాకరమని బిజెపి మంథని మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ అన్నారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు అభివృద్ధికి 77 లక్షలు ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి 29 లక్షలు కేటాయించి దాదాపు 8 నెలలు గడిచిన ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభించలేదు ఈ విషయమై సంబంధిత జిల్లా అధికారులను డి ఈ ని కలిసి పాఠశాలల అభివృద్ధి పనుల కాంపౌండ్ వాల్ నిర్మాణం గ్రౌండ్ మరమ్మతులు పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు కాంట్రాక్టరు కు పనులు అప్ప గించామని చెప్పి నెలలు గడిచిన ఎలాంటిగా పనులు చేయకపోవడం బాధాకరమని అన్నారు ప్రభుత్వం కేటాయించిన డిఎంఎఫ్టీ నిధులు సక్రమంగా వినియోగిస్తున్నారా లేక ఇతర అవసరాలకు మళ్లించారా అధికారుల నిర్లక్ష్యమా ప్రజలకు సమాధానం చెప్పాలని రాజేందర్ డిమాండ్ చేశారు

# పాల్వంచ సోషల్ వెల్ఫేర్ కళాశాల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం,...

- కళాశాల ప్రిన్సిపల్...ఏం.అన్వేష్





**పాల్వంచ మండలం,మన ప్రజావాణి,జూన్ 29,..**
పాల్వంచ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గౌరవ ఎమ్మెల్యే కూనమనేని.సాంబశివరావు గారికి వినతిపట్టిన సమర్పించిన కళాశాల ప్రిన్సిపాల్ అన్వేష్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రధానంగా ప్రాహరి గోడ నిర్మాణం లేకపోవడం వలన విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.వాష్రూమ్లకు తలుపులు లేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలోని అతిపెద్ద కళాశాల అయినందున సహృదయంతో సమస్యలు పరిష్కరించాలని వేడుకున్నారు. సమస్యలన్నీ విని స్పందించిన ఎమ్మెల్యే సాంబశివరావు గారు. త్వరలోనే సమస్యలన్నిటికీ పరిష్కార మార్గం చూపుతానన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ని పిలిపించి ఎస్టిమేషన్ వేసి పంపించాలన్నారు. అంతేకాకుండా పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ ని పిలిచి ప్రిన్సిపల్ గారిద్వారా సమస్యలు ఎప్పటికప్పుడు నాకు తెలియపరచాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ అన్వేష్, కళాశాల ఉపాధ్యాయులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# ముత్తన్నపేటలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పరిశీలించిన

- బెజ్జంకి తహశీల్దార్ కళ్యాణపు శ్రీకాంత్



**బెజ్జంకి,జూన్ 29 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని ముత్తన్నపేట పోలింగ్ స్టేషన్ నెం. 238లో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమాన్ని బెజ్జంకి తహశీల్దార్ శ్రీకాంత్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల ఎన్యూమరేటర్లు సేకరిస్తున్న దరఖాస్తు ఫారాలను పరిశీలించి, నమోదు ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సంబందిత అధికారులను ఆదేశించారు.

# వీధి కుక్కల సమస్యను వెంటనే పరిష్కరించాలి: నగేష్

- అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్‌కు వినతి



**మంథని నియోజక వర్గం, జూన్ 29, ప్రజావాణి:** పెద్దపల్లి జిల్లా సింగిరెడ్డిపల్లి గ్రామంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా మారిందని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామానికి చెందిన రేణిగుంట్ల నగేష్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గత ఆరు నెలలుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఈ నెల 10న ఎంపీవో దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆయన ఆరోపించారు. వీధి కుక్కలు గ్రామ ప్రజలపై దాడులకు పాల్పడుతూ భయాందోళనలు సృష్టిస్తున్నాయని, పాడి పశువులపై కూడా దాడులు చేస్తున్నాయని పేర్కొన్నారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకుని, కుక్కల బెడదను నివారించి గ్రామ ప్రజలకు రక్షణ కల్పించాలని జిల్లా అధికారులను నగేష్ కోరారు.

# నాచారంలో V2 బట్టల షోరూమ్‌ను ప్రారంభించిన

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 29 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గం లోని నాచారం ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన V2 బట్టల షోరూమ్ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా షోరూమ్ యాజమాన్యం ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించింది.అనంతరం ఎమ్మెల్యే షోరూమ్‌ను సందర్శించి అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలను ప్రజలకు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.వ్యాపార రంగం అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఇలాంటి సంస్థలు మరిన్ని ప్రాంతాల్లో విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు ఎంతో అమూల్యమైనది

- ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 29 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి (ప్రజావాణి )** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంను చిలుక నగర్ డివిజన్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓ లు), బూత్ లెవల్ ఏజెంట్లు తో సమావేశమై కార్యక్రమం పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు.నిజమైన అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఓటర్లందరికీ అవసరమైన ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను అందజేసి, వాటిని సక్రమంగా నింపి సమయానికి సమర్పించేలా అవగాహన కల్పించాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా అధికారులు, పార్టీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ ,బి ఎల్ ఓ లు బి ఆర్ ఏ లు అధికారులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి చొరవతో సిసి రోడ్లకు నిధులు విడుదల

**మన సమగ్ర ప్రజావాణి జూన్ 29సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారి సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. ఏండ్ల తరబడి మట్టి రోడ్డుతో నరకయాతన అనుభవిస్తున్న స్థానికులు, పార్టీ కార్యకర్తల కష్టాలను గుర్తించి, ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆయన కృషితో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ. 50 లక్షల సీసీ రోడ్డు నిధులు మంజూరయ్యాయి.

ఈ రోజు కంది విజ్ఞాన కాలనీలో ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పనులను నిర్ణీత గడువులోపు, ఎక్కడా నాణ్యత లోపించకుండా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను, అధికారులను కోరారు.ఈ సుదీర్ఘకాలపు సమస్యను పరిష్కరించి, పెద్ద ఉపశమనం కలిగించినందుకు గానూ ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి కి కాలనీ వాసులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కంది గ్రామ సర్పంచ్ శ్రీరామ్, ఉప సర్పంచ్ ఆజాద్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ దేశ్ పాండే జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు వార్డ్ మెంబర్ భాస్కర్ గౌడ్ మరియు స్థానిక





ప్రజలు,పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు. అందించాలని. రాష్ట్ర ప్రభుత్వా కొమరం భీం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం కోరారు

**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు జూన్ 29 (ప్రజావాణి)** సుండిపెంట. లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు భారీగా మెడిసిన్ కొరకు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలిలికొమరం భీమ్ ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారుశ్రీశైలం నియోజకవర్గం లో స్థానిక కార్యాలయంలో ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను. సరైన వైద్యం అందక. పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకు ఉదాహరణ శ్రీశైలం నియోజవర్గ. నియోజవర్గంలో సుండి పెంట. లో రికార్డు పరంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కానీ హాస్పిటల్ బోర్డు మాత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా. ఉన్నది డాక్టర్లు ఉన్నప్పటికీ. అధిక శాతం సుండిపెంట గ్రామస్తులు శ్రీశైలం లింగాల గట్టు పక్కనున్న చెంచు గూడెలా వారు. ఇక్కడున్న ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స కోసం వెళ



_ంటారు ప్రధానంగా గ్యాస్టిక్. మలేరియా. టైఫాయిడ్. బిపి.షుగరు హార్ట్ ఎటాక్ పేషెంట్లు కీళ్లనొప్పులు అనేక జబ్బులు. ప్రధానంగా అక్కడ ఉన్న వాటర్ సరిగా. శుద్ధి చేయకపోవడం కొంతమంది కృష్ణానది వాటర్ డైరెక్టర్ తాగడం వలన ఈ జబ్బులు వస్తున్నాయని నిపుణులైన డాక్టర్లు సూచిస్తున్నారు ఈ రోగాలకు సంబంధించి ప్రభుత్వ హాస్పిటల్ నందు భారీగా మెడిసిన్ కొరకు ఉన్నది. ప్రధానంగా గ్యాస్టిక్ బీపీ షుగర్ ఆర్థిక సంబంధించి డాక్టర్లు లేకపోవడం గుండెపోటులతో మరణించారు. ఈసీజీ మిషన్లు ఉన్నపటికి. సరైన రిపోర్టు రాకపోవడంతో. డాక్టర్ ఏం చెప్పాలో అర్థం కాని పరిస్థితి. జిల్లా వైద్య అధికారులు సుండి పెంట ప్రభుత్వ హాస్పిటల్ నందు మెడిసిన్ కొరత లేకుండా చూడాలని. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు. శీను. వెంకటేశం కామేశ్వరి వీరయ్య. గోపాల్ నాయక్. తదితరులు పాల్గొన్నారు

# నాసిరకంగా డస్ట్ తో డ్రైనేజీ నిర్మాణ పనులు

- ఇసుకతో లాభాలు లేవు డస్ట్ బెస్ట్ అంటున్న కాంట్రాక్టర్
- నాణ్యత లేని మురికి కాలువల నిర్మాణం
- గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను సైతం వాడుకుంటున్న కాంట్రాక్టర్
- చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు

**టేక్మాల్ జూన్ 29: మన ప్రజావాణి :** మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో మురికి కాలువల నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు తమ ఇష్టారాజ్యంగా డ్రైనేజీ పనులకు డస్ట్ (స్టోన్ డస్ట్ క్వారీ పౌడర్) తో డ్రైనేజీ పనులు చేయడం వల్ల నిర్మాణం నాసిరకంగా మారుతుంది ఇసుకకు బదులుగా డస్ట్ వాడటం సిమెంట్ తక్కువ కలపడం వల్ల డ్రైనేజీ గోడలు బలహీనపడి



త్వరలో దెబ్బతినే అవకాశం ఉంది ఇసుకతో వచ్చే పట్టు గట్టిదనం డస్ట్ వల్ల రావు దీనితో గోడలు పగుళ్లు వచ్చి కూలిపోయే ప్రమాదం ఉంది నాసిరకం పనుల వల్ల డ్రైనేజీ లోపలి భాగం సమానంగా ఉండదు దీనివల్ల వ్యర్థాలు హత్తుకపోయి నీరు నిలిచిపోయే అవకాశం ఉంది వర్షపు నీటి ప్రవాహాన్ని వరదలను



తట్టుకోలేక డ్రైనేజీలు ధ్వంసం అవుతాయని గ్రామస్తుల ఆందోళన ఇంకా కమిషన్లు మిగలడానికి గ్రామ పంచాయతీకి సంబంధించిన వాటర్ ట్యాంకర్ ను వాడుతున్నారు ఇదేమిటని కాంట్రాక్టర్ను అడగగా గ్రామపంచాయతీ కి రోజుకు 500 రూపాయలు కిరాయి ఇస్తున్నామని అన్నారు. ఇంత జరుగుతున్న అధికారులు చూపు అటువైపు లేదు ఇప్పటికైనా ఇలాంటి నాసిరకం నిర్మాణ పనులను అధికారులు పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# శ్రీ భక్తాంజనేయ స్వామి పునః ప్రతిష్ఠ మహోత్సవంలో వంగ రాజేశ్వర్ రెడ్డి

- ప్రజల సుఖశాంతులు, సుభిక్షం కోసం ప్రత్యేక పూజలు





**ప్రజావాణి,నంగునూరు, జూన్ 29:**నంగునూరు మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన పునః ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో ఆనందం నెలకొనాలని ఆయన ప్రార్థించారు. గ్రామ పురోహితుడు ఆదిరాల సాయినాథ శర్మ, ప్రముఖ వేద పండితుడు జనమంచి సీతారామ శర్మ, పూజారి రామాచారి తదితరులు రాజేశ్వర్ రెడ్డికి వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాలు భారతీయ సంస్కృతి, సనాతన ధర్మానికి ప్రతీకలని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయన్నారు. దీనివల్ల సేవాభావం, భక్తి, నైతిక విలువలను బలోపేతం అవుతాయని అన్నారు. ఈ మహోత్సవంలో సిద్దన్నపేట గ్రామ సర్పంచ్ సంగు పురేందర్, గట్ల మల్యాల మాజీ ఉప సర్పంచ్ ప్రకాశ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఓజల్, గోవిందారం రవి, ముత్యాల కరుణాకర్, గ్రామ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, యువకులు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంథనిలో మంటలు రేపుతున్న రెవెన్యూ అధికారుల పనితీరు

- కాసుల కాశపడి కాగితాలపై చంపి విరాసత్ చేసిన వైనం
- మంథని భూ కుంభకోణంలో... ఎవరి పాత్ర ఎంత?
- రెవెన్యూ డీటీ ని సైతం విచారించాలనే డిమాండ్లు
- జిపిఓ, ఆర్ఐ బలి పశువులు

**మంథని నియోజకవర్గం, జూన్ 29, ప్రజావాణి:** మంథని రెవెన్యూ కార్యాలయంలో కొత్త కొత్త వింతలు వెలుగులోకి వస్తున్నాయి. తరాలు మారిన తాసిల్దార్ కార్యాలయాల్లో అధికారుల పనితీరు మారడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకరి భూమిని ఒకరికి కొనుగోలు ద్వారా గాని విరాసత్ ద్వారా గాని బదలాయించే సమయంలో రెవెన్యూ శాఖలో అనేక నిబంధనలు, పరిశీలనలు విచారణలు ఉన్నాయి. గతంలో వీఆర్వో నుంచి ప్రారంభమయ్యే భూమి హక్కుల బదులాయింపు ప్రక్రియ ఆర్డీఓ వరకు వెళ్లి టైటిల్ డిడ్ అప్పగింతతో ఆ ప్రక్రియ ముగిసేది. గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేయడంతో ఆ భారం అంతా రెవెన్యూ ఇన్స్పెక్టర్ ల పై పడింది. రెవెన్యూ ఇన్స్పెక్టర్ లకు పని భారం, పైసలు సంపాదించాలనే ఆపేక్ష, స్థానిక నాయకుల ఒత్తిళు వీరిపై ప్రభావం చూపి వక్రమార్గాల్లో భూమి బధలాయింపులు చేయడానికి ప్రేరేపిస్తున్నాయని ఖానాపూర్ భూభాగతం ఒక సాక్ష్యంగా నిలుస్తున్నది.

భూభారతి పారదర్శకమేనా?

ఒక వైపు ప్రభుత్వం "భూభారతి" రైతులకు వరమని గొప్పలు చెబుతుంటే, మరోవైపు మంథనిలో రెవెన్యూ అధికారులు"కరెన్సీ" కి కక్కుర్తి పడి పేదల భూములను అక్రమ పట్టాలు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మంథని మండలం, మంథని రెవెన్యూ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారుల అండదండలతోనే జరిగిందని అనుమానాల నేపథ్యంలో... మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో విరాసత్ అక్రమ పట్టా భూవివాదం రోజు రోజుకు ముదిరి పాకాన పడుతున్నది. వివరాల్లోకి వెళితే మంథని శివారు పరిధి బన్న చెరువు కింద సర్వే నంబర్ 183/ఎ/1 , 183/ఏ/2 కు సంబంధించిన వ్యవసాయ భూమి పట్టా వ్యవహారం రెవెన్యూ శాఖలో తీవ్ర కలకలం లేవనెత్తింది. రెవెన్యూ అధికారుల సహకారంతో బ్రతికున్న వ్యక్తిని రికార్డుల్లో చంపేసి తప్పుడు సర్టిఫికెట్లతో మరొక వ్యక్తికి భూమిని పట్టా చేయడం చర్చనీయాంశంగా మారింది. పేద కుటుంబాలకు చెందిన రైతులు ఎన్నో ఏండ్లుగా పట్టాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు పట్టాలు చేయడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయలేదని చెప్పే మంథని రెవెన్యూ సిబ్బంది బ్రతికి ఉన్న వ్యక్తిని చంపినట్లుగా ధ్రువీకరించి వేరే వ్యక్తులకు ఎలా పట్టా చేశారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రతిదీ ఒకటికి పది సార్లు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకునే అధికారులు ఖానాపూర్




భూమి విషయంలో మాత్రం ఏమీ పట్టనట్లు గుడ్డిగా వ్యవహరించారని జరిగిన సంఘటన రుజువు చేస్తున్నది. కుటుంబ సభ్యుల ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ ఇతర మరణ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వమంటేనే నేనే స్వయంగా ఎంక్వైరీ చేస్తానని నీతి వాక్యాలు మాట్లాడే అధికారులు పూర్వపరాలు విచారించకుండా ఏకంగా అక్రమ పట్టా జరుగుతుంటే ఎలా చూస్తూ ఉన్నారనే అనుమానాలు తెరపైకి వస్తున్నాయి. ఒక పక్క మంథని నియోజకవర్గం వ్యాప్తంగా ఖానాపూర్ భూవివాదం పై పత్రికలు కోడై కూస్తుంటే తనకేమీ తెలియనట్లుగా తాసిల్దార్ తన కార్యాలయంలో అందుబాటులో ఉండకుండా ఆర్డీవో కార్యాలయంలో దాక్కున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మంథని ఎమ్మార్వో ఇంకా ఎన్ని అక్రమ పట్టాలు చేశారో బహిరంగ ప్రకటన చేయాలనే డిమాండ్ లు సర్వత్ర వినిపిస్తున్నాయి. జిల్లా అధికారులు గుట్టుచప్పుడు కాకుండా ఇద్దరు కిందిస్థాయి రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేసి చేతులు దులుపు కోకుండా పూర్తిస్థాయిలో శాఖపురమైన విచారణ జరపాలని ప్రజా సంఘాల డిమాండ్ చేస్తున్నాయి. ఖానాపూర్ భూవివాదంలో సమగ్ర విచారణ జరిపి పేదల భూములపై కన్నేసి బతికున్నో ళ్లనే చంపేస్తున్నా మంథని రెవెన్యూ ఉన్నత స్థాయి అధికారుల తీరు పైన గత రెండేళ్లలో జరిగిన భూ మ్యూటేషన్ల,పట్టా మార్పుల పైన సమగ్ర ఆడిట్ చేయాలనే వాదనలు వినిపిస్తున్నాయి. ఖానాపూర్ భూవివాదంపై జిల్లా యంత్రాంగం పూర్తి విచారణ జరిపి ఖానాపూర్

భూ కుంభకోణంలో పాత్ర వహించిన ఆర్డిఓ,ఎమ్మార్వోను వెంటనే సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ఈ భూ వివాదం పై రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ, తెలంగాణ ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

ఈ ప్రశ్నలకు బదులేది?

పెద్దపల్లి జిల్లా మంథనిలో రెవెన్యూ శాఖ పనితీరుపై అనేక సందేహాలు గూడు కట్టుకున్నాయి. ఖానాపూర్ భూ పట్టా మార్పిడి వ్యవహారం సర్వత్ర కలకలం రేపుతున్నది .జీవించి ఉన్న వ్యక్తిని మరణించినట్లు చూపిస్తూ సమర్పించిన పత్రాల ఆధారంగా విరాసత్ పట్టా మార్పిడి చేసి రెవెన్యూ అధికారులు కొత్త విధానానికి తెరలేపి,విషయం బయటపడి చేతులు కాల్చుకున్నారు.

అదే భూమిని విక్రయించిన ఘటన సంచలనం రేపుతోంది. బాధితుడి ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలు వెలుగులోకి రాగా, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జోక్యంతో పట్టా మార్పిడిని రద్దు చేసి భూమిపై అన్ని రకాల లావాదేవీలను నిలిపివేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించి నట్లు గుర్తిస్తూ సంబంధిత జీపీవో అయోధ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అనిల్ రెడ్డి ని సస్పెండ్ చేశారు. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధన్వాడ గ్రామానికి చెందిన నారమల్ల సమ్మయ్య పేరిట మంథని శివారులోని బన్న చెరువు కింద సర్వే నంబర్ 183/ఎ లో 4 ఎకరాల 35 గుంటల భూమి ఉంది. సమ్మయ్య మరణించినట్లు సమర్పించిన పత్రాల ఆధారంగా 2025 ఏప్రిల్ 28న విరాసత్ నమోదు చేయగా,అనంతరం 2026 జూన్ 2న సేల్ డీడ్ ద్వారా భూమి విక్రయమైనట్లు ఎన్ కంభరెన్స్ సర్టిఫికేట్ నమోదైంది. సేల్ డీడ్ ప్రక్రియ డాక్యుమెంట్ రైటర్ల నుంచి ఫైలు తయారై అన్ని కోణాల్లో క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఇక్కడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అనుమానాలకు తావు లేకుండా క్రయ విక్రయదారులు చాణక్యం ప్రదర్శించారు. ఈ క్రమంలో తాను జీవించి ఉండగానే తన భూమి ఇతరుల పేరిట మారి విక్రయమైన విషయం తెలుసుకున్న సమ్మయ్య జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత సర్వే నంబర్ పై "ట్రాన్సాక్షన్ బ్లాక్" నమోదు చేసి తదుపరి రిజిస్ట్రేషన్లను నిలిపివేశారు. ఈ ఘటనతో జీవించి ఉన్న వ్యక్తి పేరిట మరణ ధ్రువీకరణ పత్రం ఎలా జారీ అయింది? విరాసత్ కు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఎవరు ఇచ్చారు? నోటరీ అఫిడవిట్ ఎలా సిద్ధమైంది? మీ సేవ కేంద్రంలో దరఖాస్తు ఏ ఆధారాలతో స్వీకరించారు? క్షేత్రస్థాయి విచారణలో అధికారులు ఎలాంటి పరిశీలన చేపట్టారు? సాక్షులుగా పేర్కొన్న వ్యక్తులు ఏ ఆధారాలతో ధ్రువీకరణ ఇచ్చారు? వంటి పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలనే ప్రశ్నలకు బదులు చెప్పే వారు లేరు. సస్పెన్షన్ కు గురైన అధికారులు మాత్రం తమకు సమర్పించిన పత్రాల ఆధారంగానే విరాసత్ నమోదు చేశామని, తప్పుడు పత్రాలు సమర్పించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. వీఆర్వో వ్యవస్థ రద్దు అనేక అనర్థాలకు దారితీస్తున్నదని ఈ సంఘటన రుజువు చేస్తున్నది. క్షేత్రస్థాయిలో పత్రాల ధ్రువీకరణ పకడ్బందీగా జరగడంలేదని అంత డొల్లతనమేనని విమర్శలు వస్తున్నాయి. మరణ ధ్రువీకరణ పత్రం జారీ ప్రక్రియ నుంచి భూమి విక్రయం వరకు జరిగిన మొత్తం వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి, అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. చివరికి ఈ వ్యవహారం ఉన్నతాధికారుల మెడకు చుట్టుకుంటుందా? ఇంతటితోనే సద్దుమరుగుతుందా? ఏమలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

# బీడీఎల్ కాలనీలో ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆదర్శ్ రెడ్డి






**పటాన్‌చెరు, జూన్ 29(ప్రజావాణి):** పటాన్‌చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని బీడీఎల్ కాలనీలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగన్నాథ్, ఇంజినీరింగ్ ఏఈ శివతో కలిసి బీడీఎల్ కాలనీ నుంచి రాయసంద్రం చెరువు వరకు ఉన్న ప్రాంతాన్ని సందర్శించారు స్థానికులు మాట్లాడుతూ రాత్రి వేళల్లో కొందరు మద్యం సేవించి కాలనీలోకి వచ్చి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వివరించారు. దీనిపై స్పందించిన ఆదర్శ్ రెడ్డి, ముఖ్యంగా వారాంతాల్లో పోలీసు శాఖ ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించి ఇలాంటి ఘటనలను అరికట్టాలని సీఐ జగన్నాథ్‌ను కోరారు. అదేవిధంగా అక్రమ రాకపోకలు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు సంబంధిత ప్రాంతంలో కంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ ఏఈ శివకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీడీఎల్ కాలనీ సొసైటీ డైరెక్టర్లు రమేష్, విఠల్ రెడ్డి, పాషా, మహిళలు, స్థానిక నివాసితులు తదితరులు పాల్గొన్నారు.

# శాయంపేట చేనేత సహకార సంఘం ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

**ప్రజావాణి శాయంపేట** మండలంలోని శాయంపేట చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి ఽ విక్రయ సంఘం పాలకవర్గ ఎన్నికలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్ర సహకార ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం. సునీల్ కుమార్ ఎన్నికల అధికారిగా నియమితులయ్యారు. ఎన్నికలు జూలై 10, 2026న సంఘ కార్యాలయంలో రహస్య బ్యాలెట్ విధానంలో నిర్వహించనున్నారు. పాలకవర్గంలోని మొత్తం 9 స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఇందులో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మహిళలు, ఓపెన్ కేటగిరీలకు రిజర్వేషన్ అమల్లో ఉంటుంది. నామినేషన్ల స్వీకరణ జూలై 2, 3, 4 తేదీలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతుంది. నామినేషన్ల పరిశీలన జూలై 5న నిర్వహించి, అర్హుల జాబితాను ప్రకటిస్తారు. నామినేషన్ల ఉపసంహరణ, తుది అభ్యర్థుల జాబితా ప్రకటన, ఎన్నికల గుర్తుల కేటాయింపు జూలై 6న చేపడతారు. పోలింగ్ జూలై 10న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. అనంతరం ఓట్ల లెక్కింపు నిర్వహించి అదే రోజు ఫలితాలను ప్రకటిస్తారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పత్రంతో పాటు కలరు ఫోటో, ఆధార్ కార్డు సమర్పించాల్సి ఉంటుంది. రిజర్వేషన్ కేటగిరీలో రాయితీ పొందే అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరిగా జతచేయాలని ఎన్నికల అధికారి తెలిపారు. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి ప్రభుత్వ గుర్తింపు పొందిన ఫోటో ఐడీ కార్డు తీసుకురావాలని సూచించారు. అర్హులైన ఓటర్ల జాబితాను సంఘ కార్యాలయం, సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయాలు, చేనేత ఽ జౌళి శాఖ, జిల్లా సహకార అధికారి కార్యాలయాల్లో పరిశీలించవచ్చని ఎన్నికల అధికారి తెలిపారు.



# విద్యార్థిగా మారి.. పాఠాలు విని... విద్యార్థులతో భోజనం చేస్తూ

- ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఈఎంఆర్ఎస్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ తనిఖీ

**ఎల్లారెడ్డిపేట,/ప్రజావాణి** నిత్యం విధి నిర్వహణలో బిజీ బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యార్థులకు పాఠాలు వింటూ వారితో కలిసి కూర్చుని భోజనం పరిశీలిస్తూ..భోజనం చేశారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) విద్యాలయంలో సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎకనామిక్స్ పాఠ్యాంశం ఉపాధ్యాయుడు బోధిస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో కలిసి బెంచి పై కూర్చొని పాఠ్యాంశం బోధనను స్వయంగా పరిశీలించారు. పూర్తి అయిన తర్వాత దానిపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం డైనింగ్ హాల్ కు వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా.. ముందుగా మెనూ పరిశీలించి.. సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం ప్రతి రోజు భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం







చదవాలని, ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి. చదువులో రాణించి.. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. లైబ్రరీ లో పుస్తకాలతోపాటు దిన పత్రికలు చదవాలని తెలిపారు. దీంతో అన్ని విషయాలపై అవగాహన వస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. పరిశీలనలో ప్రిన్సిపాల్ ఫాతిమా, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనాలే లక్ష్యం

- నాణ్యమైన విత్తనాలే విక్రయించాలి
- సాదుల పవన్ కుమార్, ఏఎంసీ వైస్ ఛైర్మన్



**నంగునూరు, జూన్ 29:** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని ఏఎంసీ వైస్ ఛైర్మన్ సాదుల పవన్ కుమార్ అన్నారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను పరిశీలించారు.. ఈ సందర్భంగా దుకాణాల్లో నిల్వ ఉన్న విత్తనాల నాణ్యత, గడువు తేదీలు, ధరల జాబితా, విక్రయ విధానాలను పరిశీలించి వ్యాపారులకు పలు సూచనలు చేశారు. కాలం చెల్లిన విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మవద్దని చెప్పారు. ఎంఆర్పీ కంటే అధిక ధరలు వసూలు చేయరాదని హెచ్చరించారు. రైతులకు ప్రతి కొనుగోలుపై తప్పనిసరిగా బిల్లు అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన సన్న వడ్ల విత్తనాలనే రైతులకు అందించాలని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడం ద్వారా పంటల దిగుబడి పెరగడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వ్యాపారులను కోరారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో రైతులు, విత్తన దుకాణాల యజమానులు, నంగునూరు యువత పాల్గొన్నారు.

# ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై దృష్టి సారించిన బండారి

- ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యం
- ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా కి వినతి పత్రం
- ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 29 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి (ప్రజావాణి )** సోమవారం నాడు ఉప్పల్ జోనల్ కమిషనర్‌ను కలిసి పలు ప్రజా సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్త ని మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన పారిశుద్ధ్య చర్యలు, రోడ్డు మరమత్తులు ప్రజల నుంచి వచ్చిన పలు వినతులను జోనల్ కమిషనర్ దృష్టికి



తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులను కోరారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జోనల్ కమిషనర్



సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# నానో ఎరువుల పై అవగాహన కార్యక్రమం

**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 29** కె వి కె గడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో గరిడేపల్లి మండలంలోని గారకుంట తండాలో సోమవారం నాడు ఖేత్ బచావో అభియాన్" (నేలలను రక్షించుకుందాం) కార్యక్రమంలో భాగంగా నానో ఎరువుల వాడకంపై అవగాహన కల్పించినట్లు కే.వి. కే గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త అండ్ హెడ్ ఇంచార్జ్ డి.నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ భూసారాన్ని కాపాడటానికి, సంప్రదాయ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి నానో ఎరువులు వాడాలి అన్నారు. అధికంగా రసాయన ఎరువులు వాడటం వల్ల భూసారం తగ్గిపోతోంది. వీటి వాడకాన్ని తగ్గించి, ప్రతి రైతు తన భూసార పరీక్షలు చేయించుకొని, భూమికి అవసరమైన పోషకాలను, దీని ద్వారా సాగు ఖర్చులు తగ్గుతాయి. సుస్థిర వ్యవసాయం వాతావరణ మార్పులను తట్టుకుంటూ, ఎక్కువ దిగుబడి సాధించే ఆధునిక, పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులపై అవగాహన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డిపల్లి కే వి కే శాస్త్రవేత్త ఎ.కిరణ్, ప్రోగ్రామ్ అసిస్టెంట్ ఎన్. సుగంధి, ఇఫ్కో మేనేజర్ ఎ.వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ బానోతు అరుణ ఉపసర్పంచ్ గౌతమి సుధాకర్ బి. హేమ్లా నాయక్, నరేందర్ నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథనిలో ఈరోజు ఎస్ఎఫ్ఐ మండల నాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ హాజరై మాట్లాడుతూ మంథని ప్రైవేటు పాఠశాలల విద్య హక్కు చట్టం ప్రమాణాలు పాటించక ఇష్టానుసారం గా పలు ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు అడ్డు అదుపు లేకుండా తీసుకోవడం జరుగుతుంది పరిమిషన్ లేని బుక్ స్టాల్ లో బుక్కులు అమ్ముతున్నారు యజమాన్యం ఒక బుక్ స్టాల్ పేరు చెప్పి అదే బుక్ స్టాల్ లో బుక్స్ కొనుక్కోవాలని చెప్పడం జరుగుతుంది యజమాన్యం బుక్కుల పేరిట ఆర్థిక దోపిడీ చేస్తున్నారు స్కూలు ప్రారంభమై 15 రోజులు కావస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు కాబట్టి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై బు క్కుల పేరిట ఆర్థిక దోపిడీ చేస్తున్న బుక్స్టాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో అరుణ్ సాయి రాజేష్ రాజు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహార వితరణ



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 29**గరిడేపల్లి మండలం కల్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు ఒక నెల పాటు ప్రతిరోజు ఉదయం పూట అల్పాహారం అందించుటకు కల్మలచెరువు గ్రామ వార్డు మెంబర్ ఏవీ రెడ్డి ముందుకు వచ్చినారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాత ఏవీ రెడ్డి ముందుకు రావడం హర్షనీయమని పేర్కొన్నారు.అలాగే మరుసటి నెలపాటు మాజీ సర్పంచ్ కుకూనురి అంజయ్య అ తరువాత నెలలో SSC 1988-89 సంవత్సరపు పూర్వం విద్యార్థులు అల్పాహారం అందించుటకు ముందుకు రావడం జరిగింది.వీరందరికి పాఠశాల తరుపున ధన్యవాదాలు తెలియజేయనైనది.ఈ సందర్భంగా ఇట్టి కార్యక్రమాన్ని పాఠశాల నందు ప్రారంభించి విద్యార్థులకు అల్పాహారంను పంపిణీ చేయనైనది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి పాశం అరుణ అల్పాహార దాత ఏవీ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడమర్తి వీరబాబు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో వార్డుల సమస్యలపై వినతిపత్రం




**ప్రజావాణి శాయంపేట** మండలం పత్తిపాక గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో 11, 12 వార్డుల కాలనీ వాసులు తమ ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ గజ్జి ఐలయ్య, ఉపసర్పంచ్ తుడుం రాజు,పంచాయతీ కార్యదర్శి రాజారాం లకు వినతిపత్రం అందజేశారు. 11, 12 వార్డుల్లోని ఈరమ్మ గండిలలో నీరు నిల్వ ఉండకుండా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే దోమల వ్యాప్తితో ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా 11వ వార్డులో నివాస గృహాలపై నుంచి 11 కేవీ విద్యుత్ లైన్లు వెళ్లడం,ఇళ్ల మధ్యలో ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో తరచూ ఎర్త్ రిటర్న్ సమస్య ఏర్పడుతోందని తెలిపారు. దీంతో బల్బులు, టీవీలు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు వంటి విద్యుత్ పరికరాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని గ్రామ సభలో కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కందగట్ల ప్రవీణ్ కుమార్, పిఏసియస్ డైరెక్టర్ ప్రకాశం, అరుణ, కళావతి, చల్ల లక్ష్మి, వంగ మమత,బంక ప్రవీణ్, బూర జనార్ధన్, శేఖర్,కుసుమ రమేష్, ఇందుతేజ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్లకు 40 కోట్ల నిధులు మంజూరు చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

- పాడైన రోడ్లకు మహర్దశ
- హర్ష వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు





**ప్రజావాణి జూన్ 29 .పుల్కల్ మండల ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని పలు రోడ్లు పూర్తిగా ధ్వంసం కావడంతో అట్టి రోడ్లపై నడవాలంటేనే ప్రజలు జంతువుతున్నారు గత 15 సంవత్సరాల క్రితం వేసినా రోడ్లు మళ్లీ మరమ్మతులకు నోచుకో క పోవడం తో వాహనదారులు ప్రజలు అటువైపు వెళ్ళాలంటేనే జంకుతున్నారు ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి మంత్రివర్యులైన దామోదర్ రాజనర్సింహ గారి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి పాడైన రోడ్లకు వెంటనే డబుల్ రోడ్లుగా మార్చడ మే కా కుండా అట్టి రోడ్లకు బీటీ రోడ్లుగా మార్చి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు ఇట్టి రోడ్లు సంగుపేట నుండి పోచారం గ్రామం వరకు మరియు మిన్పూర్ చౌరస్తా నుండి ముదిమాణిక్యం వరకు డబుల్ లైన్ రోడ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు ఇట్టి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి అన్నారు దీంతో తమ ఇబ్బందులు తొలగిపోతాయని ఆయా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు




# గిరిజన గ్రామాలలో మైనింగ్ మాఫియా...

- 1/70 యాక్ట్, పీసా యాక్ట్ జాన్ తా నై.. ధందాకు సై...
- కలెక్టర్ కార్యాలయం చెంతనే వందల కోట్ల మైనింగ్ దోపిడీ...
- గిరిజన చట్టాలను తప్పుదోవ పట్టిస్తున్న జిల్లా ఉన్నతాధికారులు
- జిల్లా అధికారిని రిమూవ్ ఆఫ్ ది సర్వీస్ చేయాలి.. సేవాలాల్ సేన డిమాండ్
- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి సేవాలాల్ సేన అధికారిక ఫిర్యాదు..
- జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేసిన జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్





**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (జూన్ 29):** జిల్లా అత్యున్నత పరిపాలనా కేంద్రమైన ఐడీఓసీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఇంతటి ఘోరమైన మైనింగ్ దోపిడీ సాగుతుంటే, క్వారీ నిర్వాహకులకు కొమ్ముకాస్తూ, విధులను విస్మరించిన మైనింగ్ శాఖ జిల్లా అధికారిపై తక్షణమే చట్టపరమైన క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం కొత్తగూడెం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ పాల్వంచ మండలంలోని గిరిజన ప్రాంతంలో ఉన్న తొగ్గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గిరిజన చట్టాలు 1/70 యాక్ట్,పీసా యాక్ట్ చట్టాలతో సంబంధంలేకుండా, ఎలాంటి పర్యావరణ అనుమతులు లేకుండా, గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ, ఏకంగా 6 అక్రమ క్వారీలు యథేచ్ఛగా నడుస్తూ, ప్రకృతి సంపదను కొల్లగొట్టాయన్నారు. స్థానిక మైనింగ్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్లే కేంద్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (సీపిసిబి) అధికారులు స్వయంగా క్షేత్రస్థాయికి వచ్చి, ఆ ఆరు అక్రమ క్వారీలను సీల్ చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు. ఒక కేంద్ర ప్రభుత్వ సంస్థ వచ్చి ఇక్కడి అక్రమాలను బట్టబయలు చేసే వరకు స్థానిక మైనింగ్ జిల్లా అధికారి కళ్ళు మూసుకోవడం వెనుక వందల కోట్ల అవినీతి భాగోతం దాగి ఉందనే బలమైన అనుమానాలు ఉన్నాయన్నారు. చట్టాన్ని తుంగలో తొక్కిన అధికారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి, పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 మైన్స్ అండ్ మినరల్స్ చట్టం 1957, సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమావళిని సదరు అధికారి పూర్తిగా ఉల్లంఘించారని ఆరోపించారు. లంచాలకు ఆశపడి ప్రభుత్వ నమ్మకాన్ని వమ్ము చేస్తూ, ప్రభుత్వ ఖజానాకు వందల కోట్ల నష్టం చేకూర్చిన ఈ అధికారిని కేవలం సస్పెండ్ చేస్తే సరిపోదని, తక్షణమే రిమూవ్ ఆఫ్ ది సర్వీస్ ఉద్యోగం నుండి శాశ్వత తొలగింపు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మైనింగ్ మాఫియా వెనుక ఉన్న సూత్రధారులు, పాత్రధారులందరినీ బయటకు తీయడానికి ఒక ఉన్నత స్థాయి ప్రత్యేక విచారణ



కమిటీని ఏర్పాటు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, లేనిపక్షంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున చట్టబద్ధమైన ప్రజా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడ్య వెంకటేష్ నాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరుపుల లాలు నాయక్, ప్రముఖ నాయకులు నాగరాజు నాయక్, పాల్వంచ మండల అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షుడు కిషన్ నాయక్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు.

# ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 29** గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి (ప్రజావాణి )ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ చంద్రావతి తో కలిసి అదనపు కలెక్టరు (95) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి



సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు.



అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలి...

- జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 29** ప్రభుత్వ పాఠశాలల పరి రక్షణకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. గతంలో మూతపడిన భువనగిరి మండలం బాలంపల్లి ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించి మాట్లాడారు.సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉండే ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందువలన అందరు తమ పిల్లలను పంపించాలని ఆయన కోరారు.నేడు తిరిగి ప్రారంభించిన పాఠశాలకు పాఠ్య పుస్తకాలు , మధ్యాహ్న భోజనం మొదలైన అన్ని సదుపాయాలను , ఉపాధ్యాయులను వెంటనే సర్దుబాటు చేయాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. పాఠశాల తిరిగి ప్రారంభం కావడానికి పూనుకున్న గ్రామసర్పంచ్ శ్రీరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదనీ,ప్రైవేటు పాఠశాలలకు పంపించే తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు.ఈ



కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి పెసరు లింగారెడ్డి, ఉపసర్పంచ్ కృష్ణ,మండల విద్యాధికారి ఆర్. రంగరాజన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్.అండాలు , వార్డు సభ్యులు



,సి.ఆర్పీ అన్నపూర్ణ,అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# వాణి స్కూల్‌లో పుస్తకాల విక్రయాలపై ఎంఈఓ చర్యలు



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 29**రామగిరి మండలం సెంటనరి కాలనీలోని వాణి స్కూల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులకు అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ కి వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఫిర్యాదు చేయడం,అనంతరం ఎంఈఓ స్పందించి సంబంధిత పుస్తకాల విక్రయాలపై చర్యలు చేపట్టడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై



అదనపు ఆర్థిక భారం మోపే చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదని పేర్కొన్నారు. ముఖ్యంగా సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటైన విద్యాసంస్థల్లో పారదర్శకత, నిబంధనల అమలు తప్పనిసరిగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల నిబంధనలు,పాఠ్యపుస్తకాల విక్రయ విధానాలు, వినియోగదారుల హక్కులు, విద్యాశాఖ మార్గదర్శకాలను ప్రతి ప్రైవేట్ విద్యాసంస్థ తప్పనిసరిగా పాటించాలని వారు డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని,విద్యాశాఖ అధికారులను కోరారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి,అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, తల్లిదండ్రులకు జరిగిన నష్టానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ విద్యార్థి నాయకుడు ఎండి వాజిద్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య,కాళేశ్వరం డైరెక్టర్ కాటామ్ సత్యం,కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ, బీజేపీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మోలుమూరి శ్రీనివాస్,టౌన్ అధ్యక్షుడు తీగల శ్రీధర్, దంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే అధిక సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై తమ ఆందోళనలను వ్యక్తం చేశారు.

# సీఎం హామీ సిగాచీ బాధితులకు ఇచ్చిన కోటి రూపాయల హామీ నెరవేర్చరా ?

- బాధిత కుటుంబాలకు ఇంకా రావాల్సింది 50 లక్షలు
- బిపిఎల్ చౌరస్తా వద్ద సిఐటియు ఆధ్వర్యంలో సిగాచి బాధితుల కుటుంబాలతో ర్యాలీ
- పూర్తి నష్టపరిహారం వెంటనే చెల్లించాలి: అలిమేల మాణిక్



**పటాన్‌చెరు, జూన్ 29 (ప్రజావాణి):** పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచీ పరిశ్రమ ప్రమాద బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన కోటి రూపాయల నష్టపరిహారాన్ని పూర్తిగా వెంటనే చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. సిగాచీ ప్రమాద ఘటనకు ఏడాది పూర్తయిన సందర్భంగా సోమవారం పాశమైలారం పారిశ్రామికవాడలోని బీపీఎల్ చౌరస్తా వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ, సిగాచీ పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదంలో 54 మంది కార్మికులు మృతి చెందారని, పలువురు తీవ్రంగా గాయపడి ఇప్పటికీ చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం అందజేస్తామని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు కుటుంబాలకు రూ.42 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు మాత్రమే అందిందన్నారు. మొత్తం రూ.54 కోట్ల నష్టపరిహారం ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటివరకు రూ.24.61 కోట్లు మాత్రమే చెల్లించారని, ఇంకా సుమారు రూ.29.38 కోట్లు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమైనప్పటికీ, బాధిత కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం అందించే విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పరిశ్రమల్లో కార్మికుల భద్రతకు మరింత పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు రాజు, సంతోష్ గౌడ్, శేఖర్ రెడ్డి, రాజశేఖర్, చరణ్, రమేష్, నాగరాజు, వెంకటేష్, దుర్గేష్, అలాగే మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# కబ్జాకు గురైన పార్కు స్థలాన్ని కాపాడండి...

- 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 29** భువనగిరి మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ పాల్గొని మాట్లాడుతూ సుమారు 5 కోట్ల విలువ చేసే మునిసి పాలిటీ పార్కు స్థలం కబ్జాకు గురైందని , వెంటనే విచారణ జరిపి నకిలీ దస్తా వేజులను రద్దుచేసి పార్కు స్థలాన్ని కాపాడాలని , స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్కు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నారని , కానీ ఈ సమస్య వలన అది ఆగి పోతుందని కమిషనర్ , చైర్మన్ , వైస్ చైర్మన్ లకు లిఖితపూర్వకంగా లేఖను ఇవ్వడం జరిగింది. అలాగే 22 , 23వ వార్డులకు సంబంధించిన ఓంకార్ యూత్ బిల్డింగ్ , బాబు జగ్జీవన్ రాం భవనం మరమ్మత్తులకు నిధులను ఈ సమావేశంలో మంజూరు చేయకపోవడం చాలా బాధాకరమని వెంటనే వాటిని నిధులు మంజూరు చేయాలనీ కోరడం జరిగింది. దానితో పాటు నూతన డ్రైన్ నిర్మాణం , లోవోల్టేజి సమస్య పరిష్కారం కోసం కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు పలు సమస్యల పరిష్కారానికి నిధులను మంజూరు చేయాలని 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ కోరారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ



**ప్రజావాణి వేములవాడ టౌన్ 29 జూన్ 2026:** చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ వార్డు సభ్యులు మెరుపుల రవి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను,బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని ఆయన భరోసా కల్పించారు. వారి వెంటసర్పంచ్ శోభారాణి సుధాకర్ సింగిల్ విండో చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, కిషన్ రావు, సీనియర్ నాయకులు దప్పుల అశోక్, ఈర్లపల్లి రాజు, జనార్ధన్ మాదాసు ప్రసాద్, కొండ లక్ష్మణ్, ఎండీ సమీర్, ముద్ర కోలా వెంకటేశం, బత్తుల కమలాకర్, గసికంటి కిషన్, గొల్లెం రాజు, మాదాసు స్వామి, కుసుంబ ప్రసాద్, దుమ్మ ఆనంద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం సర్ పేరుతో ఓటర్లను తొలగించేందుకు కుట్ర జరుగుతుంది..

- నిబంధనలకు విరుద్ధంగా మద్యము అమ్మకాలు సరికాదు ..
- మత్తు పదార్థాల ద్వారా ఆదాయాన్ని పెంచుకొనే విధానానికి స్వస్తి పలకాలి
- సంఘటిత ఉద్యమాలకు సిద్ధం కావాలి...
- పి ఓ డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్ .లక్ష్మి
- ప్రధాన కార్యదర్శి బి .పద్మలు






**పలాస ప్రజావాణి ప్రతినిధి** కేంద్ర ప్రభుత్వం సర్ పేరుతో ఓటర్లను తొలగించే కుట్రం చేస్తున్నారని ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్. లక్ష్మి అలాగే ప్రధాన కార్యదర్శి బి.పద్మలు ఆరోపించారు. ఈ మేరకు ఒంగోలులోను అలాగే గుంటూరులోనూ జరిగిన ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా తొమ్మిదవ మహాసభ సభ లో ఎన్నికైన నూతన కార్యవర్గం మొదటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఉపాధి, భద్రత, విచ్చలవిడిగా పెరుతున్న మద్యం, సర్ పేరుతో మహిళలు, మైనారిటీల ఓట్ల తొలగింపు, మహిళలకు 33% రిజర్వేషన్ అమలు తదితర అంశాలను చర్చించి ఈ క్రింది పోరాట కర్తవ్యాలను రూపొందించినట్టు పేర్కొన్నారు. ఓటు హక్కును పేరుతో మోదీ ప్రభుత్వం ప్రశ్నార్థకం చేస్తుందని, ఉపాధి కోసం వేరే జిల్లాలు, రాష్ట్రాలకు వలస వెళ్లిన మహిళలు, నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, గిరిజనులు, మైనారిటీలు, పేద ప్రజలు తమ నివాసాల్లో లేకపోవడాన్ని కారణంగా చూపి వారి పేర్లను ఓటరు జాబితాల నుంచి తొలగిస్తున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా బీహార్, బెంగాల్, అస్సాం తమిళనాడు తదితర రాష్ట్రాలలో వేల సంఖ్యలో ఓట్లు తొలగించి తమ అధికారాన్ని సుస్థిరం చేసుకున్నారనీ. విమర్శించారు .ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయకపోగా మోదీ ప్రభుత్వాన్ని ఎలా దేశవ్యాపితంగా విస్తరించి బలోపేతం చేయాలనే కుట్రబుద్ధితో వ్యవహరిస్తుందనీ. ఆరోపించారు. ప్రతిపక్షాల ఓట్లను నిర్దాక్షిణ్యంగా తొలగిస్తున్నారు. రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా పనిచేస్తూ, ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడే బాధ్యతను నిర్వర్తించాలి. ఇప్పటికే ఆధార కార్డులు వున్నా, ఓటరు గుర్తింపు కార్డు ఉన్నా అవి చాలావంటూ లేని ఆధారాలను చూపించాలని తాఖీదులు ఇస్తున్నారనీ. తెలిపారు .ఇప్పటికైన సర్ పేరుతో జరుగుతున్న ఓట్ల తొలగింపును తక్షణమే ఆపాలని ఓటుహక్కును రక్షించాలని పీవోడబ్ల్యూ డిమాండ్ చేస్తున్నది. ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకొని కూటమి ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తున్నరని ఆరోపించారు. మత్తు పదార్థాలు ద్వారా ప్రభుత్వాలు ఆదాయాన్ని అర్జించకూడదని భారత రాజ్యాంగం చెబుతుంటే, దానికి వ్యతిరేకంగా ప్రభుత్వాలు వ్యవహరించడం సిగ్గుచేటని పీవోడబ్ల్యూ అభిప్రాయపడుతున్నది. గ్రామీణ పేదల జీవనాధారానికి కీలకమైన పథకంగా వున్న మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను రద్దుచేసి విబి జీరాంజీ పేరుతో పేదల హక్కులపై, జీవనోపాధిపై దెబ్బకొట్టిన నరేంద్రమోదీ కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలుఉద్యమించాల్సిన అవసరం ఉందని పీఓ డబ్ల్యూ పిలుపు నిచ్చారు ...

# బీసీ రాజ్యాధికార సమరభేరి సభకు పలువురు ప్రముఖ బీసీ నాయకులకు ఆహ్వాన పత్రిక అందజేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు దండు వినోద్



**ప్రజావాణి వేములవాడ టౌన్ 29 జూన్ 2026** రాబోయే బీసీ రాజ్యాధికార సమరభేరి సభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్ పలువురు ప్రముఖ బీసీ నాయకులను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నారాల శేఖర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ తూము మధు, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, మాజీ వైస్ ఎంపీపీ జక్కుల తిరుపతి, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రెగుల సంతోష్ బాబు, మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, కౌన్సిలర్లు వెంగళ శ్రీకాంత్, మామిండ్ల లక్ష్మణ్, బీఆర్ఎస్ యువజన అధ్యక్షులు వంగ ప్రవీణ్, కురుమ సంఘం నాయకులు చిమ్మల్ల మల్లేశం, ఒల్లెం నాగరాజు తదితర ప్రముఖులను కలిసి బీసీ రాజ్యాధికార సమరభేరి సభకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా దండు వినోద్ మాట్లాడుతూ, బీసీల రాజకీయ, సామాజిక సాధికారత సాధనే లక్ష్యంగా నిర్వహిస్తున్న బీసీ రాజ్యాధికార సమరభేరి సభకు అధిక సంఖ్యలో బీసీ ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మంద మనోహర్ పాల్గొన్నారు.

# జూలై 1న గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యుల ఎంపికకు వాక్-ఇన్- ఇంటర్వ్యూ

- డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని మధిర ఏరియా ఆసుపత్రి, కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో ప్రజలకు గైనకాలజీ వైద్య సేవలు నిరంతరాయంగా అందించేందుకు అత్యవసర ప్రాతిపదికన జూలై 1న ఉదయం 11 గంటలకు వాక్-ఇన్- ఇంటర్వ్యూ ద్వారా గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యులను ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధిర ఏరియా ఆసుపత్రికి ఒకరు, కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు ఒకరు చొప్పున మొత్తం ఇద్దరు గైనకాలజీ (ఓ బిజీ) స్పెషలిస్టులను ఎంపిక చేయనున్నట్లు అన్నారు. ఎంపికైన ప్రతి వైద్యునికి నెలకు లక్ష రూపాయల గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎంబీబీఎస్‌తో పాటు ఎంఎస్ (ఓబి ఁ జీ వై ) ఉత్తీర్ణులై ఉండాలని, సంబంధిత విభాగంలో అదనపు అర్హతలు, సాధారణ పని అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులు లేదా ఇతర ప్రభుత్వ వైద్య సంస్థల్లో గైనకాలజీ విభాగంలో పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ నియామకాలు రెగ్యులర్, కాంట్రాక్ట్ లేదా ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీ కాదని, ప్రజల అత్యవసర వైద్య అవసరాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో కేవలం రెండు నెలల కాలానికి మాత్రమే తాత్కాలిక సేవల కోసం చేపడుతున్న చర్య అని స్పష్టం చేశారు. వాక్-ఇన్-ఇంటర్వ్యూ జూలై 1, 2026 తేదీన ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ఖమ్మంలోని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నంబర్ ఎఫ్ 2లోని సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, గత ప్రభుత్వ సేవల అనుభవ ధ్రువపత్రాలు, రెండు సెట్ల అటెస్టెడ్ జిరాక్స్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో నిర్ణీత తేదీ, సమయానికి నేరుగా వాక్-ఇన్- ఇంటర్వ్యూ కు హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కోసం ఖమ్మం జిల్లా అధికారిక వెబ్సైటు https://khammam. telangana. gov.in ను సందర్శించాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పిజీఎస్ఏఐ జాతీయ ఉపాధ్యక్షుడిగా దరిపల్లి ప్రవీణ్ నియామకం...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 29** ప్రియాంకా గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా సంస్థ జాతీయ నాయకత్వం దరిపల్లి ప్రవీణ్ కుమార్ ను జాతీయ ఉపాధ్యక్షుడు (మెయిన్ బాడీ) నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గా నియ మించిన సందర్భంగా పలువురు రాజకీయ , సామాజిక , విద్యా రంగ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. సామాజిక సేవ , విద్యా అభివృద్ధి , వెనుక బడిన వర్గాల సంక్షేమం , ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న దరిపల్లి ప్రవీణ్ కుమార్ కి ఈ పదవి దక్కడంతో యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ అత్యున్నత బాధ్యతను అప్పగించిన ప్రియాంకా గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా జాతీయ అధ్యక్షులు , జాతీయ నాయకత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వ హిస్తూ సంస్థ అభివృద్ధి , విస్తరణ కోసం అంకిత భావంతో పనిచేస్తానని తెలిపారు. నాపై విశ్వాసం ఉంచి ప్రియాంకా గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షుడు మెయిన్ బాడీగా నియ మించిన జాతీయ అధ్యక్షులు కమల్జీత్ సింగ్ కి , జాతీయ నాయ కత్వానికి , యువజన విభాగ జాతీయ అధ్యక్షులు ఎస్.ఎం. అరుణ్ కుమార్ కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను. అలాగే దేశ వ్యాప్తంగా యువత , మహిళలు , రైతులు , కార్మికులు , వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ , సామాజిక న్యాయం , ప్రజాస్వామ్య విలువలు , సమానత్వం సేవా భావనను మరింత బలోపేతం చేసేందుకు తన వంతు పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు. సంస్థ బలోపేతం , యువత సాధికారత , సామాజిక న్యాయం , ప్రజా సంక్షేమం నా యొక్క ధ్యేయం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సంస్థను గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు మరింత విస్త రించేందుకు ప్రత్యేక కార్యా చరణతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ నియామకంపై రాజకీయ నాయకులు , ప్రజా ప్రతి నిధులు , సామాజిక కార్యకర్తలు , విద్యావేత్తలు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రేయోభి లాషులు దరిపల్లి ప్రవీణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు. మీ అందరి సహకారం , ఆశీస్సులతో సంస్థ అభివృద్ధికి నా వంతు సేవలను అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నానని దరిపల్లి ప్రవీణ్ కుమార్ జాతీయ ఉపాధ్యక్షుడు ప్రియాంకా గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా జిల్లా మండల గ్రామస్థాయిలలో ఇలాంటి సమస్యలు ఉన్న 92469 69401 ఈ నెంబర్కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# వర్షాలు కురవలని పోచమ్మ తల్లి అమ్మవారికి అభిషేకం చేసిన సర్పంచ్ ఉమా రవిపాల్

**ప్రజావాణి శాయంపేట** మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో వర్షాభావం నేపథ్యంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని కోరుకుంటూ గ్రామంలోని పోచమ్మ తల్లి గుడి వద్ద అమ్మవారికి అభిషేకం చేశారు గ్రామాల్లో పురాతన ఆచారం కప్పతల్లి ఆడితే సమృద్ధిగా వర్షాలు పడతాయని నమ్మకంతో గ్రామస్తులు కప్పతల్లికి పూజలు చేసి ఆట ఆడారు ఈ సందర్భంగా సర్పంచ్ ఉమా రవిపాల్ మాట్లాడుతూ ఇప్పటికే రైతులు విత్తనాలు పెట్టి వర్షం కోసం ఎదురుచూస్తున్నారని సమృద్ధిగా వర్షం పడాలని పెద్దల సూచన మేరకు కప్పతల్లి ఆడినట్లు సర్పంచ్ పేర్కొన్నారు.





# దివ్యాంగుల సేవల కై ఆటో బహుకరణ...

● ఆటోను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలో ఉన్న దివ్యాంగుల పునరావాస కేంద్రానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో , సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పోవర్టి సౌజన్యంతో ప్రత్యేకంగా అందించిన ఆటో వాహనాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం రోజు న ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగు లకు మెరుగైన సేవలు అందించడంలో ఈ ఆటో వాహనం ఎంతో ఉపయో గకరంగా ఉంటుందని , వారి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి , అదనపు డీఆర్డీఓ , డిపిఎంయు , డిపిఎంలు , ఏపీఎం జిల్లా సమాఖ్య ఓబీ సభ్యులు , ఏపీఎంలు , ఎన్ఎస్సిసి కార్యకలాపాల సిబ్బంది , ఆయాలు , దివ్యాంగుల పిల్లలు , వారి తల్లిదండ్రులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కోదండపురం గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు.... నూతన భవనాల నిర్మాణానికి శ్రీకారం





**దేవరకొండ ప్రజావాణి జూన్ 29** గుడిపల్లి మండలం, కోదండపురం: గ్రామాభివృద్ధిలో భాగంగా కోదండపురం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం మరియు సమాభావన సంఘం భవనం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మైనం రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ భవనాల నిర్మాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, అధికారులు, యువకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతి గృహమునకు నిర్దిష్టమైన మార్కింగ్ విధానం ఉండాలి

● జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సంపత్ కుమార్





**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి జూన్ 29:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేలకొండపల్లి చెరువు మాదారం పరిధిలోగల 0–5 సంవత్సరముల లోపు చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమం పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సంపత్ కుమార్ సోమవారం సింగారెడ్డి పాలెం, కొత్త కొత్తూరు గ్రామాలలో పర్యటించి ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ 0– 5 లోపు చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలను అందించుటను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా గృహ సందర్శన సమయంలో సందర్శించిన ప్రతి గృహమునకు నిర్దిష్టమైన మార్కింగ్ విధానాన్ని పాటించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వివిధ వ్యాధినిరోధక టీకాల నిల్వలను పరిశీలించి తగు జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సన, జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ రమణ , ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్ ఫార్మసీ అధికారి జోష్ణ ఆరోగ్య కార్యకర్తలు రాణి, వెంకటరమణ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు, సబ్సిడీ వాహనాలు వెంటనే ఇవ్వాలి

● కొరివి తిరుపతి ముదిరాజ్, బిఆర్ఎస్ యువజన నాయకులు



**బెజ్జంకి, జూన్ 29(ప్రజావాణి)** రాష్ట్రంలోని మత్స్యకారులకు గత రెండేళ్లుగా ఉచిత చేప పిల్లలు, సబ్సిడీ వాహనాలు అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన ముదిరాజ్ హక్కుల పోరాట సమితి నాయకులు కొరివి తిరుపతి ముదిరాజ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టుల ద్వారా చెరువుల అభివృద్ధితో పాటు ఉచిత చేప పిల్లల పంపిణీ చేపట్టి మత్స్యకార కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచారని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రెండేళ్లుగా చేప పిల్లలు పంపిణీ చేయకపోవడంతో పాటు సబ్సిడీ వాహనాలు కూడా ఇవ్వకపోవడం వల్ల మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతింటోందని విమర్శించారు. ఈ ఏడాది జూలైలోనే రాష్ట్రంలోని అన్ని చెరువులు, చెక్‌డ్యామ్‌లలో ఉచిత చేప పిల్లలను విడుదల చేసి, సబ్సిడీ వాహనాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేయలేని పరిస్థితిలో ఉంటే ఆ నిధులను నేరుగా మత్స్యశాఖ సహకార సంఘాల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే ముదిరాజ్ సంఘ సభ్యులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామనీ తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

● స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
● ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామానికి చెందిన ఎం. శ్రీను తనకు గతంలో దివ్యాంగుల పెన్షన్ వచ్చేదని, సదరం సర్టిఫికెట్ చేసినప్పటికీ ఆగిపోయిందని తనకు పెన్షన్ మళ్ళీ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డీఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం 44వ డివిజన్ లెనిన్ నగర్ కు చెందిన ఎస్.కే. నాజియా తన కూతురికి తలసేమియా వ్యాధి ఉందని సదరం క్యాంపు ద్వారా సర్టిఫికెట్ మంజూరు చేసి దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డీఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం హిమాంనగర్ గ్రామ పంచాయతీ ప్రజలు, విద్యార్థుల తల్లి దండ్రులు గ్రామపంచాయతీ ప్రాథమికోన్నత పాఠశాల ఆక్రమణలను తొలగించి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ రాస్తూ చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కూసుమంచి మండలం కేశవాపురం గ్రామానికి చెందిన చాగంటి శ్రీదేవి తనకు సర్వే నెంబర్ 591/1/2 లో రెండు ఎకరాల భూమి ఉందని, దానిని అక్రమంగా సాగు చేసుకోనివ్వకుండా అడ్డుకోవడం జరుగుతుందని, ధరణిలో సర్వే నెంబర్ మిస్ మ్యాచ్ అయిందని, సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కూసుమంచికి రాస్తూ చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్ రామ్మూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ ఆదర్శప్రాయులు.. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

● అందరి సహకారంతోనే అభివృద్ధి : ఐటీడీఏ పిఓ బి. రాహుల్









**భద్రాచలం మన ప్రజావాణి (జూన్ 29):** ఒక అధికారి ప్రజా సేవను తన శ్వాసగా భావిస్తే, ఆ ప్రాంతం ఎలా మారుతుందో చెప్పడానికి భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ప్రత్యక్ష నిదర్శనం అని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రశంసించారు. సోమవారం రోజు ఐటీడీఏ సమావేశ హాల్లో నిర్వహించిన ఐటీడీఏ పీవో రాహుల్ రెండేళ్ల పాలన సక్సెస్ మీటిలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత రెండేళ్లలో ఆయన తన కార్యక్షేత్రంలో సృష్టించిన విప్లవాత్మక మార్పులు,వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లో నూతన ఆశలను చిగురింపజేశాయి అన్నారు. పరిపాలన అంటే కేవలం ఫైళ్లకు పరిమితం కాదని, అది అట్టడుగు వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఒక సాధనమని పిఓ రాహుల్ నిరూపించారన్నారు. గిరిజన సంస్కృతికి పట్టం కడుతూనే, ఆధునిక విద్య, ఉపాధి రంగాల్లో మన గిరిజన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా ఆయన చేసిన కృషి అనన్యం అన్నారు. విద్య, వైద్యం, వసతి, క్రీడలు, సంస్కృతి అనే ఐదు ప్రధాన సూత్రాలతో ఆయన నిర్మించిన 'గిరిజన వికాస సౌధం' నేడు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందటం తనకెంతో గర్వకారణంగా ఉందన్నారు. ఆదివాసీల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈ ప్రజా బాంధవుడి ప్రస్థానం,భావి తరాలకు ఒక స్ఫూర్తిదాయక పాఠం అని అభినందించారు.

అందరి సహకారంతోనే సక్సెస్ : పిఓ రాహుల్

అందరి సహకారంతోనే భద్రాచలం ఐటీడీఏని ముందుకు తీసుకు వెళ్ళటం జరిగిందని ఐటీడీఏ పీవో బి. రాహుల్ వెల్లడించారు. ప్రధానంగా జిల్లా శాసనసభ్యులు కూడా ఎంతగానో సహకరించారని తెలిపారు. యూనిట్ అధికారులు కూడా బాధ్యతాయుతంగా పనిచేశారని ప్రశంసించారు. ఐటీడీఏలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు గిరిజన అభివృద్ధిలో చేయి చేయి కలిపారని తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచేందుకు 'ఉద్దీపకం' కార్యక్రమాన్ని అమలు చేశామన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీష్, అర్థమెటిక్, తెలుగు భాషలపై పట్టు సాధించేలా ప్రత్యేక పుస్తకాలను రూపొందించడం వల్ల, ఏకంగా 90శాతం మంది విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారన్నారు. విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలను తీర్చిదిద్దేందుకు కెరీర్ అవేర్ నెస్ ఫ్లెక్సీలను విద్యాసంస్థల్లో ఏర్పాటు చేయగా అవి ఎంతగానో సక్సెస్ ఇచ్చాయని పేర్కొన్నారు. క్రీడల్లో గిరిజన విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తూ వారిని ప్రోత్సహించటం జరిగిందని సత్ఫలితాలు పాజిటివ్ గా వచ్చాయన్నారు. గిరిజన మ్యూజియంను ఆధునీకరించి, 1.5 లక్షల మంది సందర్శకులను ఆకర్షించేలా తీర్చిదిద్దడమే కాకుండా, 'తెలంగాణ రాష్ట్ర గ్రామీణ పర్యాటక పురస్కారాన్ని' ఢిల్లీ నుంచి రూ.1 కోటి నిధులను అందుకోవటం సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. గిరిజన ఇలవేల్పుల చరిత్రను తెలిపే పుస్తకాన్ని వెలుగులోకి తేవటం కూడా సంతోషకరమన్నారు. గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తూ ప్రారంభించిన 'భద్రగిరి మార్ట్', నేడు గిరిజన కుటుంబాలకు ఆర్థిక భరోసానిచ్చే ప్రధాన వేదికగా మారిందన్నారు. భద్రాచలం శాసనసభ్యులు ఐటీడీఏ యూనిట్ అధికారులు సిబ్బంది సమక్షంలో ఐటీడీఏ పీవో సాధించిన ప్రగతి పోస్టర్ ఆవిష్కరించారు. అందరి సమక్షంలో రెండు సంవత్సరాలు పూర్తి చేసినందున కేక్ కట్ చేసి ఐటిడిఏ పీఓకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, భద్రాచలం సర్పంచ్ పూనేమ్ కృష్ణ, ఇతర శాఖల యూనిటీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెషర్స్ పార్టీలో పాల్గొన్న ప్రభుత్వ విప్...

● ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 29** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రంగాపూర్ గ్రామ సమీపం లోని హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ జూనియర్ కాలేజీలో నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఫెన్స్ అకాడమీ యజమాని రాజ్ కుమార్ , విద్యార్థులు,కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు బీర్ల అయిలయ్య కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఫ్రెషర్స్ పార్టీ అనేది కొత్తగా కళాశాలలో అడుగుపెట్టిన విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే వేదిక అని అన్నారు. విద్యార్థి జీవితం లో క్రమశిక్షణ , కఠోర శ్రమ , సమయపాలన ఎంతో కీలకమని పేర్కొన్నారు. డిఫెన్స్ రంగంలో కెరీర్‌ను ఎంచుకోవడం గొప్ప నిర్ణయ మని , దేశ సేవే పరమోన్నత లక్ష్యంగా భావించి ప్రతి విద్యార్థి ముందుకు సాగాలని సూచించారు. దేశ సరిహద్దులను కాపాడే సైనికుల త్యాగాలు , సేవా భావం ప్రతి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. విద్యార్థులు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యాన్ని కూడా పెంపొందించుకోవాలని , ప్రతి సవాలును ఆత్మ విశ్వాసంతో ఎదుర్కొనేలా తమను తాము తీర్చి దిద్దు కోవాలని సూచించారు. కష్టపడే వారికి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని,లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు నాణ్యమైన విద్య , ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్య క్రమాలను ఆయన వీక్షించి అభినందించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసలు తెలియజేసి , వారి ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల ప్రజా ప్రతినిధులు , నాయకులు కార్యకర్తలు , కళాశాల చైర్మన్ , ప్రిన్సిపాల్ , అధ్యాపకులు , డిఫెన్స్ ట్రైనర్లు , విద్యార్థులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక పట్టణంలో నీలకంఠ షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దుబ్బాక పట్టణంలో నూతనంగా నిర్మించిన నీలకంఠ షాపింగ్ కాంప్లెక్స్‌ను దుబ్బాక శాసనసభ్యులు శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గారు, అనంతరం కాంప్లెక్స్‌లోని వివిధ దుకాణాలను పరిశీలించి యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. దుబ్బాక పట్టణం వాణిజ్యపరంగా రోజురోజుకు అభివృద్ధి చెందడం సంతోషకరమని అన్నారు. ఇటువంటి ఆధునిక వాణిజ్య సముదాయాల ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పట్టణ ఆర్థికాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన నీలకంఠ షాపింగ్ కాంప్లెక్స్ యజమానులు వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించి, వినియోగదారుల విశ్వాసాన్ని పొందాలని ఆకాంక్షిస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య గారు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ శంకు స్థాపన...

- పోల్గొన్న ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 29** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం లో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మండల ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో చేపడుతున్న రహదారి అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసి , నూతనంగా నిర్మించిన రహదారిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గట్టు మైసమ్మ ఆలయం వరకు చేపట్ట నున్న బీటీ రోడ్డు రెన్యూవల్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మార్యాల గ్రామం నుండి బొమ్మలరామారం మండల కేంద్రం వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు రెన్యూవల్ పనులకు అలాగే మాల్యాల గ్రామం నుండి ధర్మరెడ్డి గూడెం గ్రామం వరకు నూతనంగా నిర్మించిన బీటీ రహదారిని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు స్థానిక ప్రజలు , ప్రజా ప్రతి నిధులు , పార్టీ నాయకులు , కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి , శాలువాలతో సత్కరించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.





అనంతరం నిర్వహించిన సమావేశంలో శ్రీ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి , సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు , తాగునీరు , విద్య , వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి మెరుగైన రహదారులు ఎంతో కీలకమని పేర్కొంటూ, నూతనంగా నిర్మిస్తున్న , రెన్యూవల్ చేస్తున్న ఈ రహదారులు పూర్తయితే ప్రజల ప్రయాణం సౌకర్య వంతంగా మారడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా , విద్యార్థులు , ఉద్యోగులు , అత్యవసర సేవలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్య క్రమాలను చేపట్టి ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు , అధికారులు, నాయకులు , కార్యకర్తలు , గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడే 108 కలశలతో మహా జ్యేష్ఠాభిషేక మహోత్సవాలు...

- నెడోక ప్రకటనలో వెల్లడించిన ఆలయ నిర్వాహకులు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 29 :** యాదాద్రి భువనగిరి జిల్లా మానేపల్లి హిల్స్‌పై భూలోక వైకుంఠంగా భక్తుల ఆరాధ నలను అందుకుంటున్న స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జ్యేష్ఠ మాసం , జ్యేష్ఠా నక్షత్రాన్ని పురస్కరించుకుని జూన్ 30 2026 మంగళవారం రోజు ఉదయం 9.00 గంటలకు పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఉత్సవమూర్తులకు 108 కలశములతో జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించ నున్నారు. జ్యేష్ఠ మాసంలో జ్యేష్ఠా నక్షత్ర యోగంలో నిర్వహించే ఈ విశిష్ట సేవలో 108 పవిత్ర కలశాలతో స్వామివారి ఉత్సవమూర్తులకు తిరు మంజనాభిషేకం నిర్వ హించిన అనంతరం ప్రత్యేక అర్చనలు , మంగళహారతి సమర్పించబడుతుంది. ఈ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకునే భక్తులకు సకల గ్రహ దోషాలు , శత్రు బాధలు , దుష్ట శక్తుల ప్రభావాలు తొలగి , ఆయురారోగ్యాలు , ఐశ్వర్యం , సంతాన అభివృద్ధి , అభీష్టసిద్ధి , సర్వ శుభఫలితాలు సిద్ధిస్తా యని ఆగమ , పురాణాలు విశిదీకరిస్తున్నాయి. ఈ సందర్భంగా జ్యేష్ఠాభిషేక సేవలో పాల్గొనదలచిన భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసి స్వామివారి దివ్య అను గ్రహాన్ని పొందాలని స్వర్ణగిరి దేవస్థానం కోరుతోంది.

# గిరిజన నిరుద్యోగయువత ఉచిత నైపుణ్య శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి, మన ప్రజావాణి** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ), భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా పరిధిలోని గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు 3 నుంచి 4 నెలల పాటు వివిధ రంగాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల అర్హులైన గిరిజన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీడీఏ స్కిల్ ట్రైనింగ్ సెంటర్, ఖమ్మంలో వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, బ్యూటీషియన్, గెస్ట్ సర్వీస్ అసోసియేట్ (ఫుడ్ అండ్ బేవరేజ్) లెవల్-4, ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ అసోసియేట్ కోర్సుల్లో శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్, గెస్ట్ సర్వీస్ అసోసియేట్, ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ అసోసియేట్ కోర్సులకు ఎస్ఎస్‌సీ లేదా అంతకంటే పై విద్యార్హత, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సుకు ఇంటర్మీడియట్, బ్యూటీషియన్ కోర్సుకు 8వ తరగతి లేదా అంతకంటే పై విద్యార్హత కలిగిన వారు అర్హులని తెలిపారు. వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, గెస్ట్ సర్వీస్ అసోసియేట్, ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ అసోసియేట్ కోర్సులకు 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు, బ్యూటీషియన్ కోర్సుకు 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కోర్సు వ్యవధి 94 నుంచి 117 రోజుల వరకు ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ సమయం లో ఉచిత భోజనం, వసతి, యూనిఫాం, స్టడీ మెటీరియల్‌తో పాటు శిక్షణ పూర్తయిన అనంతరం సర్టిఫికెట్ అందజేయబడు తుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, విద్యార్హతల ధృవ పత్రాలతో జూలై 1, 2026 ఉదయం 9 గంటలకు రోటరీ నగర్ (పోలీస్ స్టేషన్ ఎదురుగా, ఎస్‌బీఐ బ్యాంక్ పైన) ఉన్న ఐటీడీఏ స్కిల్ ట్రైనింగ్ సెంటర్, ఖమ్మంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 6305802724 నంబర్ నందు సంప్రదించాలని ఉప సంచాలకులు ఆ ప్రకటనలో తెలిపారు.

# కార్మికుల పిల్లల స్కూల్ బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలి

- అర్జీ వన్ జి ఎం కి వినతి పత్రం అందజేత.
- సానుకూలంగా స్పందించిన అర్జీ వన్ జిఎం లలిత్ కుమార్.
- వారం రోజుల్లో పరిష్కరిస్తామని హామీ.
- కార్మిక సంఘం సీఐటీయూ.

**గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి జూన్ 29** రామగుండం సింగరేణి ఏరియా కార్మికుల పిల్లల విద్యా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని గతంలో అందుబాటులో ఉన్న స్కూల్ బస్సు సౌకర్యాన్ని వెంటనే పునరుద్ధరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం రామగుండం అర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ని కార్మిక సంఘం సీఐటీయూ నాయకులు, సింగరేణి కార్మికులతో కలిసి కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజిరెడ్డి



మాట్లాడుతూ...సింగరేణి పరిధిలో తగిన మౌలిక వసతులతో కూడిన ఇంగ్లీష్ మీడియం సీబీఎస్ఈ పాఠశాలలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో 8 ఇంక్లైన్ కాలనీకి చెందిన కార్మికుల పిల్లలు గోదావరిఖనిలోని ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో గతంలో నిర్వహించిన స్కూల్ బస్సు సేవలను నిలిపివేయడం వల్ల కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు,వారి విద్యా హక్కులను దృష్టిలో ఉంచుకుని స్కూల్ బస్సు సౌకర్యాన్ని ఎలాంటి అంతరాయం లేకుండా పునరుద్ధరించాలని సీఐటీయూ నాయకులు జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ని కోరడం జరిగింది. దీనిపై స్పందించిన ఆర్జీ వన్ జనరల్ మేనేజర్,సమస్య తీవ్రతను గుర్తించి వారం రోజుల్లోగా స్కూల్ బస్సు సౌకర్యానికి సంబంధించిన సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తుమ్మల రాజిరెడ్డి తెలిపారు. జీఎం నుంచి సానుకూల స్పందన లభించిన నేపథ్యంలో సింగరేణి కార్మికులు,వారి పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాజిరెడ్డి భరోసా ఇచ్చారు. కార్మికుల పిల్లల విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా సీఐటీయూ నిరంతరం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ వన్ కార్యదర్శి మెండ శ్రీనివాస్, ఆర్జీ టూ కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్,అధ్యక్షుడు బానోత్ వినయ్‌తో పాటు బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు,సింగరేణి కార్మిక నాయకులు,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి...

- వివిధ ప్రాంతాల ప్రజల నుండి 69 అర్జీల స్వీకరణ.
- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 29** వివిధ సమస్యల పై ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలిసి , వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 69 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. అందులో రెవిన్యూ శాఖ 31 , జిల్లా గ్రామీణాభివృది 7 , సర్వే ల్యాండ్ 6 , మున్సి పాలిటీ 6 , వ్యవసాయ 4 , సంక్షేమ శాఖ 3 , ఆర్టీసీ 2 , జిల్లా పరిషత్ 2 , చేనేత , కోపరేట్యివ్ , సమాచార శాఖ , విద్య , బి.సి వెల్ఫర్ , హౌసింగ్ , వైద్య ఆరోగ్య , పంచాయతీ , శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈ ఓ శోభా రాణి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , డి.ఆర్.ఓ జయమ్మ , పిడి హౌసింగ్ అలివేలు , ఆర్డీవో కృష్ణారెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో రైతు ఆశీర్వాద సభ వాయిదా

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ, ప్రజా కార్యక్రమాలను మెచ్చి వరణ దేవుడు కరుణించాడని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. నేడు(30)న చింతకాని మండలం జగన్నాధపురం లో నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ సభా ప్రాంగణాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి డిప్యూటీ సీఎం సోమవారం పరిశీలించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మీడియాతో మాట్లాడాతూ వాతావరణ పరిస్థితులు, వర్షాల కారణంగా ఈ నెల 30న ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్, జగన్నాథపురం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవనున్న రైతు ఆశీర్వాద సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రైతులు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అన్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో సభా ప్రాంగణం పూర్తిగా బురదమయంగా మారిందని, ప్రస్తుత పరిస్థితుల్లో లక్షలాది మంది రైతుల సమక్షంలో సభ నిర్వహించడం సాధ్యం కాదని తెలిపారు. రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రైతుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని సభను వాయిదా వేస్తోందని పేర్కొన్నారు. తొలుత ప్రారంభోత్సవ సభగా నిర్వహించాలని భావించిన ఈ కార్యక్రమాన్ని, ఇప్పుడు రైతు భరోసా పంపిణీ పూర్తయిన అనంతరం మరింత వైభవంగా 'రైతు ఆశీర్వాద సభ' పేరుతో ముగింపు వేడుకగా నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం జిల్లాలో జూలై 3 లేదా 4వ తేదీ వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మరో వారం రోజుల వాతావరణ పరిస్థితులను సమీక్షించి, పరిస్థితులు అనుకూలిస్తే జూలై 6, 7 లేదా 8వ తేదీల్లో సభ నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రైతులు, ప్రజలు ఈ సభపై విశేష ఆసక్తి



చూపుతున్నారని,వాతావరణం అనుకూలించిన వెంటనే నిర్వహించే రైతు ఆశీర్వాద సభ ప్రజలు ఊహించని స్థాయిలో విజయవంతం అవుతుందని డిప్యూటీ సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్షాల కారణంగా చింతకాని మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనాల్సిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేసినట్లు తెలిపారు. రైతుల భద్రత, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. వర్షం అడ్డొచ్చినా రైతు సంక్షేమం ఆగదని, రైతు భరోసా నిధుల విడుదలకు సీఎం సిద్ధంగా ఉన్నారని,మంగళవారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం నిధులను విడుదల చేస్తారని మంత్రి వెల్లడించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసే ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. రైతు భరోసా, రుణమాఫీ అంశాలపై ప్రతిపక్ష నాయకులు అర్థంపర్థం లేని విమర్శలు చేస్తున్నారని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో రైతు బంధు కింద రూ. 72 వేల కోట్లు అందించగా, ప్రజా ప్రభుత్వం కేవలం రెండున్నరేళ్లలోనే రైతు భరోసా ద్వారా రూ. 36 వేల కోట్ల సాయం అందించిందని అన్నారు. యూరియా పంపిణీ కోసం రూపొందించిన యాప్ ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందుతూ ఉన్నాయని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు భరోసా పథకం కింద





కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందని, ఈ పాలనలో తెలంగాణలో రైతు రాజ్యం సాకారమై దేశానికే మార్గదర్శకంగా నిలుస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయ చందర్, డిఆర్డీవో శ్రీరామ్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరా ప్రెషర్ పెంచాలి

- జలమండలి ఈడీ పంకజా వినతిపత్రం అందజేసిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



**మేడిపల్లి జూన్ 29( మన ప్రజావాణి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్, చెంగిచెర్ల డివిజన్లలో తాగునీటి సరఫరా తక్కువ ప్రెషర్‌తో జరుగు తుండటం తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి,తగిన ప్రెషర్‌తో నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జలమండలి ఈడీ పంకజాని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,బొమ్మకు కళ్యాణ్ కుమార్,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి,బింగి జంగయ్య యాదవ్,చీరాల నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం

- నాచారం ఈఎస్ఐ ఆసుపత్రిని సందర్శించిన
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 29 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )**వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు, కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నాచారం ఈఎస్ఐ ఆసుపత్రిని సందర్శించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ సత్యనారాయణ తో మాట్లాడిన ఎమ్మెల్యే, వర్షాకాలంలో సీజనల్ వైరల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలకు, ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతాల నుంచి వచ్చే కార్మికులకు ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక శ్రద్ధతో వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా డాక్టర్లు, సిబ్బంది, అటెండర్లు విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ సేవలందించాలని ఆదేశించారు. ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో మేడల మల్లికార్జున్ గౌడ్ ఈఎస్ఐసీ బోర్డు సభ్యులు వేముల మారయ్య బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా భక్తాంజనేయ స్వామి పునఃప్రతిష్ఠ మహోత్సవం







**ప్రజావాణి,నంగునూరు, జూన్ 29:**నంగునూరు మండల కేంద్రం లోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో పునఃప్రతిష్ఠ మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఆవాహిత దేవతా పూజ, యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసం, పూర్ణాహుతి, ఆశీర్వాదం తదితర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. గ్రామ పురోహితుడు ఆదిరాల సాయినాథ శర్మ, ప్రముఖ వేద పండితుడు జనమంచి సీతారామ శర్మ, పూజారి రామాచారి ఆధ్వర్యంలో అన్ని వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన, నవగ్రహ సహిత ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ట, గోపుర కలశ ప్రతిష్ట, సుబ్రహ్మణ్య స్వామి ప్రతిష్ట వంటి కార్యక్రమాలు వైభవోపేతంగా సాగాయి. అనంతరం నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీర్వాదాలు పొందిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టగా, వేలాదిమంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. మహోత్సవం సందర్భంగా ఆలయం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. భక్తుల ఆంజనేయ నామ స్మరణలు, వేద ఘోషల మధ్య ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో నిండిపోయింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు, యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి, కేవీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల వంశీధరరావు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

# సరైన వర్షాలు కురవడం లేదనిబొమ్మలగుడి శివాలయంలో ఆ పరమశివుడికి అభిషేకం

- పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంటజూన్ 29 (ప్రజావాణి)**

జమ్మికుంట పట్టణంలో ని బొమ్మల గుడి శివాలయంలోఅన్నపూర్ణ సేవాసమితి వారి ఆధ్వర్యంలో వర్షాకాలం దృశ్య సరైన సమయంలో సరైన వర్షాలు కురవడం లేదని నిర్వహించిన ఆ పరమశివుడి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలోని సరైన సమయానికి అవసరమైన వర్షాలు కురవడం లేదని బొమ్మల గుడి శివాలయంలో అన్నపూర్ణ సేవాసమితి రెండు సేవాసమితి వారి మనకు ఏ కష్టం వచ్చినా ముందుగా చెప్పుకునే ఆ పరమశివుడికే అని తెలుపుతూ పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సన్నిధిలో శివ పరాయణం భక్తులు భజనలతో ఆ పరమశివుడి అభిషేకం చేయడం జరిగిందని ఆ పరమశివుడి దయతో జమ్మికుంట పట్టణ పరిధిలోని ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రజలు యావత్ తెలంగాణ ప్రజలు అందరూ సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందా రాజులెంకలపల్లి శరత్.యాంసాని సురేష్ రవీందర్ రెడ్డి రఘు చంద్రమౌళి శ్రీనివాస్ రాజన్న శివశంకర్అన్నపూర్ణ సేవాసమితి వారు మరో రెండు సేవాసమితి వారు ఆలయ అర్చకులు శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు

# జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు సతీసమేతంగా దర్శించుకున్నారు.



**మధిర మన ప్రజావాణి జూన్29**మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు సతీసమేతంగా దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధ్వజస్తంభ ప్రాణప్రతిష్ఠ మహా కుంభాభిషేక మహోత్సవాల్లో వారు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు, అర్చకులు, ఆలయ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.

# పోలీసు కార్యాలయంలో ఆర్.ఓ తాగునీటి ప్లాంట్ ప్రారంభం...

- ప్రారంభించిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 29** యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చే ప్రజలు , పోలీసు అధికారులు సిబ్బందికి స్వచ్ఛమైన , సురక్షితమైన త్రాగునీటిని అందించాలనే ఉద్దేశంతో 500 ఎల్ పి హెచ్ సామర్థ్యం గల ఆర్.ఓ త్రాగునీటి ప్లాంట్‌తో పాటు షెల్టర్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ ఆర్.ఓ. ప్లాంట్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ సోమవారం రోజున ప్రారంభించారు. దివీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత సిఎస్ఆర్ కార్య క్రమంలో భాగంగా రూ. 9.75 లక్షల వ్యయంతో ఈ ప్లాంట్‌ను నిర్మించి జిల్లా పోలీసు శాఖకు అంద జేసింది. ఈ సందర్భంగా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ మాట్లాడుతూ,పోలీసు సిబ్బంది కార్యాల యానికి వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ సదు పాయాన్ని ఏర్పాటు చేసినందుకు దివీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సంక్షేమం కోసం మరిన్ని సంస్థలు తమ సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా ఇలాంటి సేవా కార్య క్రమాలను మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ నూతన ఆర్.ఓ. త్రాగునీటి ప్లాంట్ ద్వారా జిల్లా పోలీసు కార్యాలయం లోని అధికారులు , సిబ్బంది సందర్శకులకు నాణ్యమైన శుద్ధి చేసిన త్రాగునీరు నిరంతరం అందుబాటులో ఉండనుంది. ఈ కార్య క్రమంలలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ లక్ష్మి నారాయణ , సీఐలు , ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది , దివిస్ లాబో?రెటరీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాకరవాయిలో శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం..

- ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సమత ఆధ్వర్యంలో బాధ్యతల స్వీకరణ..





**తిరుమలాయపాలెం,ప్రజా వాణి, జూన్ 29:**తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు. ఖమ్మం జిల్లా దేవాదాయ శాఖ (ఎండోమెంట్స్) ఇన్స్పెక్టర్ సమత ఆధ్వర్యంలో, దేవాలయ ప్రధాన అర్చకులు వినుకొండ రంగనాథ చార్యుల సమక్షంలో నూతన కమిటీ సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ చైర్మన్‌గా గుండాల లింగయ్య, వైస్ చైర్మన్‌గా కొత్తపెల్లి మల్లయ్య, కార్యదర్శిగా కొత్తపెల్లి వెంకటరెడ్డి, సభ్యులుగా గుండెబోయిన శ్రీశైలం, నల్లగట్టు గురువమ్మ బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకారం అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల శ్రేయస్సు, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి మాట్లాడుతూ..శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని అన్నారు. నూతన కమిటీ సభ్యులు పరస్పర సహకారంతో దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు దేవాలయ సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షిస్తూ ఆదర్శవంతమైన పాలన అందించాలని సూచించారు. ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సమత మాట్లాడుతూ, దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా కమిటీ సభ్యులు పారదర్శకంగా వ్యవహరించాలని, దేవాలయ ఆదాయ వ్యయాలను సక్రమంగా నిర్వహిస్తూ భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టాలని సూచించారు. దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు కట్టూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బుద్ధా వంశ కుమార్, గూడూరు వెంకటేశ్వర్లు, మోరపాక నాగయ్య, తవడబోయిన కృష్ణ, నల్లగట్టు చంద్రకిరణ్, నల్లగట్టు మల్సూరు, కొత్తపల్లి రవి, వార్డు సభ్యులు కొత్తపెల్లి ఉషా, కొత్తపెల్లి వసంత, దోనపెల్లి వెంకటేశ్వర్లు, కశ్యప్ప, ఎన్.ఎల్. మూర్తి, మిరియాల నరేష్, కొలిశెట్టి బిక్షం,దాసరి జనార్ధన్, దాసరి రవి, పూర్ణచారి, తార్నాచారి, గుండాల మహేష్, దోనెపల్లి వినోద్, కొత్తపల్లి చిన్న నాగన్న, దండ లింగయ్య, గుంటి సురేష్, మాజీ ఎంపీటీసీ బానోత్ శ్రీనివాస్, కాకరవాయి సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి, సుబ్లేడు సర్పంచ్ స్వాతి సుమన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కొండా లక్ష్మీనరసయ్య, బోర దేవేందర్, కృష్ణ, పల్ల వెంకట్ రెడ్డి, శివశంకర్, జ్యోత్స్న, రేణుక, గంగయ్య, గుండాల వెంకన్న, ప్రభాకర్, ఏనుగంటి లింగయ్యతో పాటు గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కేజీబీవీ పాఠశాలలో పనులను వెంటనే పూర్తి చేయాలి...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 29**కేజీబీవీ పాఠశాలలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి , మంచి ఆహ్లాద కరమైన వాతావరణాన్ని విద్యార్థులకు కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు స్పష్టం చేశారు. సోమవారం రోజు కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ కేజీబివి స్పెషల్ ఆఫీసర్స్ తో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,జిల్లా విద్య శాఖ అధికారి బిక్షపతి తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాఠశాలలల్లో ఇంకా పూర్తికాని పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పెండింగ్‌లో ఉన్న నిర్మాణ , మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థిను లకు పరిశు భ్రమైన , సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసర మైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి రుచికరమైన ఆహారం అందించాలన్నారు. త్రాగునీరు , మరుగుదొడ్లు , విద్యుత్ , కాంపౌండ్ వాల్స్ , పారిశుధ్యం తదితర మౌలిక సదు పాయాలను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించి లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల పరిధిలో వీధి కుక్కలను లేకుండా రాకుండా చర్యలు తీసు కోవాలని అన్నారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా నిర్ణీత గడువు లోగా అన్ని పనులను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. పనులలో అలసత్వం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు ,పాఠశాల ప్రత్యేక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నంగునూరులో భక్తాంజనేయుని ఆశీస్సులు పొందిన ఎంపీ రఘునందన్ రావు

- పునః ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు
- ప్రజల సుఖ శాంతుల కోసం ప్రత్యేక పూజలు



**ప్రజావాణి,నంగునూరు, జూన్ 29:**నంగునూరు మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవం సోమవారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగింది. ఈ మహోత్సవంలో మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎంపీ రఘునందన్ రావుకు గ్రామ పురోహితుడు ఆదిరాల సాయినాథ శర్మ, ప్రముఖ వేద పండితుడు జనమంచి సీతారామ శర్మ, ఆలయ ప్రధాన పూజారి రామాచారి,ఆలయ కమిటీ చైర్మన్ మెతుకు హనుమంత రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, “ఆధ్యాత్మిక సంప్రదాయాలు మన సంస్కృతికి మూల స్తంభాలు. పురాతన దేవాలయాల పునరుద్ధరణ, పునః ప్రతిష్టలు భక్తుల్లో విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తాయి. శ్రీ భక్తాంజనేయ స్వామివారి కృపతో ప్రజలందరూ ఆయురా రోగ్యాలు,సుఖశాంతులు, సిరిసంపదలతో ఉండాలని మనస్ఫూర్తి గా కోరుకుంటున్నాను” అన్నారు. “దేవాలయాలు కేవలం పూజలు జరిగే ప్రదేశాలు మాత్రమే కాదు. సమాజంలో ధార్మిక విలువలు, సామాజిక ఐక్యత, సేవా భావాన్ని పెంపొందించే కేంద్రాలు. ఇలాంటి మహోత్సవాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఆనందదాయకం” అని పేర్కొన్నారు. భక్తాంజనేయ స్వామి కళ్యాణ మండప నిర్మాణానికి పార్లమెంటు నియోజకవర్గం నిధుల నుంచి డబ్బులు మంజూరు చేయిస్తానని చెప్పారు. ప్రాచీన ఆలయ పునః ప్రతిష్ట పునర్నిర్మాణానికి సహకరించిన దాతలు నిర్వహించిన గ్రామస్తుల ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. మహోత్సవ ప్రాంగణం అంతా భక్తి పారవశ్యంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి,బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు చౌడుచర్ల వెంకటరామిరెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా మండల శాఖ అధ్యక్షుడు జీడిపల్లి రజనీకర్ రెడ్డి, బీజేపీ నేతలు గంధం పరమేశ్వర్ రెడ్డి, బూరుగు శ్రీనివాస్, పప్పు సురేందర్ రెడ్డి, అమిరిశెట్టి ప్రవీణ్ కుమార్,పెద్ది లవ కుమార్ రెడ్డి, కోల సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# పలుగ్రామాల్లో లబ్ధిదారుల ఇండ్లకు స్వయంగా వెళ్లి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
- ప్రజల గడపకే సంక్షేమం ప్రజసేవే లక్ష్యం

**జమ్మికుంట జూన్ 29 (ప్రజావాణి)**హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిహుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి రాజపల్లి చెల్పూర్ బొత్తలపల్లి పెద్దపాపయ్యపల్లి కాట్రపల్లి గ్రామాల్లో లబ్ధిదారుల ఇండ్లకు స్వయంగా వెళ్లి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులనుపంపిణీచేశారుఅనారోగ్యం ప్రమాదాలు వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం వారి గడప వద్దకే చేరేలా చేసి బాధిత కుటుంబాలకు ధైర్యం నింపారు ప్రజలు కష్టాల్లో ఉన్న ప్రతి సందర్భంలో అండగా నిలవడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతగా భావిస్తున్నట్లుఎమ్మెల్యేతెలిపారుఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిమాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ మీతోనే ఉంటాను అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తానుప్రజల విశ్వాసమే నాకు బలం వారి సేవ చేయడమే నా బాధ్యత సంక్షేమమే నా లక్ష్యం అని అన్నారుప్రజలకు అవసరమైన ప్రతి సమయంలో అండగా నిలుస్తూ ప్రభుత్వ సంక్షేమాన్ని ప్రతి ఇంటి గడపకు చేర్చడంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధి--సంక్షేమమే ఎజెండాగా ముందుకు సాగుతున్నారుఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండిజావెద్ పి ఏ సి ఎస్.చైర్మన్ కొండాల్ రెడ్డి మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి కే డి సి సి బి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ మాజీ ఎంపీపీ వెంకటేష్ గ్రామ సర్పంచ్లు మాజీ సర్పంచ్లు మరియు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు





# న్యూ లక్ష్మీపురంలో సర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సండ్ర వెంకట వీరయ్య



**మన ప్రజావాణి మధిర ఆర్ సి జూన్ 29**ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామం లోజూన్ 30 స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం ఖమ్మం జిల్లా ఉమ్మడి స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ ఆ గ్రామాన్ని సందర్శించి. సర్ కార్యక్రమాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి తో మాట్లాడుతూ ఎనిమిరేటర్స్ ఫారాలు సక్రమంగా అందించారా లేదా!? అడిగి తెలుసుకున్నారు అదే సందర్భంగా మ్యాపింగు కార్యక్రమాన్ని ఆరా తీశారు కార్యదర్శి తో పాటు ఉన్న బీఆర్ఎస్ బిఎల్ఎ నజీర్ తో మాట్లాడుతూ బిఎల్వోలతో సమన్వయం చేసుకుంటూ గ్రామంలో ఓట్లను ఏ ఒక్కటి పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు అనంతరం వ ల్లాపురం గ్రామములో బీ ఆర్ఎస్ పార్టీ సానుభూతిపరులు ఎన్నేడి నరసింహారావు అన్నపూర్ణమ్మ కుమార్తె కుమారుడు పంచ కట్టు ఓనిల వేడుక కార్యక్రమంలో తాత మధుసూదన్ తో పాటు మాజీ సీనియర్ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆమడల జక్కర్ ఇంటిని సందర్శించారు ఇటీవల వారి కుమారుడు చిన్న ప్రమాదానికి గురికాక వారిని పరామర్శించారు గ్రామంలో కోటేశ్వరావు శ్రీదేవి వారి ఆహ్వానం మేరకు ఇంటికి కూడా వెళ్లారు వీరి వెంట పార్టీ మాజీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాజీ కార్యదర్శి గడ్డం వెంకట్ మాజీ ఎంపీపీ సామినేని సీనియర్ నాయకులు బం కా మల్లయ్య నాయకులు తోట ధర్మారావు బత్తుల వెంకట్రావు బండ్ల వాసు నాన్న బాల కిరణ్ కాసిం సాహెబ్ ఆనందరావు అప్పిరెడ్డి నల్లమోతు నరసింహమూర్తి పలువురు వార్డు సభ్యులు తదితర కార్యకర్తలు నాయకులు వీరి వెంట ఉన్నారుద

# అభివృద్ధితోపాటు ప్రజలకు సంక్షేమ ఫలాలందేలా కృషి చేయాలి...

- సంబంధిత అధికారులకు సూచించిన అదనపు కలెక్టర్ భాస్కరావు.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 29**జిల్లాలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్న అభివృద్ధి కార్య క్రమాలను పూర్తి చేసి , ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. సోమ వారం రోజు కలెక్టర్ సమావేశ మందిరంలో వివిధ అభివృద్ధి కార్య క్రమాల అమలు పై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఇందిరమ్మ గృహాల నిర్మాణ పురోగతి , ఉపాధి హామీ పనుల మంజూరీ మరియు భౌతిక పురోగతి , విలేజ్ ఆర్గనైజేషన్ అసోసియేషన్ భవనాల నిర్మాణం , వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గుంతల తవ్వకం , మొక్కల నాటకం , స్వచ్ఛ భారత్ మిషన్ కింద డ్రెయిన్ ఎండ్ సోక్ పిట్స్ , వ్యక్తిగత మరుగుదొడ్ల ఐ.హెచ్.హెచ్. ఎల్ చెల్లింపులు , జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ఎన్.ఎఫ్.బి.ఎస్ , పిఎంకెఎస్వై 2.0 తదితర అంశాల పై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు.అదనపు కలెక్టర్ శాఖల వారీగా పురోగతిని పరిశీలిస్తూ , ప్రతి కార్య క్రమంలో లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని , క్షేత్రస్థాయిలో నిరంతర పర్య వేక్షణతో పనులను వేగ వంతం చేయాలని సూచించారు. జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ జూలై 1 నుండి ప్రారంభ మయ్యే వీబీజీ రామ్ జి కార్యక్రమానికి సంబంధించి ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయి లో అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ పథకాల సేవలు ప్రజలకు సకాలంలో , సమర్థవంతంగా అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి , హౌసింగ్ పీడీ అలివేలు , ఎంఎస్వోలు , డిప్యూటీ ఈఈలు , ఎంపీడీవోలు , ఏఈఈ (పంచాయతీరాజ్) , డీఎల్పీఓలు , ఎంపీఓలు , ఏపీఓలు , హౌసింగ్ శాఖ అధికారులు , జిల్లా స్థాయి అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో రోజుకు 1,200 మందికి ఓపీ సేవలు

- సూపరింటెండెంట్ డా. శ్రీధర్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 29:** పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ప్రతిరోజూ సుమారు 1,200 మంది వరకు ఓపీ సేవలను వినియోగించ ుకుంటున్నారని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్ తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సీజనల్ వ్యాధుల నివారణకు తాగునీటిని తప్పనిసరిగా మరిగించి లేదా శుద్ధి చేసి తాగాలని, బయట ఆహారం మరియు కలుషితమైన ఆహార పదార్థాలను తీసుకోవద్దని సూచించారు. భోజనం చేసే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల వివరాలను వెల్లడించారు. గైనకాలజీ విభాగంలో 9 ప్రసవాలు, 1 ట్యూబెక్టమీ, 1 సల్పింజెక్టమీ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అలాగే ఆర్థోపెడిక్ విభాగంలో 6 శస్త్రచికిత్సలు, జనరల్ సర్జరీ విభాగంలో 2 శస్త్రచికిత్సలు, ఆప్తమాలజీ (కంటి) విభాగంలో 3 శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఆసుపత్రికి అందుబాటులోకి వచ్చిన ఆధునిక వైద్య పరికరాల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. జిల్లా ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా ఆసుపత్రి రూమ్ నెం.16లో తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. ఆసుపత్రి సేవలకు సంబంధించిన ఫిర్యాదులు, సూచనలు లేదా ఆరోగ్య సమస్యలపై ప్రజలు నేరుగా సంప్రదించవచ్చని, ఫోన్ ద్వారా కూడా ఎప్పుడైనా స్పందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# రైతులకు అందుబాటులో పెట్రోల్ బంక్ -- అభివృద్ధి పనులకు శ్రీకారం

- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరామణారావు




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 29**సుల్తానాబాద్, రైతుల సౌకర్యార్థం నీరుకుల గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కన్స్యూమర్ ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్, డీజిల్ బంక్)ను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సోమవారం ప్రారంభించారు. సహకార వారోత్సవాల సందర్భంగా గ్రామంలో సుమారు రూ.30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ప్రారంభోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముందు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ, నియోజకవర్గంలోని 14 సహకార సంఘాల్లో 11 సంఘాలను ఏకం చేసి ఎలిగేడు మండల శివారులో 15 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాముల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విత్తన శుద్ధి కేంద్రంగా సుల్తానాబాద్ సహకార సంఘం ఎంపిక కావడం గర్వకారణమన్నారు.గత ప్రభుత్వ హయాంలో 7 వేల మెట్రిక్ టన్నుల గోదాములు మాత్రమే నిర్మించగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 20 వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణ పనులు ప్రారంభించామని, మరో 14 వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. రాబోయే రెండేళ్లలో నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మెట్రిక్ టన్నులకుపైగా గోదాముల నిర్మాణానికి కృషి చేస్తామని చెప్పారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, గర్రెపల్లి--భూపతిపూర్ గ్రామాల శివారులో మహిళల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.నీరుకుల, కోమండ్లపల్లి, రంగంపల్లి, వేగురుపల్లి గ్రామాల ప్రజలకు ఈ పెట్రోల్ బంక్ ఎంతో ఉపయోగకరంగాఎ ఉంటుందన్నారు. గర్రెపల్లి నుంచి కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.100 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.నీరుకుల గ్రామ ప్రజల కోరిక మేరకు రెండు నెలల్లో మానేరు వాగు నుంచి తాగునీటి సరఫరా అందించేందుకు కృషి చేస్తానని, అలాగే ఈ ప్రాంత ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్, ఏఎంసీ చైర్మన్ ప్రకాశ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, డీసీవో శ్రీమాల, ఉపసర్పంచ్ సతీష్, సీఈవో బూర్గు సంతోష్ కుమార్, మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముత్తారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కసర్పంచ్ లంజపల్లి మమత




**మన ప్రజావాణి మధిర ఆర్ సి జూన్ 29:**ముదిగొండ మండలం ముత్తారంలో నారపొంగు రమేష్ కి చెందిన ఇందిరమ్మ ఇంటి వద్ద కొబ్బరికాయ కొట్టి గృహ ప్రవేశం చేసి, సర్పంచ్ లంజపల్లి మమత ఇంటి వద్ద ఏర్పాటుచేసిన తేనేటి విందులో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క... కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,సుడా చైర్మన్ దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపూడి బుచ్చి రామయ్య, మల్లెల అజయ్, సర్పంచ్ లంజపల్లి మమత, గ్రామ శాఖ అధ్యక్షుడు లంజపల్లి బుచ్చయ్య...

# మంథని-ఎక్లాస్పూర్ రహదారిపై రోడ్డు ప్రమాదం

- ముగ్గురికి తీవ్ర గాయాలు



**మంథని నియోజక వర్గం, జూన్ 29, ప్రజావాణి:** మంథని-ఎక్లాస్పూర్ ప్రధాన రహదారిపై సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. అదుపుతప్పిన ఓ ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న మరో రెండు ద్విచక్ర వాహనాలను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.ప్రమాదంలో ఇబ్బని ప్రవీణ్ కుడి కాలుకు, మాచిడి ఉమామహేష్ కాలికి, గాదం రవి కుడి కాలి పాదానికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే మంథని 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈ ఎన్ టి) నిమ్మతి శ్రీనివాస్, పైలట్ హబీబ్ సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని మంథని సామాజిక ఆసుపత్రికి తరలించారు.ప్రమాద సమయంలో వేగంగా స్పందించి బాధితుల ప్రాణాలను కాపాడేందుకు కృషి చేసిన 108 సిబ్బందిని ఆసుపత్రి వైద్యులు, స్థానికులు అభినందించారు.

# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

- బోడుప్పల్--చెంగిచెర్ల రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలి -- కొత్త వాటర్ లైన్లు,వాటర్ జంక్షన్లు ఏర్పాటు చేయాలి
- జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్




**మేడిపల్లి జూన్ 29( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్--చెంగిచెర్ల ప్రాంత అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జోనల్ కమిషనర్ రాధికా గుప్తా కు బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోడుప్పల్ --చెంగిచెర్ల రహదారి విస్తరణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని,అలాగే తాగునీటి సరఫరా ప్రెషర్‌ను పెంచ డంతో పాటు కొత్త వాటర్ లైన్లు,కొత్త వాటర్ జంక్షన్ల ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ప్రజలకు మెరుగైన రహదారులు, నిరంతర తాగునీటి సరఫరా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా బలోపేతమైన నీటి పంపిణీ వ్యవస్థ అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,బొమ్మకు కళ్యాణ్ కుమార్,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి,బింగి జంగయ్య యాదవ్,చీరాల నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ పోస్టులతో ప్రజా ప్రశాంతతకు భంగం.. వ్యక్తిపై ,బైండోవర్ చర్య



ప్రజావాణి,మద్దూరు, జూన్ 29: శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా పదేపదే వాట్సాప్‌లో పోస్టులు పెడుతూ గ్రామంలో ప్రజా ప్రశాంతతకు విఘాతం కలిగిస్తున్నాడనే ఆరోపణలతో గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన సుంకోజు శ్రీశైలంపై పోలీసులు బైండోవర్ చర్యలు చేపట్టారు.మద్దూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ అసిఫ్ ఆధ్వర్యంలో అతడిని మద్దూరు తహశీల్దార్ ఏ.జి. రహీం ఎదుట హాజరుపరిచి, భవిష్యత్తులో మంచి ప్రవర్తనతో ఉండాలని, ప్రజా ప్రశాంతతకు భంగం కలిగించే చర్యలకు పాల్పడబోనని బైండోవర్ చేయించారు.ప్రజలు సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని,శాంతిభద్రతలకు భంగం కలిగించే పోస్టులు లేదా సందేశాలను ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## చేగుంట మండలంలో అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి..







ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలంలోని వడియారం గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవంలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ ఆశీర్వచనాలు అందించగా,ఆలయ అభివృద్ధి, గ్రామ ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సుభిక్షం కోసం అమ్మవారిని ప్రార్థించారు.అనంతరం చేగుంట మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరుగుతున్న 21వ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలు అందించగా,ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు..

## ఓటరు జాబితాపై ప్రజల్లో అపోహలు తొలగించాలి

- టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్




ఆర్మూర్ టౌన్, జూన్ 29 (మన సమగ్ర ప్రజావాణి): నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట మండలంలో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-- ఎస్ఐఆర్)పై బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) అవగాహన సదస్సులో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు నమోదు కావడంతో పాటు అనర్హుల పేర్లు తొలగించేలా బీఎల్ఏలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ, ఓటర్లలో ఎలాంటి అపోహలు తలెత్తకుండా చూడాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్న ఆయన, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో బీఎల్ఏలు చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయడంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి, మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, నాయకులు వినయ్ రెడ్డి, తాహెర్ బిన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేద్దాం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుచ్చయ్య







మన ప్రజావాణి మధిర ఆర్ సి జోన్ 29జూన్ 30వ తేదీన జరగబోయే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో ముదిగొండ మండలం కట్టకూరు గ్రామంకాంగ్రెస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుచ్చయ్య, జోన్ ఇన్‌చార్జ్ పసుపులేటి దేవేంద్రం, ధర్మానాయక్, కోడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బుచ్చయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం, మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అలాగే కట్టకూరు గ్రామ ప్రజలందరూ జూన్ 30న జరిగే రైతు ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బీసీల ఆత్మగౌరవ భవనాల కోసం కేటాయించిన భూములు

- వెంటనే బీసీ కులాలకు అప్పగించాలి డా. వై. శివ ముదిరాజ్
- బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 29 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )తెలంగాణలో 2018లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కోకాపేట్, ఉప్పల్ భగాయత్ ప్రాంతాల్లో వివిధ బీసీ కులాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణం కోసం కేటాయించిన భూములను వెంటనే ఆయా కులాలకు అప్పగించాలని, ఆ భూములను అక్రమ కట్టడాలు,లీజులు లేదా ఇతర ప్రయోజనాలకు వినియోగించకుండా ప్రభుత్వం రక్షించాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్క్ వద్ద డాక్టర్ వై. శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు బీసీ సంఘాల నాయకులు పాల్గొని ప్రభుత్వాన్ని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.వక్తలు మాట్లాడుతూ, బీసీల ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిర్మించాల్సిన భవనాలు ఇప్పటికీ అమలుకు నోచుకోకపోవడం బాధాకరమన్నారు. కేటాయించిన భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర అవసరాలకు మళ్లించకుండా, ఆయా కుల సంఘాలకు అధికారికంగా అప్పగించి ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు.

ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ బీసీ కులాలకు కేటాయించిన భూములను బీసీ కుల సంఘాలకు తక్షణమే అప్పగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫీజు



రీయింబర్స్మెంట్ రిలీజ్ చేసి విద్యార్థుల సర్టిఫికెట్స్ సమస్యలను తీర్చాలని అన్నారు. బీసీల కేటాయించిన భూముల్లో బీసీ విద్యార్థుల అవసరాలకు తగిన విధంగా భవనాలు నిర్మించాలని అన్నారు.అలాగే ఆ భవనాల్లో బీసీ విద్యార్థుల సంక్షేమం, పోటీ పరీక్షల శిక్షణ, గ్రంథాలయాలు, హాస్టళ్లు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, ఉపాధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. బీసీల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి ఈ భవనాలు కేంద్రాలుగా మారేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు సాయన్న ముదిరాజ్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మేదరి మహేంద్ర సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు కొంటు ముకుందం, బీసీ ఐక్యవేదిక మరియు మేదరి మహేంద్ర సంఘం యువజన అధ్యక్షులు కొంటు సుమన్, బీసీ ఐక్యవేదిక ముఖ్య సలహాదారు పట్లూరి కృష్ణమోహన్, బీసీ ఐక్యవేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారి, యాదవ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గంగుల మధు యాదవ్, మల్లేష్ యాదవ్, మున్నూరు కాపు సంఘం ఆత్మగౌరవ మహాధర్నా సేన రాష్ట్ర కన్వీనర్ ఉగ్గె శ్రీనివాస్ పటేల్, శ్రీకాంత్ పటేల్, సోమేష్ పటేల్, పత్తి అనిల్ పటేల్, అమర శ్యామ్ పటేల్, తోట పటేల్, యాదగిరి పటేల్, కురుమ మహేష్, వడ్డెర యాదయ్య, సురేష్ గౌడ్, విజయ్ శాలివాహన, సంధ రాము ముదిరాజ్, కావ్యా ముదిరాజ్, ఎనిగల మహేష్ ముదిరాజ్, అంజి ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.ప్రధాన డిమాండ్లు కోకాపేట్, ఉప్పల్ భగాయత్‌లో బీసీలకు కేటాయించిన భూములను వెంటనే సంబంధిత కుల సంఘాలకు అప్పగించాలిలి కేటాయించిన భూములను అక్రమ నిర్మాణాలు, లీజులు లేదా ఇతర అవసరాలకు మళ్లించకుండా ప్రభుత్వం రక్షించాలి బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి తక్షణమే నిధులు విడుదల చేయాలి.

బీసీ విద్యార్థుల సంక్షేమం, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కోసం ఈ భవనాలను అభివృద్ధిబీ కేంద్రాలుగా తీర్చిదిద్దాలి బీసీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి సామాజిక న్యాయం చేయాలి.

## పెద్దపల్లిలో బీసీల ఆత్మీయ సమావేశం

- బీసీ కులగణన చేపట్టాలని జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 29:దేశవ్యాప్తంగా బీసీ కులగణనను తక్షణమే చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. పెద్దపల్లిలోని వైశ్య భవన్‌లో సోమవారం నిర్వహించిన బీసీల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీలకు సామాజిక, రాజకీయ న్యాయం జరగాలంటే కులగణన అత్యవసరమని అన్నారు. బీసీలందరూ రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.సమావేశంలో పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్‌పర్సన్ దాసరి ఉష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీసీ భవన్ నిర్మించాలని కోరారు. ఈ అంశంపై సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు.అనంతరం బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా నల్లవెల్లి శంకర్‌ను





ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, బీసీ విద్యార్థి జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ గంట రాములు, మాజీ ఫిషరీస్ చైర్మన్ చేతి ధర్మయ్య, రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాము, మాజీ కౌన్సిలర్ భిక్షపతి, మాజీ ఎంపీటీసీ సంపత్, బీసీ కన్వీనర్ నోముల శ్రీధర్, జేఏసీ వైస్ చైర్మన్ కొండ సతీష్, మహిళా కన్వీనర్ సిరవేణి స్వప్న, మహిళా జిల్లా అధ్యక్షురాలు మండే లక్ష్మి, నాగమణి, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు ఆసరి రాజయ్య, పెద్దపల్లి మండల అధ్యక్షుడు కలవేన రవి, ధర్మారం మండల అధ్యక్షుడు చాగంటి కొండయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొద్దుపల్లి, పెద్దపల్లి బీసీ ఇన్‌చార్జ్ రమేష్, లక్ష్మణ్, బుగ్గ రామస్వామి, ప్రధాన కార్యదర్శి కాల్వ రమేష్, పోల్దాసరి సాయికుమార్, సదానందం, అబ్దుల్ మాలిక్, రవీందర్, బీరం రవి, అశోక్, జి. రమేష్, కన్నం శ్రావణ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్టు రిమాండ్ కు తరలించిన పోలీసులు

- మడిపల్లి హత్య కేసు వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు కేసులో అరెస్టైన నిందితుడిని మీడియా ముందు హాజరుపరిచిన దృశ్యం
- ఇనుప రాడ్ రక్తపు మరకలున్న దుస్తులుసెల్‌ఫోన్ బైక్ స్వాధీనం
- జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్లో హుజురాబాద్ ఏసిపి మాధవి సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపిన వివరాల

జమ్మికుంట జూన్ 29 (ప్రజావాణి) కరీంనగర్.జిల్లా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారుసోమవారం ఉదయం మడిపల్లి గ్రామానికి చెందిన గంగారపు మహేష్ (40)ను అదుపులోకి తీసుకుని విచారించగా కేసుకు సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారుజమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హుజురాబాద్ ఏసిపి మాధవి సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారంతన వ్యవసాయ భూమి



సమీపంలో కౌలుకు వ్యవసాయం చేస్తున్న ఓ వివాహిత మహిళతో తనకు పరిచయం ఏర్పడిందని నిందితుడు విచారణలో తెలిపాడు. గతంలో ఆ మహిళకు సంబంధించిన ఓ కేసు నేపథ్యంలో మృతుడు పైతరి మొగిలితో తనకు విభేదాలు ఏర్పడ్డాయని జైలు నుంచి విడుదలైన అనంతరం మృతుడు తనను తరచూ అవమానించడంతో పాటు దూషించేవాడని చెప్పినట్లు పోలీసులు పేర్కొన్నారు.ఈ కారణాలతో కక్ష పెంచుకుని హత్యకు పాల్పడాలని నిర్ణయించుకున్నట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిపారుఈ నెల 27న పీర్ల పండుగ సందర్భంగా గ్రామానికి వచ్చిన మృతుడిని గమనించిన నిందితుడు ముందుగా యూట్యూబ్‌లో పలు అంశాలపై శోధనలు చేసిన అనంతరం ఇంటి నుంచి ఇనుప రాడ్ తీసుకుని గ్రామ శివారులో వేచి ఉన్నట్లు పోలీసులు తెలిపారుఅదే రోజు రాత్రి సుమారు 11.45 గంటలకు అంకుశాపూర్ రోడ్డుపై



సైకిల్‌పై వెళ్తున్న మృతుడిపై వెనుక నుంచి ఇనుప రాడ్‌తో దాడి చేసి అనంతరం పలుమార్లు కొట్టి హత్య చేసినట్లు విచారణలో నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారుఘటన అనంతరం హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్‌ను వ్యవసాయ బావి సమీపంలో పడేసి ఇంటికి వెళ్లి దుస్తులు మార్చుకున్నట్లు పేర్కొన్నారునిందితుడు చూపిన ఆధారాల మేరకు పోలీసులు హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్ రక్తపు మరకలున్న లుంగీ నలుపు రంగు ఫుల్ హ్యాండ్స్ టీ-షర్ట్ యూట్యూబ్ శోధనలకు ఉపయోగించిన మోటరోలా ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ అలాగే ఘటనలో ఉపయోగించిన హీరో ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్ (టీఎస్-02-ఎఫ్ జి-3054)ను స్వాధీనం చేసుకున్నారుఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు

## భరత్ చంద్ర పాఠశాల ఘటనపై హిందూ సంఘాల భారీ ర్యాలీ

- ఏసీపీ, ఎంఈఓలకు వినతిపత్రాలు అందజేసిన బీజేపీ నాయకులు

ఆర్మూర్ టౌన్, జూన్ 29 (మన సమగ్ర ప్రజావాణి) :ఆర్మూర్ పట్టణంలోని భరత్ చంద్ర ప్రైవేట్ పాఠశాలలో జరిగిన ఘటనకు నిరసనగా సోమవారం హిందూ సంఘాల ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, భారతీయ జనతా పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో హిందూ విద్యార్థులకు ఉర్దూ బోధించడంతో పాటు నమాజ్ విధానాన్ని నేర్పుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ ఆందోళన చేపట్టినట్లు వారు తెలిపారు.ర్యాలీలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులచారి, పార్టీ నాయకులు, హిందూ సంఘాల ప్రతినిధులు ఆర్మూర్ ఏసీపీ, మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)లకు వినతిపత్రాలు



అందజేశారు. సంబంధిత ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పాఠశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ర్యాలీ సందర్భంగా పోలీసులు నిరసనకారులను అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం నిరసనకారులు పెద్ద సంఖ్యలో ఏసీపీ కార్యాలయం వద్దకు చేరుకుని నినాదాలు చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, హిందూ సంఘాల ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

● చాడ వెంకట్ రెడ్డి సి పి ఐ జాతియా అధ్యక్షుడు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 29**జూలై 1న కలెక్టరేట్ల ముట్టడిని విజయవంతం చేయాలి: సీపీఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని సీపీఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) పెద్దపల్లి మండల సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, స్థలం ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను, స్థలం లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకవైపు పేదలకు ఇళ్లు ఇస్తామని ప్రకటిస్తూ, మరోవైపు వరంగల్‌లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలను బలవంతంగా తొలగించడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలకు ఇళ్ల మంజూరు కోసం సీపీఐ ఆధ్వర్యంలో జూలై 1న అన్ని కలెక్టరేట్ల వద్ద ముట్టడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. అంతర్జాతీయ అంశాల్లో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, ఇరాన్--అమెరికా ఉద్రిక్తతల విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ సమర్థవంతంగా వ్యవహరించలేదని అన్నారు. తెలంగాణలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బెంగాల్ తరహాలో ఎస్ఐఆర్ నిర్వహిస్తామని కొందరు బీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు.దేశంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా త్వరలో సీపీఐతో పాటు వామపక్ష పార్టీలు సంయుక్తంగా ఉద్యమాలు చేపడతాయని తెలిపారు.అనంతరం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై పెద్దపల్లి మండల అధ్యక్షుడు రమేష్ వినతిపత్రం అందజేయగా, సంబంధిత మంత్రులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చాడ వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి సునీల్, సీపీఐ కార్పొరేటర్ మార్కాపూర్ సూర్య, పెద్దపల్లి మండల, పట్టణ కార్యదర్శులు రమేష్, నవీన్, కల్లేపల్లి రవి, జింక విఠల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు బాలసాని లెనిన్, జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని గడువులోపు పూర్తి చేయాలి

● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుధర్శన్ రెడ్డి

**భద్రాచలం/మన ప్రజావాణి (జూన్ 29):** ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం--2026లో భాగంగా ఓటరు వివరాల సేకరణ (ఎన్యూమరేషన్) ఫారాల పంపిణీని నిర్ణీత గడువులోపు పూర్తి చేసి, ప్రతి అర్హత కలిగిన ఓటరికి ఫారం అందేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుధర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు హైదరాబాద్ నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించి, పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు పినపాక నియోజకవర్గం ఎన్నికల అధికారి, ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాలు నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు వివరాల సేకరణ (ఎన్యూమరేషన్) ఫారాలను బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) మాత్రమే ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనధికార వ్యక్తులతో ఫారాల పంపిణీ చేపట్టరాదని ఆదేశించారు. ప్రతి బీఎల్‌వో తన పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి అర్హత కలిగిన ఓటర్లకు ఫారాలను అందజేయడంతో పాటు, వాటిని సక్రమంగా నింపి నిర్ణీత గడువులోపు సమర్పించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఫారాలను సమర్పించిన ఓటర్ల వివరాలనే ముసాయిదా ఓటరు జాబితాలో కొనసాగిస్తామని, అందువల్ల ప్రతి




అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా తన ఫారాన్ని సమర్పించేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

అనంతరం పినపాక నియోజకవర్గం ఎన్నికల అధికారి బి.రాహుల్ అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. బూర్గంపాడు మండలంలో సారపాక, 211, 216, 274, 235, మణుగూరు మండలంలో 22, 82, 94, 106, 141, 190, అశ్వాపురం మండలంలో 160,163,166,169 ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ శాతం చాలావరకు తగ్గిందని బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటరు వివరాల సేకరణ (ఎన్యూమరేషన్) ఫారాలను పంపిణీ చేయడంతో



పాటు, నిర్ణీత గడువులోపు వాటిని తిరిగి సేకరించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫారాల పంపిణీ స్వీకరణ ప్రక్రియపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, అర్హత కలిగిన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని నిబంధనలకు అనుగుణంగా, ఎలాంటి లోపాలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను పిఓ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, పివిటిజి అధికారి గన్యా, తహసిల్దార్లు నరేష్, రామకృష్ణ , సూర్య ప్రకాష్, ఎలక్షన్ డిటి అనూష, ఆర్ఐ లీలావతి శాఖ సిబ్బంది, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల్లో ఇరుక్కుకొన్న బొడ్డపాడు వయా హైవే రోడ్డు పనులు .?

■ రెండు కిలోమీటర్లు దూరము.
■ రెండేళ్లు పూర్తి అయినా పూర్తికాని బొడ్డపాడు రోడ్డు పనులు ..
■ దశాబ్దాలు గడిచిన ముగియని యాపోటు రోడ్డు పనులు
■ రెండేళ్లు కిందట రాళ్ళు వేసారు ఆపేసారు..

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లోని పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో నీ రోడ్డు పనులు రెండేళ్ళ కిందట పనులు ప్రాంబించారు.. బొడ్డపాడు వయా యాపోటు రోడ్డు పనులు రెండేళ్ళ క్రితం ధాటిని పనులు పూర్తి కాక పోవడము తో రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.నిజానికి విప్లవ గడ్డ బొడ్డపాడు గ్రామము రోడ్డు పనులు కోసము ఇక్కడ ప్రజలు పాలక వర్గాల వద్ద కు వెళ్లి రోడ్డు సమస్య పరిష్కారము చేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.. అయితే కొత్తగా వచ్చిన కూటమి సర్కారు స్పందించి ముందుకు




వచ్చి రోడ్డు పనులు చేపట్టారు .అయితే మట్టిపై రాళ్ళు వేసారు..రెండేళ్లు పూర్తి అయినా ఇక్కడి రోడ్లు పనులు పూర్తి కావడము లేదు.. దీంతో ఇక్కడి ప్రజలు,రైతులు తీవ్ర ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు.. అప్పటి కైన అధికారులు జోక్యం చేసుకొని రోడ్డు పనులు పూర్తి చేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..





# అభివృద్ధికి ఆమడ దూరం ఇంటిగ్రేటెడ్ హాస్టల్

■ మౌలిక వసతుల కల్పనలో గత ప్రభుత్వం విఫలం
■ విద్యార్థుల పడకగదులకు, డోర్లు కిటికీలు ఫ్యాన్లు లైట్లు కరువు
■ ప్రస్తుత ప్రభుత్వమైన దృష్టిసరించాలని విద్యార్థుల విన్నపం

**తొర్రూర్ జూన్ 29** స్థానిక పట్టణ కేంద్రంలో గత 15 ఏళ్ల క్రితం ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, ఉన్న ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. 2014లో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కూడా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న తీరుగా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ పరిస్థితి ఉండడం చర్చనీ అంశంగా మారింది. నూతన రాష్ట్రం వచ్చి కూడా 10 ఏండ్లు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం కూడా ఎలాంటి మౌలిక వసతులు కూడా కల్పించకుండా, దాటవేసింది. దీని మూలంగా విద్యార్థుల యొక్క పడకగదులకు, తలుపులు కిటికీలు లైట్లు , ఫ్యాన్లు,కనీస మౌలిక వసతులు కూడా కరువడం విశేషం.

గత ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణం




గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగానే ఈ స్థితి నెలకొందని స్థానికులు చెప్పుకొస్తున్నారు. ఇలాంటి ప్రభుత్వ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందినవారు అయినా కూడా దీనిని గత ప్రభుత్వం గుర్తించకుండా నిర్లక్ష్యం చేస్తూ, హాస్టల్ విద్యార్థుల యొక్క పరిస్థితి "దినదినగండం నూరేళ్లు ఆయుష్ "అన్న చందంగా మార్చింది. దీని మూలంగా, విద్యార్థులు రాత్రి వేళలో నిద్రించాలన్న తలుపులు కిటికీలు లేకపోవడంతో, క్రిములు కీటకాలు వారి యొక్క పడకగదుల్లో కి ప్రవేశిస్తున్నాయని విద్యార్థులు గత పాలకులకు చెప్పుకున్న ఫలితం శూన్యం. క్రిమి కీటకాలు వారి గదిలోకి రావడం ప్రమాద సూచికలను, తలపిస్తున్న పట్టించుకున్న నాధుడే లేదు, రాత్రి వేళలో విద్యార్థులు చదువుకోవాలన్న, ఆరు బైటికి వెళ్లాలన్న చిమ్మ చీకటి ఉండడంతో, చీడపీడల ప్రమాదానికి గురికావాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్థానిక మంత్రి ఉన్నప్పటికీ, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ పరిస్థితి మెరుగు పడలేదని, విద్యార్థులు పేర్కొంటున్నారు. కావున ప్రస్తుత ప్రభుత్వం అయినా ఇంటిగ్రేటెడ్ హాస్టల్ పై దృష్టిసరించి, మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# భూపతిపూర్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో

● మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 29:** సుల్తానాబాద్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ భూ నీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.అనంతరం దాసరి మనోహర్ రెడ్డి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సందీప్ రావు, కనకం శంకర్, పోచంపల్లి స్వామి, ఓదెలు, లింగమూర్తి, రాజు, కార్తీక్, పోచంపల్లి మల్లయ్య, కనకయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# బోయకొండలో గుర్తుతెలియని వృద్ధుడి మృతి.. పోలీసుల ఆధ్వర్యంలో అంత్యక్రియలు

**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 29**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయ సమీపంలోని చిల్డ్రన్స్ పార్క్ వద్ద సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. సుమారు 70 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వృద్ధుడు శూలం సమీపంలో పడిపోయి మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు.సమాచారం అందుకున్న చౌడేపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక దిగువపల్లి గ్రామ పంచాయతీ అధికారులకు సమాచారం అందించారు. మృతుడు అనాథగా



ఉండడంతో, చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేసిన అనంతరం బోయకొండ దేవిరెడ్డి చెరువు కాలువ గట్టు వద్ద అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని చౌడేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై చిన్నారెడ్డప్ప ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది సమన్వయంతో నిర్వహించారు. మృతుడి వివరాలు తెలియరాకపోవడంతో పోలీసులు గుర్తింపు కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం.ఈ ఘటన అనాథ మృతదేహానికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిన పోలీసు సిబ్బందిని స్థానికులు అభినందించారు.

# చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి:

● కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 29:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేవెళ్లలో ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లోని హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ డిమాండ్ చేశారు.సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రకటించిన అన్ని సంక్షేమ హామీలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. భూమి పంపిణీ, విద్య, ఉపాధి అవకాశాలు, గృహాల కల్పన, ఉపకార వేతనాలు, రిజర్వేషన్ల అమలు, ఎస్సీ, ఎస్టీలపై అఘాయిత్యాల నిరోధక చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం వంటి అంశాల్లో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ చేపట్టాలని సూచించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడం సమంజసం కాదని, ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను ప్రభుత్వం వెంటనే పూర్తి స్థాయిలో అమలు చేయాలని, లేనిపక్షంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని కల్లెపల్లి అశోక్ హెచ్చరించారు.

# పౌర్ణమి సందర్భంగా బోయకొండ గంగమ్మ ఆలయంలో చండీ హోమం


**మన ప్రజావాణి చౌడేపల్లి జూన్ 29:**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం దిగువపల్లి గ్రామంలో వెలసిన ప్రముఖ శక్తి క్షేత్రం శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా చండీ హోమాన్ని వైభవంగా నిర్వహించారు .అమ్మవారి అనుగ్రహం కోసం, అభీష్ట సిద్ధి కలగాలని ఆకాంక్షిస్తూ ఇద్దరు దంపతులు చండీ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య హోమ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో సాగింది.హోమ కార్యక్రమం అనంతరం దేవస్థాన ఉప కమిషనర్ ఉ కార్యనిర్వహణాధి కారి జె. ఏకాంబరం దంపతులకు శ్రీ బోయకొండ గంగమ్మ అమ్మవారి ప్రత్యేక దర్శనం





కల్పించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.పౌర్ణమి సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో ఆధ్యాత్మిక శోభ నెలకొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# శ్రీకృష్ణుడు సంచరించిన పుణ్యక్షేత్రాలు- సప్త మోక్ష ధామాల విశేషాలివే!



మన సంప్రదాయం ప్రకారం దేవాలయ సందర్శన అనేది కేవలం పూజలు, ప్రార్థనలకు మాత్రమే పరిమితం కాదు. ఇది మన సంస్కృతి, ఆధ్యాత్మికత, శాస్త్రీయత మరియు మానసిక ప్రశాంతతకు ప్రతీకగా నిలుస్తుంది. మహాభారతంలో పాండవులు, రామాయణంలో శ్రీరాముడు, పరశురాముడు, బలరాముడు వంటి గొప్ప గొప్ప పురాణ పురుషులు కూడా పవిత్ర క్షేత్రాలను, ఆలయాలను సందర్శించి తీర్థయాత్రల ఆవశ్యకతను మానవాళికి తెలియజేసారు. ఈ క్రమంలో ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు సంచరించిన పుణ్య ప్రదేశాలు సప్త మోక్ష ధామాలుగా విరాజిల్లుతున్నాయి. హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు శ్రీకృష్ణుడు సంచరించిన ఈ 7 క్షేత్రాలు దర్శించాలని పురాణాలు చెబుతున్నాయి. శ్రీకృష్ణుడు నడయాడిన పుణ్య ప్రదేశాలు నేటి మోక్ష ధామాలుశ్రీకృష్ణుడు తాను జన్మించిన దగ్గర నుంచి అవతార పరిసమాప్తి చెందే వరకు సంచరించిన ప్రదేశాలు నేడు పుణ్య ధామాలుగా విరాజిల్లుతున్నాయి. ఆ వివరాలు చూద్దాం.

**శ్రీకృష్ణ జన్మభూమి, మథుర (ఉత్తరప్రదేశ్)**

శ్రీకృష్ణుడు జన్మించిన పవిత్ర ప్రదేశం మథుర. ఉత్తరప్రదేశ్?లో వెలసి ఉన్న ఈ క్షేత్రం శ్రీకృష్ణుని జన్మస్థలంగా ప్రసిద్ధి చెందింది. యాదవ వంశానికి చెందిన కృష్ణుడు ఇక్కడే కంసుని చెరసాలలో దేవకీ వసుదేవులకు జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి. ఇక్కడే శ్రీకృష్ణ జన్మస్థానంగా ప్రసిద్ధి చెందిన చెరసాలను చూడవచ్చు. మథురలో శ్రీ కృష్ణ జన్మభూమి మందిరం, ద్వాకాధీశ్ ఆలయం, బిర్లా మందిర్ దర్శనీయ స్థలాలు.

**ద్వారకాధీష్ ఆలయం, ద్వారక (గుజరాత్)**

శ్రీకృష్ణుడు తన రాజ్యమైన ద్వారకను నిర్మించుకున్న ప్రదేశమే ద్వారకా నగరం. ఇక్కడే ద్వారకాధీశుని ఆలయం వెలసి ఉంది. ఈ మందిరాన్ని 'జగత్ మందిర్' అని కూడా పిలుస్తారు. శ్రీకృష్ణుని మనవడైన 'వజ్రనాభుడు' ఈ ఆలయాన్ని నిర్మించాడని పురాణాలు చెబుతున్నాయి. గోమతి నది ఒడ్డున 5 అంతస్తులు, 72 స్తంభాలతో ఈ ఆలయం విరాజిల్లుతోంది. ద్వారకలో ప్రధాన ఆలయ మైన జగత్ మందిరంతో పాటు, సముద్రంలో మునిగిపోయిన పాత ద్వారకను సూచించే 'బేట్ ద్వారక ను కూడా భక్తులు దర్శించుకుంటారు.

**బాంకే బిహారీ ఆలయం, బృందావనం (ఉత్తరప్రదేశ్)**

శ్రీకృష్ణుని బాల్య లీలలకు ప్రసిద్ధి చెందిన బృందావనంలో ఈ బాంకే బిహారీ ఆలయం ఆలయం ఉంది. ఇక్కడ కృష్ణుడని బాలుడిగా, ఠాకూర్ జీగా పూజిస్తారు. ఇక్కడ ఏడాదిలో ఒక్కసారి అక్షయ తృతీయ రోజున మాత్రమే భక్తులు బాలకృష్ణుడి పాదాలను దర్శించుకునే అవకాశం ఉంటుంది. రాధా వల్లభ ఆలయం, నిధివన్ ఇక్కడ దర్శనీయ స్థలాలు.

**గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయం (కేరళ)**

గురువాయూర్?ను 'భూలోక వైకుంఠం' అని పిలుస్తారు. ద్వాపర యుగాంతంలో దేవగురువు బృహస్పతి, వాయుదేవుడు కలిసి ఇక్కడ శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్టించినట్లుగా తెలుస్తోంది. ద్వాపర యుగంలో ఏర్పడిన ప్రళయంలో ద్వారకా నగరం మునిగినప్పుడు శ్రీకృష్ణుడే తన విగ్రహాన్ని తన శిష్యునికి ఇచ్చినట్లుగా తెలుస్తోంది. సముద్ర జలాలపై తేలియాడుతూ వస్తున్న శ్రీకృష్ణుని విగ్రహాన్ని బృహస్పతి, వాయుదేవుడు ప్రతిష్టించినందున క్షేత్రానికి గురువాయూర్ అని పేరు వచ్చింది.

**ఉడిపి శ్రీకృష్ణ మఠం (కర్ణాటక)**

ఉడిపి శ్రీ కృష్ణ మఠం ఉడిపిలోని అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. 13వ శతాబ్దంలో ద్వైత సిద్ధాంత కర్త అయిన శ్రీ మాధవాచార్యులు దీనిని స్థాపించారు. ఇక్కడ శ్రీకృష్ణుని ఒక చిన్న నవగ్రహ కిటికీ ద్వారా దర్శించుకోవడం ఒక ప్రత్యేక ఆచారం. ఇక్కడే ద్వాపర యుగంలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని రుక్మిణి దేవి పూజించిందని నమ్ముతారు.

**పూరీ జగన్నాథ ఆలయం (ఒడిశా)**

శ్రీకృష్ణుడు తన సోదరుడు బలరాముడు, సోదరి సుభద్రలతో కలిసి కొలువైన అతి ప్రాచీనమైన మరియు ప్రసిద్ధ ఆలయం. ఆషాఢమాసంలో ఇక్కడ జరిగే పూరి జగన్నాథ్ రథయాత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది.

**ఇస్కాన్ ఆలయాలు**

ప్రపంచవ్యాప్తంగా శ్రీకృష్ణ భక్తిని వ్యాప్తి చేసిన ఇస్కాన్ సంస్థకు చెందిన ఆలయాలు దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో ఉన్నాయి. ఈ ఆలయాలన్నీ ప్రసిద్ధి చెందిన శ్రీకృష్ణ క్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఇస్కాన్ సంస్థ ద్వారా నిర్మించిన శ్రీకృష్ణుని ఆలయాల్లో విగ్రహాలు పాలరాతితో, జీవకళ ఉట్టిపడేలా ఉండడం విశేషం.శ్రీకృష్ణ మోక్ష ధామాలుగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రాల దర్శనం మోక్షకారమని విశ్వాసం.జైశ్రీకృష్ణ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసిం

# అందరూ సమానమే అని చాటిచెప్పే 'మేల్‌మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం'- నెలసరి సమయంలోనూ అమ్మవారిని పూజించొచ్చు!



సృ ష్టికి మూలం ఆది పరాశక్తి. ఈ తల్లి దృష్టిలో అందరూ సమానమే! కులమత భేదాలు, స్త్రీ పురుష లింగ, వయో భేదాలు లేకుండా అందరినీ సమదృష్టితో ఆదరించే కరుణామయి. ఈ వాస్తవాన్ని అందరికీ చాటి చెప్పాలనే స్ఫూర్తితో రూపుదిద్దుకున్న ఆలయమే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం. ఎరుపు రంగు వస్త్రాలు ధరించి, నిరంతరం 'ఓం శక్తి' అంటూ అమ్మవారిని ధ్యానించే భక్తులతో ఎల్లప్పుడూ కిటకిటలాడుతుండే ఈ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం ఎక్కడుంది?తమిళనాడు రాష్ట్రంలోని చెంగల్పట్టు జిల్లాలో మేల్ మరువత్తూర్ క్షేత్రం ఉంది. ఈ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి పీఠాన్ని బంగారు అడిగళార్ అనే స్వామిజి నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఒకానొకప్పుడు ఈ క్షేత్రంలో 21 మంది సిద్ధపురుషులు జీవసమాధి పొందారట! అందుకే ఈ క్షేత్రానికి సిద్ధర్ క్షేత్రమని పేరు వచ్చింది.

**స్వయంభువుగా కొలువైన పరాశక్తి**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో ఆది పరాశక్తి సహస్రదళ పద్మంపై కొలువుదీరి భక్తులను అనుగ్రహిస్తోంది. భక్తుల సకల మనోభీష్టాలు నెరవేర్చడంతో పాటు ఆత్మజ్ఞానాన్ని కూడా ప్రసాదించే ఈ తల్లి కులమత భేదాలకు అతీతంగా అందరినీ సమానంగా అనుగ్రహి స్తుంది. దుర్గ, పార్వతి, సరస్వతి, మహాలక్ష్మి రూపాల్లో జగన్మాత పూజలందుకుంటున్న ఈ క్షేత్రంలో ఆదిపరాశక్తి స్వయంభువుగా కొలువై ఉండడం విశేషం.

**ఆలయ స్థల పురాణం**

ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో ఒకప్పుడు పెద్ద వేప చెట్టు ఉండేది. కొన్ని రోజులకు వేప చెట్టు నుంచి పాలు కారుతుండేవి. స్థానికులు కొంతమంది ఆ పాలను రుచి చూస్తే అవి తియ్యగా ఉన్నాయి. అంతేకాదు ఆ పాలు సేవించిన వారికి దీర్ఘకాలిక అనారోగ్యాలు సైతం నయమయ్యాయంట! ఈ విషయం చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా వ్యాపించడంతో భక్తులు తండోపతండాలుగా రావడం మొదలు పెట్టారు. వచ్చిన భక్తులు ఈ వేపచెట్టు పాలను తీర్థంగా స్వీకరిస్తూ, వేపచెట్టును పూజించడం మొదలు పెట్టారు.

**తుఫానుకు కూలిన వేపచెట్టు**

కొంతకాలానికి ఒక భయంకరమైన తుఫాను వచ్చి ఈ భారీ వేప చెట్టు వేళ్లతో సహా పెకిలించు కుని రావడంతో ఆ చెట్టుకింద భూగర్భంలో ఉన్న అమ్మవారి విగ్రహం బయట పడిందట!

**బంగారు అడిగళార్**

ఆ సమయంలో ఆ ప్రాంతంలో లెక్కల టీచర్?గా పనిచేస్తున్న బంగారు అడిగళార్ అనే వ్యక్తి దేవి రూపాన్ని ఆది పరాశక్తిగా గుర్తించి, ప్రతిష్ఠించి ఆరాధించి శాస్త్రోక్తంగా పీఠాన్ని స్థాపించి పూజలు ప్రారంభించారు. అప్పటి నుంచి భక్తులు దేవిని ఆరాధించడంతోపాటు బంగారు అడిగళార్?ను 'బంగారు అమ్మ' అని పిలుస్తూ భక్తితో సేవించసాగారు.

**ఆలయ విశేషాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి ధ్యానానికి ప్రతీక. జగన్మాత జ్ఞానముద్ర తో దర్శనమిచ్చే ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల స్థానంలో సప్తకన్నియర్ పేరుతో పరాశక్తి పరివార దేవతలైన సప్తమాతృకల ఆలయం ఉంటుంది. ఇక్కడ ఆది పరాశక్తి స్వయంభువు అయినా, గణపతి స్థపతి తయారు చేసిన దేవి విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకుంటారు.

**అందరికీ ఒకటే దర్శనం**

అమ్మవారి సమక్షంలో అందరూ సమానమే అని తెలపడానికి ఈ ఆలయంలో అందరికీ సర్వదర్శనమే ఉంటుంది. అలాగే కులమతాలతో సంబంధం లేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అమ్మవారిని పూజించుకోవచ్చు.

**నెలసరి సమయంలోను పూజించవచ్చు**

సాధారణంగా మహిళలు నెలసరి సమయంలో దేవతారాధనకు, పూజకు దూరంగా ఉండటం సాధారణం. కానీ ఈ ఆలయంలో మహిళలు అమ్మవారిని నెలసరి సమయంలో కూడా పూజించవచ్చు.

**పూజోత్సవాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ ఆది పరాశక్తి ఆలయంలో ప్రతిరోజూ అభిషేకం, అర్చనలు జరుగుతాయి. ప్రతి మంగళవారం, అమావాస్య , పౌర్ణమి తిథుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.

**నిత్యాన్నదానం**

ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇక్కడ అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు. అంతేకాదు ఈ దేవస్థానం ట్రస్టు తరఫున ఉచిత వైద్య సేవలు, విద్యా సేవలు నిర్వహిస్తున్నారు. మహిళలకు వృత్తి విద్యల్లో శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు.

**ఇరుముడి దీక్ష**

స్త్రీ పురుష భేదం లేకుండా ఎరుపు వస్త్రాలు ధరించి, శక్తి మాల దీక్షాధారణతో సమర్పించే ఇరుముడి ఉత్సవం చూసి తీరాల్సిందే!

**ఎలా చేరుకోవాలి?**

చెన్నై నుంచి చెంగల్పట్టు మార్గంలో ఉండే ఈ ఆలయానికి చేరుకోవడానికి మేల్ మరువత్తూర్ రైల్వే నుంచి ప్రైవేటు వాహనాల్లో చేరుకోవచ్చు. దర్శించినంత మాత్రాన్నే అభీష్టాలు నెరవేర్చే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

**ఓం శ్రీ మాత్రే నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# "పని భారం, ఒత్తిడి"తో అలసిపోతున్నారా? మీ ప్రాధాన్యతలను మార్చుకోమంటున్నారు నిపుణులు!



'రోజులో 17,18 గంటలు పనిచేసినా సంతృప్తి లేదు. ఇక పని భారం ఎక్కువవుతుంది. ఒత్తిడి తట్టుకోలేకున్నా, అవకాశాలు రావడం లేదు' అంటూ ఎన్ని సమస్యలు చెబుతుంటారు మహిళలు. ఇవన్నీ నిజమే కానీ, వీటికి ప్రధాన కారణం మాత్రం సరైన ప్రాధాన్యతల్ని పాటించకపోవడమే అని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో వృత్తి, వ్యక్తిగత జీవితాల్లో మీరీ ప్రాధాన్యతల్ని పాటిస్తున్నారో లేదో చెక్ చేసుకోమంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!టైం కేటాయించుకోకపోవడం : లేడికి లేచిందే పరుగు అన్నట్లు రోజులో తమకంటూ అరగంటైనా కేటాయించుకోవడానికి వెనకడుగు వేస్తారు. టైం లేదంటూ సరిపెట్టుకుంటారు. అందుకే చిన్నచిన్న అపజయాలకే కుంగిపోతుంటారు. 'నేనింత కష్టపడుతున్నా ఏం లాభం లేదంటూ' నిట్టూరుస్తుంటారు. దీనికి ప్రధాన కారణం ఆత్మసంతృప్తి లేకపోవడమే అంటున్నారు నిపుణులు. అందుకే, మీకంటూ అరగంటైనా కేటాయించుక ని, తర్వాత రోజుని మొదలుపెడితే ఏ సమస్యా ఉండదని చెబుతున్నారు.వయస్సు పెరిగే కొద్దీ వేధించే చర్మ సమస్యలు - ఇలా చేస్తే సహజంగా తగ్గించుకోవచ్చుట!బాధ్యతలు తీసుకోకపోవడం : చాలామంది ఆడవాళ్లు ఎంత పనైనా చేస్తారు కానీ, నాయకత్వ బాధ్యతలు మాత్రం మాకొద్దు అంటుంటారు. మేం అందుకు అర్హులం కాదు, అదనపు ఒత్తిడి, సహకారం ఉండదు వంటి కారణాలు చెబుతారు. కానీ, అవకాశం వచ్చినప్పుడు బాధ్యతలు తీసుకోవడానికి వెనకాడకూడదని నిపుణులు చెబుతున్నారు. విజయం సాధించడానికి పరిమితుల్ని దాటి ప్రయత్నం చేయాలంటున్నారు.అంతటితో ఆగిపోవడం : 'నా దగ్గర చాలా డిగ్రీలు ఉన్నాయి. నా ఉద్యోగానికి ఎలాంటి ఢోకా లేదు' అంటూ జాబ్‌లో చేరిన కొన్నాళ్లకే కొత్త విషయాలు నేర్చుకోవాలనే తపనను వదిలేస్తారు. దీనివల్ల తమ కెరీర్? గ్రోత్?లో వెనకబడిపోతుంటారు. ఈ క్రమంలో రంగమేదైనా నిత్య విద్యార్థిలా ఉండాలంటునా న్నరు నిపుణులు. కొత్త నైపుణ్యాలు, పుస్తకాలు, అనుభవాలు, శిక్షణలు అందిపుచ్చుకునేందుకు ప్రయత్నించాలని సూచిస్తున్నారు.వెనకడుగు వేయడం: ఎలాంటి నిర్ణయాలైనా తీసుకుంటారు. అవి ఏమాత్రం బెడిసి కొట్టినా తమని తాము నిందించుకుంటారు. కొంతమంది అయితే తమ నిర్ణయాల వల్ల ఎదుటి వాళ్లు ఎక్కడ బాధపడుతారని వెనకడుగు వేస్తుంటారు. అయితే, మీరు తీసుకునే ప్రతి నిర్ణయం అందరినీ సంతోషపెట్టలేదని తెలుసుకుని ముందడుగు వేయాలంటున్నారు నిపుణులు. మనం చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకు వెళ్లే ధైర్యాన్ని కూడగట్టుకోవడమే విజయానికి తొలిమెట్టని చెబుతున్నారు .అలాగే, సమతులాహారం, మానసిక ఆరోగ్యం, విశ్రాంతి, సరైన నిద్ర కూడా ఆరోగ్యకర జీవనంలో భాగమేనని మరచిపోకూడదు. రోజులో వీటి ప్రాధాన్యాన్ని తగ్గించకూడదు. డబ్బును సంపది ంచడమే కాదు, దాన్ని పొదపు - మదుపు చేయడం, పెట్టుబడులు పెట్టడం, భవిష్యత్తు కోసం ప్రణాళికలు రూపొందిం కోవడం కూడా ముఖ్యమంటున్నారు నిపుణులు.ఈ క్రమంలో లక్ష్యాలు పెట్టుకుని, ఎప్పటికప్పుడు రివ్యూ చేసుకుంటూ ఉండాలి. చిన్న చిన్న విజయాల్ని కూడా ఆస్వాదిం డిప్రెషన్, అసంతృప్తులు మీ దరి చేరవట.

# ఎలా గుర్తుపట్టాలో తెలుసా 'బంగారం'! - రంగు చూసి చెప్పేయొచ్చు!



బంగారంలో కలిపే లోహాల ఆధారంగా రంగు, మెరుపు మారుతుంది. రాగి కలిపితే ఎరుపు వర్ణం వచ్చే 'రోజ్ గోల్డ్'గా, వెండి కలపడం వల్ల తేలికపాటి రంగుతో మరింత మెరుస్తుంది. జింక్, నికెల్ వంటి ఇతర లోహాలు కలిపినపుడు బంగారం బలంగా మారుతుంది. బంగారంలో వివిధ రకాల లోహాలను కలిపి విభిన్న రంగుల్లో, డిజైన్లలో ఆభరణాలు తయారు చేస్తుంటారు.ం, చెవి దిద్దులు, చేతి బ్రేస్?లెట్, వేళ్లకు ఉంగరాలు! ఇలా బంగారు నగలు అనేకం ఉన్నా వాటి తయారీ సహా మెరుపు కోసం ఇతర లోహాలను కలపడం అనివార్యం. అందుకే నగలన్నీ ఒకే రంగులో ఉండవు. బంగారాన్ని మెరిపించడానికి, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడానికి తయారీదారులు లోహాలను ఉపయోగిస్తుంటారు. ఇతర లోహాల శాతం ఆధారంగా బంగారాన్ని క్యారెట్లలో కొలుస్తుంటారు.ఎంతో సున్నితమైన బంగారంలో రాగి, నికెల్, వెండి, పల్లాడియం వంటి లోహాలను కలిపితేనే ఆభరణాలు తయారు చేయడానికి వీలవుతుంది. బంగారంలో ఇతర లోహాలు ఎంత మొత్తంలో కలిపారో 'క్యారెట్' తెలుపుతుంది. అందుకే "24 క్యారెట్లు, 22 క్యారెట్లు, 18 క్యారెట్లు" అని బంగారం స్వచ్ఛతను కొలుస్తారు. క్యారెట్ వాల్యూ పెరిగే కొద్దీ బంగారం స్వచ్ఛత పెరిగి ధర ఎక్కువగా ఉంటుంది.మెరిసేదంతా బంగారం కాదండీ! - ఆభరణాలు కొనేటప్పుడు ఈ టిప్స్? పాటిస్తే బెస్ట్?!

చూసి గుర్తించొచ్చు. 24 క్యారెట్ల బంగారం మెరుస్తూ ఉంటే 22 క్యారెట్ల బంగారం మెరుపు కాస్త తక్కువగా, డార్కిష్‌గా ఉంటుంది. ఇతర లోహాలు కలిసేకొద్దీ బంగారం రంగు మారుతుంది. వైట్ గోల్డ్‌లో నికెల్ ఎక్కువగా ఉంటుంది.24 క్యారెట్ల బంగారం (్రాబతీవ +శీశ్రీస) 99.9 శాతం స్వచ్ఛమైంది. ఇందులో ఇతర లోహాలేవీ ఉండవు. దీని ధర ఎక్కువగా ఉంటుంది. ఇక 22 క్యారెట్ల బంగారం (91.6 శాతం)లో మిగిలిన రెండొంతుల్లో రాగి, జింక్ లాంటి లోహాలు కలిసి ఉంటాయి. అందుకే 24 క్యారెట్ల బంగారంతో పోల్చి చూస్తే 22 క్యారెట్ల బంగారం బలంగా ఉంటుంది. ఆభరణాల తయారీకి అనుగుణంగా ఉంటుంది.

ఇక 18 క్యారెట్ల బంగారంలో ఆరు భాగాలు ఇతర లోహాలు కలిసి ఉంటాయి. ఇందులో బంగారం స్వచ్ఛత 75 శాతం కాగా, 25 శాతం జింక్, రాగి, నికెల్ లాంటి లోహాలు ఉంటాయి. 24, 22 క్యారెట్ల బంగారం కంటే ఇది మరింత దృఢంగా ఉంటుంది. 14 క్యారెట్ల బంగారంలో 58.3 శాతం పుత్తడి, మిగిలిన 41.7 శాతం ఇతర లోహాలు ఉంటాయి. మార్కెట్లో 10 క్యారెట్లు, 9 క్యారెట్ల బంగారం కూడా అందుబాటులో ఉంది.

# హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌పై ఐస్‌లాండ్ క్రికెట్ సెటైర్లు



ఐర్లాండ్ గడ్డపై టీమిండియాకు చరిత్రలోనే ఊహించని షాక్ తగిలింది. రెండు టీ20ల సిరీస్‌ను పసికూన ఐర్లాండ్ 2-0తో క్లీన్‌స్వీప్ చేసి భారత్‌కు ఘోర పరాజయాన్ని పరిచయం చేసింది. ఈ ఓటమితో భారత క్రికెట్ జట్టు హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌పై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే ఐస్‌లాండ్ క్రికెట్ అసోసియేషన్.. గంభీర్‌కు అసాధారణ ప్రతిభ ఉందంటూ, అలాంటి కోచ్ తమకు వద్దంటూ అధికారిక ఖాతాలో వేసిన సంచలన సెటైరికల్ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. టీ20 ఛాంపియన్‌గా ఐర్లాండ్ గడ్డపై అడుగుపెట్టిన భారత్‌కు.. భారీ భంగపాటు ఎదురైంది. పసికూన ఐర్లాండ్‌తో జరిగిన రెండు టీ20 మ్యాచ్‌లలోనూ టీమిండియా పరాజయం పాలైంది. దీంతో చరిత్రలో తొలిసారిగా ఆ జట్టు చేతిలో సిరీస్ ఓడిపోయింది. అంతేకాకుండా మూడేళ్ల తర్వాత ఓ ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో ఓటమి నమోదు చేసింది. దీంతో టీమిండియాపై నెట్టింట దారుణంగా ట్రోల్స్ వస్తున్నాయి. హెడ్‌కోచ్‌గా గౌతమ్ గంభీర్ నియమితుడయ్యాక టీమిండియా.. టెస్టుల్లో ఆశించిన మేర రాణించట్లేదు. దీంతో అతడిపై ట్రోల్స్ వస్తుంటాయి. అయితే వన్డేలు, టీ20ల్లో మాత్రం సత్తాచాటుతోంది. కానీ తాజాగా ఐర్లాండ్ చేతిలో ఓటమి తర్వాత.. గంభీర్ మరోసారి ట్రోలర్స్‌కు టార్గెట్ అయ్యాడు. కానీ ఇప్పుడు ఈ జాబితాలో ఐస్‌లాండ్ క్రికెట్ కూడా చేరిపోయింది. ఇప్పటి వరకు ఐసీసీ సభ్యదేశం కూడా కాని ఐస్‌లాండ్ క్రికెట్ అసోషియేషన్ కూడా తన సోషల్ మీడియాలో గంభీర్‌ను ట్రోల్ చేసింది. "మేం (ఐస్‌లాండ్ క్రికెట్) గౌతమ్ గంభీర్‌ను మా కోచింగ్ స్టాఫ్‌గా తీసుకోవాలని అనుకోవడం లేదు. ఒకరకంగా మారు ఇలా చేయడం ఇష్టం లేదు కూడా. గంభీర్‌లో అద్భుతమైన ప్రతిభ ఉంది. కానీ భారత ఆటగాళ్లను తీసుకొచ్చి.. ఐర్లాండ్‌లో ఇలాంటి ఫలితాలను అందించాలంటే అసాధారణమైన ప్రతిభ కావాలి. అది గౌతమ్ గంభీర్ వద్ద పుష్కలంగా ఉందనిపిస్తోంది" అని ఐస్‌లాండ్ క్రికెట్ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. మరోవైపు పసికూన ఐర్లాండ్ చేతిలో రెండు టీ20ల సిరీస్‌ను టీమిండియా కోల్పోవడం పట్ల మాజీల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. చిన్న జట్టు అనే ఉదాసీనతే భారత జట్టు ఓటమికి కారణమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఐర్లాండ్‌ను లైట్ తీసుకోవడం వల్లే.. చరిత్రలోనే అతి భయంకరమైన ఓటమి ఎదురైందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా బ్యాటర్ల షాట్ల ఎంపిక దారుణంగా ఉందని విమర్శలు సైతం వస్తున్నాయి. టాప్ ఆర్డర్ వైఫల్యం కూడా టీమిండియా కొంపముంచింది.



# మ్యారేజ్ పుకార్లకు కావ్య మారన్ చెక్!

ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈఓ అయిన కావ్య మారన్ వివాహానికి సంబంధించి ఒక కీలకమైన అప్‌డేట్ బయటపడింది. ఫేమస్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్‌తో ఆమె వివాహంపై ఖాయమైందని తెలుస్తోంది. అయితే, కావ్య వివాహం అకస్మాత్తుగా చర్చనీయాంశంగా ఎలా మారిందనే ప్రశ్న తలెత్తుతోంది. నిజానికి, అనిరుద్ధ మామ, నటుడు వైజీ మహేంద్ర, కావ్య, అనిరుద్ధల వివాహం గురించి మాట్లాడారు. కేపీటీవీకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో, అనిరుద్ధ వివాహం గురించిన ప్రశ్నకు వైజీ మహేంద్ర స్పందిస్తూ, "అనిరుద్ధ చాలా కూల్‌గా ఉండే అబ్బాయి. నాకు తెలిసిన సమాచారం ప్రకారం, కావ్య మారన్‌తో అతని వివాహం దాదాపు ఖరారైంది. అతను చాలా పెద్ద కుటుంబంలోకి అడుగుపెడుతున్నాడు. ఈ సందర్భంగా నేను అతనికి అభినందనలు తెలియజేయాలనుకుంటున్నాను" అని అన్నారు. కావ్య మారన్ గురించి మాట్లాడుతూ, "కావ్య సాధారణ అమ్మాయి కాదు. అంత పెద్ద ఐపీఎల్ జట్టును నిర్వహించగల సామర్థ్యం ఆమెకు ఉంది. ఆమె తన తండ్రి నుంచి వ్యాపార నైపుణ్యాలను వారసత్వంగా పొందింది. వాళ్లిద్దరూ మంచి జోడీ. వాళ్లిద్దరూ కలిసి సంగీత రంగంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలి." ఇప్పుడు, కావ్య, అనిరుధ్‌ల పెళ్లి ఎప్పుడు, ఎక్కడ జరుగుతుందని మీరు ఆలోచిస్తున్నారా ప్రస్తుతం దీని గురించి ఎటువంటి కచ్చితమైన సమాచారం లేదు. వారిద్దరూ ఎప్పుడు పెళ్లి చేసుకుంటారో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. గతంలో వారిద్దరూ డేటింగ్ చేస్తున్నారని వార్తలు వచ్చాయి. అయితే, ఈ వార్తలపై ఇరుపక్షాల నుంచి ఎలాంటి అప్‌డేట్ లేదు. పెళ్లి గురించి కూడా ఇరుపక్షాలు ఎలాంటి ప్రకటన చేయలేదు. గమనించదగ్గ విషయం ఏమిటంటే, 2025లో, వారిద్దరూ సుమారు ఒక సంవత్సరం నుంచి డేటింగ్ చేస్తున్నారని రెడ్డిట్‌లో ఒక వైరల్ పోస్ట్ పేర్కొంది.

# గ్రూప్ స్టేజ్ నుంచే నిష్క్రమించిన టీమిండియా



మహిళల టీ20 ప్రపంచకప్‌లో టైటిల్ ఫేవరెట్‌లలో ఒకటిగా బరిలోకి దిగిన భారత జట్టుకు లీగ్ దశలోనే ఘోర పరాభవం ఎదురైంది. లార్డ్స్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన డూ ఆర్ డై మ్యాచులో భారత్ ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 170 పరుగుల భారీ స్కోరు చేసినప్పటికీ.. ఆసీస్ బ్యాటర్ ఎలీస్ పెర్రీ (56) మెరుపులతో కంగారూలు విజయం సాధించారు. దీంతో గ్రూప్-1 నుంచి ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు సెమీఫైనల్‌కు దూసుకెళ్లాయి. భారత్ వేదికగా జరిగిన మహిళల వన్డే ప్రపంచకప్‌లో గెలిచి, తొలిసారి విశ్వకప్ గెలిచిన టీమిండియా మహిళల జట్టుకు టీ20 ప్రపంచకప్‌లో పరాభవం ఎదురైంది. ఇంగ్లాండ్ వేదికగా ప్రస్తుతం జరుగుతున్న టీ20 ప్రపంచకప్‌లో టైటిల్ ఫేవరెట్ జట్లలో ఒకటిగా బరిలోకి దిగిన హర్మన్ ప్రీత్ సారథ్యంలో భారత మహిళల జట్టు .. లీగ్ స్టేజ్ నుంచే నిష్క్రమించింది. ఈ టోర్నీలో సెమీఫైనల్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలై.. నాకౌట్ అవకాశాలను పోగొట్టుకుంది. ఈ టోర్నీలో గ్రూప్-1లో భారత్ ఆడుతోంది. దక్షిణాఫ్రికా చేతిలో పరాజయం తర్వాత.. టీమిండియా సెమీస్ చేరాలంటే ఆస్ట్రేలియాతో జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో గెలవడం తప్పనిసరి. లార్డ్స్ వేదికగా ఈ మ్యాచ్ జరిగింది. అయితే ఈ మ్యాచ్‌లో మొదటి బ్యాటింగ్ చేసిన టీమిండియా మంచి స్కోరు చేసింది. కానీ దాన్ని కాపాడుకోవడంలో విఫలమై వరల్డ్‌కప్ నుంచి నిష్కమించింది. కీలక పోరులో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసింది. మహిళల టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాపై ఏ జట్టుకైనా ఇదే అత్యధిక స్కోరు కావడం గమనార్హం. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (27 బంతుల్లో 56 రన్స్), స్మృతి మంధాన (37 బంతుల్లో 38 పరుగులు) రాణించారు. అనంతరం ఆస్ట్రేలియా 19 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఎలీస్ పెర్రీ 38 బంతుల్లో 56 పరుగులు చేసి.. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. ఇక గ్రూప్ దశలో 5 మ్యాచ్‌ల్లో 3 విజయాలు, 2 పరాజయాలతో 6 పాయింట్లకే పరిమితమైన భారత్.. గ్రూప్-ఏలో మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఆడిన ఐదు మ్యాచ్‌లలోనూ గెలిచిన ఆస్ట్రేలియా (10 పాయింట్లు), నాలుగింట గెలిచిన దక్షిణాఫ్రికా (8 పాయింట్లు) సెమీఫైనల్‌కు అర్హత సాధించాయి. మంగళవారం జరిగే తొలి సెమీఫైనల్లో వెస్టిండీస్‌తో ఆస్ట్రేలియా.. గురువారం జరిగే రెండో సెమీఫైనల్లో దక్షిణాఫ్రికాతో ఇంగ్లాండ్ తలపడతాయి. ఇప్పటివరకు భారత మహిళల జట్టు పదిసార్లు టీ20 ప్రపంచకప్‌లో ఆడింది. ఇందులో ఐదుసార్లు లీగ్ దశలోనే నిష్క్రమించింది. 2012, 2014, 2016, 2024, 2026లలో లీగ్ దశలోనే వెనుదిరిగింది. 2009, 2010, 2018, 2023లలో సెమీఫైనల్లో ఓడిపోయింది. 2020లో మాత్రం రన్నరప్‌గా నిలిచింది.



# హెచ్ కోచ్ పదవికి హెన్రీచ్ మలాన్ రాజీనామా

టీ20 సిరీస్?లో భారత్?ను క్లీన్ స్వీప్ చేసి చరిత్రాత్మకమైన విజయం సాధించిన కొద్ది గంటల్లోనే ఐర్లాండ్ క్రికెట్ జట్టులో భారీ మార్పులు జరిగాయి. ఆ జట్టు హెచ్ కోచ్ హెన్రీచ్ మలాన్ కోచ్ పదవికి రాజీనామా చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ రాజీనామా తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. అయితే ఈ నిర్ణయానికి గల కారణాలు మాత్రం తెలియాల్సి ఉంది. ఏదేమైనా భారత్‌లాంటి బలమైన జట్టును 2-0తో క్లీన్ స్వీప్ చేసిన అనంతరం హెడ్ కోచ్ తన పదవికి రాజీనామా చేయడం మాత్రం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కాగా, రీసెంట్‌గా భారత్ శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో ఐర్లాండ్ పర్యటనకు వెళ్లింది. ఈ టూర్‌లో రెండు మ్యాచ్ టీ20 సిరీస్ ఆడింది. అయితే పసికూన ఐర్లాండ్ జట్టు తమ సొంతగడ్డపై వరల్డ్ ఛాంపియన్స్ భారత్‌ను వరుసగా రెండు టీ20 మ్యాచ్‌ల్లోనూ ఓడించి సరికొత్త చరిత్ర సృష్టించింది. క్రికెట్‌లో ఫార్మాట్‌లోనైనా భారత్‌పై ఐర్లాండ్‌కు ఇదే తొలి సిరీస్ విజయం కావడం విశేషం. ఈ సిరీస్‌లో శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 34 పరుగులు తేడాతో ఓడిపోయింది. ఇక ఆదివారం జరిగిన రెండో టీ20లో ఒక్క పరుగు స్వల్ప తేడాతో పరాజయం పాలైంది.

# ఇంగ్లాండ్ సిరీస్‌లో వైభవ్‌ను ఆడించాలి

## అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే...




ఐర్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో భారత టాప్ ఆర్డర్ ఘోరంగా వైఫల్యం చెంది, చరిత్రలోనే తొలిసారి సిరీస్ ఓడిపోవడంతో 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని ఆడించకపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దీనిపై అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ దస్కాటే స్పందించాడు. వైభవ్ అంతర్జాతీయ క్రికెట్‌కు వంద శాతం సిద్ధంగా ఉన్నాడని, అయితే సంజూ శాంసన్ వంటి సీనియర్లకు తగినంత సమయం ఇవ్వడం కోసమే అతడిని వెయిటింగ్‌లో ఉంచామని స్పష్టం చేశాడు. ఐపీఎల్ 2026తో పాటు ఇటీవల జరిగిన ట్రై సిరీస్‌లోనూ అదరగొట్టిన 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీని ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌లో ఆడించకపోవడంపై టీమిండియా మేనేజ్‌మెంట్‌పై ప్రశ్నల వర్షం కురుస్తోంది. బ్యాటర్ల దారుణ ప్రదర్శనతో చరిత్రలోనే తొలిసారిగా ఐర్లాండ్ చేతిలో భారత్ ఓడిపోవడంతో విమర్శలు తీవ్రత మరింత ఎక్కువైంది. సూపర్ ఫామ్‌లో ఉన్న వైభవ్‌ను ఆడించకపోవడంపై మాజీలు సైతం గుర్రుగా ఉన్నారు. ఇదే విషయంపై టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ దస్కాటే మాట్లాడాడు. దీనిపై వివరణ ఇచ్చాడు. "వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఈ విషయంలో ఎలాంటి సందేహం అవసరం లేదు. అదే సమయంలో సంజూ శాంసన్ వంటి టీ20 ప్రపంచకప్ 2026 హీరో కూడా జట్టుతోపాటు ఉన్నాడు. ఐపీఎల్‌లో వీరిద్దరూ మెరుగైన ప్రదర్శన చేశారు. ఆటగాళ్లకు భరోసా ఇవ్వడంతోపాటు.. తమను తాము నిరూపించుకునేందుకు జట్టులో వారికి తగినంత సమయం కల్పిస్తామనే సందేశాన్ని అందించడం చాలా ముఖ్యం. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మేం ముందుకు సాగుతాం" అని ర్యాన్ టెన్ డస్కాటే వివరించాడు. ఇదే సమయంలో వైభవ్.. ఎప్పుడు డెబ్యూ చేస్తాడనే విషయంపై కూడా మాట్లాడాడు. "మేం కూడా వైభవ్ సూర్యవంశీ ఆటను ప్రత్యక్షంగా చూసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం. కానీ అరంగేట్రం విషయంలో ఇతర ఆటగాళ్లకు ఎలాంటి ప్రాసెస్ ఉంటుందో. వైభవ్‌కు కూడా అదే వర్తిస్తుంది. అతడి ఆటతీరుపై మేనేజ్‌మెంట్‌కు ఎలాంటి సందేహాలు లేవు" అని టెన్ డస్కాటే పేర్కొన్నాడు. కాగా ఐర్లాండ్‌తో మ్యాచ్‌లో టీమిండియా టాప్ ఆర్డర్ పూర్తిగా విఫలమైంది. తొలి మ్యాచ్‌లో అభిషేక్ శర్మ 49 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. సంజూ శాంసన్ (5), ఇషాన్ కిషన్ (1) విఫలమయ్యారు. రెండో మ్యాచ్‌లో ఓపెనర్లు సంజూ, అభిషేక్ శర్మ తాము ఎదుర్కొన్న తొలి బంతికే పెవిలియన్ చేరిపోయారు. ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన ఇషాన్ కిషన్ అనవసర పరుగు కోసం వెళ్లి 12 రన్స్ చేసి రనౌట్ అయ్యాడు. దీంతో వైభవ్ సూర్యవంశీకి.. జులై 1 నుంచి ప్రారంభం కానున్న ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో తప్పకుండా ఆడించాలనే డిమాండ్‌లు వినిపిస్తున్నాయి.



# ఉత్కంఠ పోరులో కెనడా రికార్డు విజయం

ఫిఫా ప్రపంచకప్ 2026 నాకౌట్ పోరులో కెనడా చరిత్ర సృష్టించింది. ఆదివారం జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో కెనడా 1-0 గోల్స్ తేడాతో సౌతాఫ్రికాను ఓడించి, ప్రపంచకప్‌లో మొట్టమొదటిసారిగా 'రౌండ్ ఆఫ్ 16'లోకి దూసుకెళ్లింది. మ్యాచ్ చివరి నిమిషంలో కెనడా మిడ్‌ఫీల్డర్ స్టీఫెన్ యూస్టాకియో కొట్టిన గోల్ ఆ జట్టుకు చారిత్రాత్మక విజయాన్ని అందించింది. మ్యాచ్ ప్రారంభం నుంచే ఇరు జట్లు గోల్ కోసం హోరాహోరీగా తలపడ్డాయి. తొలి అర్ధభాగంలో సౌతాఫ్రికా జట్టు అటాకింగ్ గేమ్ ఆడుతూ కెనడా డిఫెన్స్‌ను పరీక్షించింది. అయితే, ఫైనల్ పాస్‌లు సరిగ్గా అందకపోవడంతో వారు గోల్ చేసే సువర్ణ అవకాశాలను చేజార్చుకున్నారు. మరోవైపు ఫస్ట్ హాఫ్ ముగిసే సమయానికి కెనడాకు వరుసగా రెండు గోల్స్ చేసే అవకాశాలు వచ్చాయి. కానీ, సౌతాఫ్రికా గోల్‌కీపర్ రోన్వెన్ విలియమ్స్ అద్భుతంగా సేవ్ చేశాడు. రెండో అర్ధభాగంలో కెనడా ఆటపై పూర్తి నియంత్రణ సాధించింది. మ్యాచ్ 75వ నిమిషంలో కెనడా స్టార్ ప్లేయర్ అల్ఫోన్సో డేవిస్ మైదానంలోకి అడుగుపెట్టడంతో జట్టులో సరికొత్త ఉత్సాహం వచ్చింది. డేవిస్ రాకతో కెనడా అటాకింగ్ వేగవంతం చేసింది. మ్యాచ్ డ్రాగా ముగిసి ఎక్స్‌ట్రా టైమ్‌కు వెళ్తుందని అభిమానులు భావిస్తున్న తరుణంలో, 92వ నిమిషంలో నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. సౌతాఫ్రికా డిఫెండర్లు బంతిని క్లియర్ చేయడంలో చేసిన చిన్న పొరపాటును యూస్టాకియో అద్భుతంగా వాడుకున్నాడు. బాక్స్ అంచున తనకు దొరికిన బౌన్సింగ్ బాల్‌ను గోల్ పోస్ట్ లెఫ్ట్ కార్నర్‌లోకి పంపాడు. సౌతాఫ్రికా కీపర్ ఎంత ప్రయత్నించినా ఆ బంతిని ఆపలేకపోయాడు. ఈ ఏకైక గోల్‌తో కెనడా విజయం ఖరారైంది. మరోవైపు, ఈ ఓటమితో దక్షిణాఫ్రికా జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించినప్పటికీ, తమ ఫుట్‌బాల్ చరిత్రలోనే మొదటిసారి ప్రపంచకప్ నాకౌట్ దశకు చేరుకుని గర్వంగానే వెనుదిరిగింది. అమెరికా, కెనడా, మెక్సికో దేశాల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న 'ఫిఫా ప్రపంచకప్ 2026' సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. శనివారంతో ముగిసిన టోర్నీ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లను వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయిలో అభిమానులు తరలివచ్చారు. కేవలం గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లకే రికార్డు స్థాయిలో 46 లక్షలకు పైగా మంది అభిమానులు స్టేడియాలకు హాజరైనట్లు అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య అధికారికంగా ప్రకటించింది. ఫుట్‌బాల్ చరిత్రలోనే ఇదివరకు ఎన్నడూ లేనంత మంది ప్రేక్షకులు ఈ లీగ్ మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించారని ఫిఫా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడించింది. ఫిఫా ప్రపంచకప్ 2026 సాధిస్తున్న అపూర్వ విజయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. ఫుట్‌బాల్ చరిత్రలోనే ఈ స్థాయి ఆదరణ మునుపెన్నడూ చూడలేదని ఆయన కొనియాడారు. ఈ మేరకు ఆయన తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. 'ప్రస్తుత ఫిఫా ప్రపంచకప్ గణాంకాలు చరిత్రలోని ఏ ఇతర ప్రపంచకప్ కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. ఇది యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు దక్కిన గొప్ప గౌరవం. ఈ టోర్నీ విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని ట్రంప్ పేర్కొన్నారు. గ్రూప్ స్టేజ్‌లోనే 4.6 మిలియన్ల మంది ప్రేక్షకులను ఆకర్షించిన ఈ మెగా టోర్నమెంట్, ఇప్పుడు నాకౌట్ దశకు చేరుకోవడంతో ఫుట్‌బాల్ అభిమానులలో ఉత్కంఠ మరింత పెరిగింది. రాబోయే రౌండ్ ఆఫ్ 16, క్వార్టర్ ఫైనల్స్, సెమీఫైనల్స్, ఫైనల్ మ్యాచ్‌లకు హాజరు మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు ఖాయంగా కనిపిస్తోంది. ఫిఫా ప్రపంచకప్ 2026 రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో కెనడా చేతిలో ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించడంపై సౌతాఫ్రికా జట్టు ప్రధాన కోచ్ హ్యూగో బ్రూస్ భావోద్వేగంగా స్పందించారు. మ్యాచ్ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తీవ్ర నిరాశలో ఉన్నప్పుడు భవిష్యత్తుపై ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోలేనని, రాబోయే రోజుల్లో ఆలోచించుకుని తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని స్పష్టం చేశారు.

మంగళవారం, జూన్ 30, 2026
ప్రజావాణి
తెలుగు డైలీ



# మెగాఫోన్ పట్టిన రామ్.. ఘనంగా పూజా కార్యక్రమాలు



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన 23వ చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. =ఱాూ23 అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలు సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. ప్రముఖ నిర్మాత స్రవంతి రవికిశోర్ ఈ కార్యక్రమానికి హాజరై క్లాప్ కొట్టగా, రామ్ తండ్రి మురళీ పోతినేని కెమెరా స్విచ్ ఆన్ చేసి సినిమాను లాంఛనంగా ప్రారంభించారు. ఈ చిత్రాన్ని రామ్ సోదరుడు కృష్ణ పోతినేని 'రాపో సినిమాటిక్స్' అనే బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు హీరో రామ్ స్వయంగా దర్శకత్వం వహిస్తుండడం విశేషం. సోషల్ మీడియాలో "ది లోన్ వోల్ఫ్ జర్నీ బిగిన్స్" అనే క్యాప్షన్ తో ఈ సినిమాపై ఆసక్తిని పెంచారు. దీన్నిబట్టి ఇదొక యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండొచ్చని అంచనాలు వెలువడుతున్నాయి.

ఈ సినిమాకు భారీ టెక్నికల్ టీమ్ పనిచేయనుండటం విశేషం. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ తిరు కెమెరా బాధ్యతలు చేపట్టగా, స్టార్ ఫైట్ మాస్టర్ పీటర్ హెయిన్ యాక్షన్ సన్నివేశాలను డిజైన్ చేస్తున్నారు. ఆర్ట్ డైరెక్టర్‌గా ఎ.ఎస్. ప్రకాశ్




వ్యవహరించనున్నారు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. హీరోయిన్, ఇతర నటీనటుల వివరాలను మేకర్స్ త్వరలో ప్రకటించనున్నారు.

# 'జై భీమ్' కాంబో రిపీట్..
## కేజీఎఫ్ నిర్మాతలతో సూర్య కొత్త సినిమా



తమిళ స్టార్ హీరో సూర్య మరో ఆసక్తికరమైన ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. విమర్శకుల ప్రశంసలు పొందిన 'జై భీమ్' తర్వాత ఆయన మరోసారి దర్శకుడు టీజే జ్ఞానవేల్‌తో జతకట్టారు. 'కేజీఎఫ్', 'కాంతార', 'సలార్' వంటి పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్లను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండడం విశేషం. ఈ సినిమా ముహూర్తపు వేడుకను సోమవారం (జూన్ 29) చెన్నైలో ఘనంగా నిర్వహించారు. సూర్య, హోంబలే ఫిల్మ్స్ కాంబినేషన్‌లో ఇదే తొలి చిత్రం కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

ఈ సినిమాలో సూర్య సరసన హీరోయిన్‌గా కయాదు లోహర్ నటిస్తోంది. సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తుండగా, ఎస్.ఆర్. కతిర్ సినిమాటోగ్రాఫర్‌గా, ఫిలోమిన్ రాజ్ ఎడిటర్‌గా పనిచేయనున్నారు. కమర్షియల్ అంశాలతో కూడిన ఒక పవర్‌ఫుల్, గ్రిట్టి డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఇటీవలే రజనీకాంత్‌తో 'వెట్టైయాన్' సినిమాను తెరకెక్కించిన జ్ఞానవేల్, వెంటనే సూర్యతో ఈ ప్రాజెక్టును మొదలుపెట్టారు. ఈ సందర్భంగా హోంబలే ఫిల్మ్స్, సూర్య మూడు దశాబ్దాల సినీ ప్రస్థానాన్ని, సినిమాల ఎంపికలో ఆయన నిర్భయ వైఖరిని ప్రశంసించింది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే శక్తివంతమైన, అర్థవంతమైన కథలను అందించాలన్నదే తమ ఉమ్మడి లక్ష్యమని నిర్మాత విజయ్ కిరగందూర్ పేర్కొన్నారు. ఇటీవలే 'కరుప్పు' చిత్రంతో విజయం అందుకున్న సూర్య, ఈ కొత్త ప్రాజెక్టుతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలోనే ఈ సినిమా టైటిల్, విడుదల తేదీని ప్రకటించనున్నారు.

"ఇది ఆయన నిర్మించుకున్న కెరీర్. ఫ్రేమ్ ఫ్రేమ్‌కూ, సినిమా సినిమాకూ, ఫైట్ ఫైట్‌కూ తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సృష్టించుకున్నారు. ఎన్నో నిజ జీవితాల బరువును మోసే పాత్రలలో జీవించారు. ఆయన కెరీర్ ప్రతీసారీ సౌకర్యాన్ని కాదని, ధైర్యాన్ని ఎంచుకుంది. మూడు దశాబ్దాలుగా తెరపై సత్యాన్ని ఆవిష్కరిస్తూ, తెర వెనుక కోట్లాది హృదయాలను గెలుచుకున్నారు.

ఈ తరం అత్యంత నిర్భయ నటుడు, ఇప్పుడు తన కెరీర్‌లోనే అత్యంత భారీ వేదికపైకి అడుగుపెడుతున్నారు. అలాంటి నటుడితో సినిమా చేసే అవకాశం మాకు దక్కింది. హోంబలే ఫిల్మ్స్ తరపున 'ది వన్ - సూర్య'కు మేము గర్వంగా స్వాగతం పలుకుతున్నాము. సూర్య గారితో మా ఈ ప్రయాణం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. ఆయన నటన, మా నిర్మాణ విలువలు కలిసి ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందిస్తాయని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాము. ఈ భారీ ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడిస్తాం" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# నెగెటివిటీని పారిపోయేలా చేయాలంటే..!

ఎటు చూసినా నెగెటివిటీ.. ఏలిన్నాటి శని వెంటాడుతుంటే ఎవరైనా ఏం చేయగలరు? అసలు కంగన అంటేనే నెగెటివిటీ స్ప్రెడ్ అయిపోతోంది. అనవసరంగా నోరు పారేసుకుంటుందని, ఎంత పెద్ద స్థాయి వ్యక్తులను అయినా ఎదురిస్తుందని... నోటి దురుసు ఎక్కువ అని రకరకాలుగా పరిచయం అవుతోంది. ఇప్పటివరకూ ఇండస్ట్రీలో చాలామందితో విరోధం పెట్టుకోవడం తనకు మైనస్ గా మారింది. సినీపరిశ్రమలోనే కాదు.. రాజకీయంగాను శత్రువులున్నారు. తాను ఏం చేస్తున్నా వ్యతిరేకత... అయితే వీటన్నిటికీ అసలైన సమాధానం ఏది? పరిస్థితుల్ని తిరిగి తనవైపు తెచ్చుకునేలా పాజిటివిటీని పెంచుకోవాలంటే ఏం సాధించాలి! ...

క్వీన్ కంగనకు ఉన్న ఏకైక ఆప్షన్ సరైన బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టడం. ఒకే ఒక్క హిట్టు అన్నిటినీ మార్చేస్తుంది. వ్యాపారవర్గాలను, ఇండస్ట్రీ సహచరులను తనవైపునకు తిప్పుకునే బలం ఇస్తుంది. ఇప్పుడు క్వీన్ సీక్వెల్ తో ఇది సాధ్యమవుతుందని కంగన నమ్ముతోంది. తాజా సమాచారం మేరకు... వరుస పరాజయాల నుంచి తనను బయట పడేసేంత సక్సెస్ ని -క్వీన్ 2- ఇస్తుందని కంగన నమ్ముతోంది. తాజా సమాచారం మేరకు -క్వీన్ 2- షూటింగ్ శరవేగంగా సాగుతోంది. జూలై మొదటి వారానికి టాకీ పార్ట్ సహా చిత్రీకరణ మొత్తం పూర్తి కానుందని సమాచారం. పోస్ట్ ప్రొడక్షన్ పనుల కోసం తగినంత సమయం కేటాయించి, ఈ సీక్వెల్‌ను 2027లో భారీ ఎత్తున విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మొదటి భాగంలో లండన్, పారిస్ వంటి విదేశీ నగరాలలో ఒంటరిగా ప్రయాణించి తనను తాను ఆవిష్కరించుకునే అమ్మాయిగా కంగనా కనిపించారు. అయితే ఈ సీక్వెల్‌లో కథాంశం భారతదేశంలోని పలు మహా నగరాల చుట్టూ తిరగబోతోంది. విభిన్న సంస్కృతులను, సరికొత్త జీవిత అనుభవాలను క్వీన్ పాత్ర ఎలా స్వీకరించిందనే కోణంలో కథ సాగుతుంది. ఈ చిత్రంలో కంగనా, తన స్నేహితులపై ఒక ప్రత్యేకమైన -దాండియా సాంగ్- ను కూడా మేకర్స్ గ్రాండ్‌గా చిత్రీకరించారు. ప్రస్తుతం కేవలం కొన్ని సీన్లు మాత్రమే పెండింగ్ ఉన్నాయి.

బాలీవుడ్ లో అసాధారణ నట ప్రతిభ ఉన్న కంగన రనౌత్ కి ఇన్నాళ్లు కాలం కలిసి రాలేదు. వరుసగా అరడజను భారీ ఫ్లాపులు రావడం నిరాశపరిచింది. అయితే ప్రతి ఒక్కరికీ ఇలాంటి ఒక బ్యాడ్ ఫేజ్ ఉంటుంది. ప్రతిభ ఉన్నా కాలం కలిసి రాదు. ఒకసారి సరైన విజయం వరిస్తే, అదే హుషారులో వరుస పెట్టి జోష్ తో అనుకున్నది సాధించుకునే వీలుంటుంది. అలాంటి ఒక మంచి హిట్టు కోసం కంగన ఇప్పుడు తపిస్తోంది. తనపై ఉన్న నెగెటివిటీని పూర్తిగా చెరిపేయడమే ఇప్పుడున్న తక్షణ కర్తవ్యం.

# భక్తి పారవశ్యంలో రవితేజ..
## ఆకట్టుకుంటున్న 'ఇరుముడి' ఫస్ట్ సింగిల్

మాస్ మహారాజా రవితేజ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఇరుముడి'. డివోషనల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమాపై మొదటి నుంచి ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమా నుంచి మొదటి పాట 'ఇరుముడి కట్టు'ను చిత్ర బృందం విడుదల చేసింది. అయ్యప్ప స్వామి భక్తి నేపథ్యంలో సాగే ఈ గీతం, విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో విశేషమైన స్పందనను రాబట్టుకుంటూ సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. ఈ లిరికల్ వీడియోలో రవితేజ అయ్యప్ప మాలధారణలో కనిపించి అభిమానులను ఆశ్చర్యపరిచారు. పూర్తి భక్తి పారవశ్యంలో ఆయన వేసిన స్టెప్పులు, హావభావాలు పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ మొదలయ్యే ఈ గీతం, ఆద్యంతం భక్తి రసాన్ని పండిస్తూ శ్రోతలను




కట్టిపడేస్తోంది. పాటలోని విజువల్స్, రవితేజ కొత్త లుక్ చూస్తుంటే సినిమా ఏ స్థాయిలో ఉండబోతోందనే ఆసక్తి రేకెత్తుతోంది. విడుదలైన కొద్ది గంటల్లోనే ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. ఈ పాటకు ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ కుమార్ అందించిన సంగీతం అద్భుతంగా ఉంది. భక్తి గీతానికి అవసరమైన ఆర్కెస్ట్రేషన్‌తో ఆయన తన మార్క్ చూపించారు. గాయకుడు అనంతు తన గాత్రంతో పాటకు ప్రాణం పోశారు. ఇక, ఈ పాటకు సాహిత్యం అందించడంలో దర్శకుడు శివ నిర్వాణ కూడా భాగం కావడం విశేషం. రచయిత కల్యాణ్ చక్రవర్తితో కలిసి ఆయన ఈ గీతాన్ని రచించారు. దర్శకుడిగానే కాకుండా మంచి సాహిత్యకారుడిగా కూడా శివ నిర్వాణ తన ప్రతిభను మరోసారి నిరూపించుకున్నారు. గతంలోనే ఈ సినిమాలో రెండు అయ్యప్ప భక్తి గీతాలు ఉంటాయని జీవీ ప్రకాశ్ వెల్లడించిన సంగతి తెలిసిందే. డివోషనల్ థ్రిల్లర్ అనే విభిన్నమైన జానర్‌లో వస్తున్న 'ఇరుముడి'లో భక్తి, భావోద్వేగాలు, థ్రిల్ అంశాలు కలగలిసి ఉంటాయని సమాచారం. తొలి పాటకు వస్తున్న అనూహ్య స్పందన చూస్తుంటే, సినిమా ఆడియో కూడా పెద్ద హిట్ అవుతుందని స్పష్టమవుతోంది. ముఖ్యంగా అయ్యప్ప భక్తుల నుంచి ఈ పాటకు ప్రత్యేక ఆదరణ లభిస్తోంది. ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న ఈ పాట, సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచడం ఖాయం. తదుపరి అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# లండన్ వీధుల్లో మెగా ఫ్యాన్స్ కోలాహలం..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన 'పెద్ది' చిత్రం బాక్సాఫీస్ వద్ద సృష్టించిన ప్రభంజనం కొనసాగుతోంది. ఈ సినిమా భారీ విజయం సాధించిన నేపథ్యంలో, చిత్ర యూనిట్ ఇప్పుడు లండన్‌లో విజయోత్సవాలు నిర్వహిస్తోంది. ఇందులో పాల్గొనేందుకు లండన్ వెళ్లిన రామ్ చరణ్‌కు అభిమానులు, ప్రవాసాంధ్రులు ఎయిర్‌పోర్ట్‌లో బ్రహ్మరథం పట్టారు. స్వదేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ఈ చిత్రానికి లభించిన అద్భుత ఆదరణకు ఈ వేడుకలు అద్దం పడుతున్నాయి. స్టైలిష్ సూట్, కళ్లద్దాలతో లండన్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన చరణ్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సెల్ఫీలు, ఆటోగ్రాఫ్‌ల కోసం పోటీపడ్డారు. అనంతరం లండన్‌లోని హన్స్‌లో ఉన్న ప్రసిద్ధ సినీవరల్డ్ థియేటర్‌లో జరిగిన ప్రత్యేక ఫ్యాన్ స్క్రీనింగ్‌లో ఆయన పాల్గొన్నారు. అక్కడ అభిమానులతో కలిసి సినిమా చూస్తూ సందడి చేశారు. వారి ఆనందాన్ని దగ్గరుండి పంచుకున్నారు. 'పెద్ది' చిత్రానికి యూకేలో లభించిన ఆదరణకు కృతజ్ఞత తెలిపేందుకే ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చిత్ర యూనిట్ పేర్కొంది. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వచ్చిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది'. ఈ నెల 4న విడుదలైన ఈ సినిమా, మొదట్లో మిశ్రమ స్పందన తెచ్చుకున్నా... ఆ తర్వాత మౌత్ టాక్‌తో అద్భుత విజయం సాధించింది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 400 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించిన అనంతరం, ఓవర్సీస్ అభిమానుల కోసం లండన్‌లో ఈ వేడుకను ప్లాన్ చేశారు. థియేట్రికల్ రన్ ముగిశాక, త్వరలోనే ఈ చిత్రం ఓటీటీలో విడుదలయ్యేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం లండన్ వీధుల్లో, థియేటర్ వద్ద రామ్ చరణ్‌కు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అభిమానుల కోలాహలం మధ్య 'పెద్ది' సక్సెస్‌ను రామ్ చరణ్ ఎంజాయ్ చేస్తున్న తీరు అందరినీ ఆకట్టుకుంటోంది.




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com